జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 11 నవంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 246 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , కార్తిక మాసము , దక్షిణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:15 AM , సూర్యాస్తమయం : 05:51 PM. దిన ఆనందాది యోగము : వర్ధమాన యోగము , ఫలితము: ఉద్యోగము దైవ దర్శనం తీర్థయాత్రలకు మంచిది

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఔషధ తయారీలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలు

- కోల్డ్ రిఫ్ మరణాలతో కేంద్రం అప్రమత్తం
- తయారీ కంపెనీలకు కేంద్రం అల్టిమేటమ్

న్యూఢిల్లీ,నవంబర్10(ప్రజాజ్యోతి): జనవరి ఒకటి నాటికి అంతర్జాతీయ ప్రమాణాలు పాటించాలని ఔషధ తయారీ సంస్థలను కేంద్రం మిగతా1 2లో..

## ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారం

- గడువులోగా విచారించని స్పీకర్
- మరోమారు సుప్రీం గడపతొక్కిన బీఆర్ఎస్

న్యూఢిల్లీ,నవంబర్10(ప్రజాజ్యోతి): తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై సుప్రీంకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. ఫిరాయింపు మిగతా 2లో..

# భారీ ఉగ్రకుట్ర




## ఢిల్లీ ఎర్రకోట వద్ద భారీ పేలుడు

### కారులో పేలుడు పదార్థాలను రిమోట్‌తో పేల్చివేత

- 8మంది మృతి.. పలువురికి గాయాలు
- ఘటనలో మృతుల సంఖ్య పెరిగే ప్రమాదం
- ఢిల్లీలో రెడ్ అలర్ట్ ప్రకటించిన పోలీసులు
- దేశ వ్యాప్తంగా ముమ్మర గాలింపు చర్యలు
- పేలుడు ఘటనపై ఆరా తీసిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,నవంబర్10(ప్రజాజ్యోతి):** దేశ రాజధాని దిల్లీలో భారీ పేలుడు సంభవించింది. ఎర్రకోట మెట్రో స్టేషన్ గేట్ నంబర్ 1 వద్ద పార్కింగ్ స్థలంలో నిలిపి ఉంచిన ఓ కారులో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 8 మంది మృతి చెందగా 24 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానిక ఎల్ఎన్‌జేపీ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య పెరిగే ప్రమాదం ఉంది. పేలుడు ధాటికి మృతదేహాలు ఛిద్రమయ్యాయి. సోమవారం సాయంత్రం 6.55 గంటలకు పేలుడు సమాచారం అందినట్లు అగ్నిమాపక శాఖ ప్రకటించింది. ప్రమాదం అనంతరం ఏడు అగ్నిమాపక వాహనాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. పేలుడు నేపథ్యంలో దిల్లీలో పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. దిల్లీ పోలీసు విభాగానికి చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం సహా క్లూస్ టీమ్ ఘటనా స్థలికి చేరుకున్నాయి. ప్రమాదం అనంతరం స్థానికంగా భీతావహ వాతావరణం నెలకొంది. పేలుడు ధాటికి చుట్టుపక్కనే ఉన్న పలు కార్లు, ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయి. కారులో ఉంచిన పేలుడు పదార్థాలను దూరం నుంచి ఎవరైనా రిమోట్ కంట్రోల్ సాయంతో పేల్చి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ప్రతి సోమవారం దిల్లీలోని పర్యాటక ప్రదేశాలు, మార్కెట్లకు సెలవు కావడంతో ప్రమాదం తీవ్రత తక్కువగా ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ పేలుడు జరిగినప్పుడు నేను గురుద్వారా వద్ద ఉన్నాను. భారీ శబ్దం వినిపించింది. అదేంటో మాకు అర్థంకాలేదు. అంత పెద్దగా వినిపించింది. ఆ వాహనానికి సమీపంలో ఉన్న మరికొన్ని వాహనాలూ పూర్తిగా దగ్ధమయ్యాయఅని ఓ ప్రత్యక్ష సాక్షి వెల్లడించారు. పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. 7 ఫైరింజన్ల సహాయంతో మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. ఢిల్లీ స్పెషల్ మిగతా 2లో..



## జయ.. జయహే అందెశ్రీ

### మాయమైన మనిషి అందెశ్రీ

తిరిగిరాని లోకాలకు వెళ్లిన తెలంగాణ గొంతుక

అస్వస్థతతో తెల్లవారు జామున కన్నుమూత

- తెలంగాణ గొంతుకగా పాటలతో ఉత్తేజపరిచిన స్వరం
- తెలంగాణ గీతంగా అందెశ్రీ జయ.. జయహే తెలంగాణ
- మేధో ప్రపంచంలో పూడ్చలేని లోటు
- అందెశ్రీ మృతిపై ప్రధాని మోడీ సంతాపం
- తీవ్ర విచారం వ్యక్తం చేసిన రేవంత్, కెసిఆర్, చంద్రబాబు





**హైదరాబాద్,నవంబర్10(ప్రజాజ్యోతి):** మనిషిన్నవాడు మాయమై పోయాడు. మానవ్వం ఉన్న చోటుకు తిరిగి రాకుండా పోయారు. పల్లె అన్నీ నేర్పిందన్న ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ కన్నుమూశారు. 64 ఏండ్ల అందెశ్రీ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆదివారం రాత్రి లాలాగూడలోని తన నివాసంలో ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయారు. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన గాంధీ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అందెశ్రీ రచించిన 'జయజయహే తెలంగాణ' పాటను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గేయంగా గుర్తించింది. 1961, జూలై 18న ఉమ్మడి వరంగల్ జిల్లా మద్దూరు మండలం రేబర్తిలో అంటే ప్రస్తుతం సిద్దిపేట జిల్లాలో ఉన్న రేబర్తిలో అందెశ్రీ జన్మించారు. ఆయన అసలు పేరు అందె ఎల్లన్న. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేశారు. పాఠశాల చదువు లేకుండానే కవిగా రాణించారు. 'మాయమై పోతున్నడమ్మ మనిషన్నవాడు' అనే పాటతో మిగతా 2లో..

## తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు

అందెశ్రీ మృతికి సిఎం రేవంత్ తీవ్ర సంతాపం

అధికార లాంఛనాలతో అంత్యక్రియలకు ఆదేశం



హైదరాబాద్,నవంబర్10(ప్రజాజ్యోతి): ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ ఆకస్మిక మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణను రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని మిగతా 2లో..

# నేడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

### పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

### పోలింగ్ కేంద్రాలకు తరలిని ఎన్నికల సిబ్బంది

### డ్రోన్ల ద్వారా పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణ

**హైదరాబాద్, నవంబర్10(ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో మొత్తం 4 లక్షల 1,365 మంది ఓటర్లు ఉన్నారు. 58 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. ఎన్నికల కోసం 407 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో నాలుగు ఈవీఎంలను ఏర్పాటు చేశారు. కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియం నుంచి పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను తరలింపు పక్రియ మొదలైంది. సిబ్బందికి ఈవీఎంలు, పోలింగ్ సామాగ్రిని అధికారులు పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం కల్లా పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలు తరలించనున్నారు. 3 వేల మంది పోలింగ్ సిబ్బంది, 2 వేల మంది పోలీసులతో కలిపి మొత్తం 5 వేల మంది పోలీసులు మిగతా 2లో..



## నేడు బీహార్‌లో రెండోదశ ఎన్నికలు

- 122 స్థానాలకు రెండో దశలో పోలింగ్
- అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం
- పలు పార్టీలకు చావోరేవోగా పోరు
- పలు ప్రాంతీయ పార్టీలు ఉనికి చాటుకునే యత్నం
- ఎంఐఎం కూడా ప్రభావం చూపే ప్రయత్నం



పాట్నా,నవంబర్10(ప్రజాజ్యోతి): బీహార్‌లో రెండో దశ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. మొదటి దశలో 121 స్థానాల్లో పోలింగ్ జరుగగా.. మిగిలిన 122 స్థానాలకు రెండో దశలో పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ దశలో మొత్తం 1302 మంది అభ్యర్థులు తమ భవితవ్యాన్ని పరీక్షించుకోనున్నారు. సుమారుగా 4 కోట్ల మంది ఓటర్లు వారి గెలుపోటములను నిర్ధారించనున్నారు. రెండో దశలో భాగంగా పశ్చిమ చంపారన్, తూర్పు చంపారన్, సీతామర్హి, మధుబని, సుపౌల్, అరేరియా, కిషన్‌గంజ్ తదితర జిల్లాల్లో పోలింగ్ జరుగనుంది. పోలింగ్ నేపథ్యంలో అధికారులు కట్టుదిట్టంగా మిగతా 12లో..

## జూబ్లీహిల్స్‌లో విచ్చలవిడిగా మద్యం, డబ్బుల పంపిణీ

ఆధారాలతో ఈసీకి ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్

చర్యలు తీసుకోవాలన్న ఎమ్మెల్యే హరీష్ రావు

హైదరాబాద్, నవంబర్10(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇష్టారాజ్యంగా మద్యాన్ని ప్రవహింపజేస్తూ, విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ చేస్తుందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే మిగతా 12లో..

## పెన్షనర్ల లైఫ్ సర్టిఫికెట్ సమర్పణ

సైబర్ మోసాల గురించి హెచ్చరిక

**హైదరాబాద్, నవంబర్10(ప్రజాజ్యోతి):** పింఛనుదారులు తమ వార్షిక డిజిటల్ జీవన ప్రమాణ పత్రం లైఫ్ సర్టిఫికెట్ సమర్పణలో జాగ్రత్తలు పాటించాలని కేంద్ర ప్రభుత్వ పింఛను, పింఛనర్ల సంక్షేమ విభాగం సూచించింది. మిగతా 12లో..

## అత్యాధునికంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్

- శంషాబాద్ విమానాశ్రయం తరహాలో ఆధునీకరణ
- రూ.715 కోట్లతో రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు
- స్టేషన్‌లో 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు ఏర్పాటు
- రైల్వేస్టేషన్ కోసమే ప్రత్యేకంగా 2 సబ్‌స్టేషన్ల నిర్మాణం
- ప్రత్యేకంగా 5 మెగావాట్ల సౌరవిద్యుత్ ప్లాంటు ఏర్పాటు
- ఆధునీకరణ పనులను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్,నవంబర్10(ప్రజాజ్యోతి): శంషాబాద్ విమానాశ్రయం మాదిరిగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను తీర్చిదిద్దుతున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో అధునాతనంగా మిగతా 12లో..

# సంపాదకీయం

## బీహార్‌లో రాహుల్ ఓట్ చోరీ పనిచేసేనా?

బీహార్ ఎన్నికలు ఓ రకంగా బిజెపికన్నా రాహుల్‌కే ప్రతిష్టాత్మకంగా భావించాలి. ఓట్ చోరీ పేరుతో మన ఎన్నికల వ్యవస్థను అప్రతిష్టపాలు చేసిన వ్యక్తిగా రాహుల్ చరిత్రలో నిలిచపోయారు. ఆయన మోడీ పాలన పై చేస్తున్న విమర్శలను సహేతుకంగా తీసుకోవచ్చు. కానీ ఓట్ చోరీ పేరుతో వ్యవస్థను బద్నాం చేస్తూ వచ్చారు. ఆయన అమెరికా వెళ్లి వచ్చినప్పుడల్లా ఏదో అంశం మీద రచ్చచేస్తూనే ఉన్నారు. పంజాబ్‌లో రైతులను రెచ్చగొడుతూనే వచ్చారు. అధికార లేమితో కాంగ్రెస్ నానాయాగీ చేస్తోందని చెప్పుకోవచ్చు. అలాగే తమ యూపిఏ పాలనలో అక్రమాలపై నోరు మెదపడం లేదు. బీహార్‌లో కాంగ్రెస్ ఎన్నటికీ విజయం సాధించే అవకాశం లేదు. బీహార్‌లో తొలిదశ ముగిసింది. రెండోదశ మంగళవారం ఎన్నికలు జరుగబోతు న్నాయి. ఈ క్రమంలో తమదే అధికారం అని చెబుతున్న రాహుల్, ఓడిపోతే ఓట్‌చోరీతో మరింత యాగీ చేయాలన్న బలమైన వ్యూహంతో ఉన్నారు. ఇకపోతే ఇప్పటికే 9సార్లు సిఎంగా గెలిచిన నితీశ్ కుమార్‌కు ఓ రకంగా ఇవి చివరి ఎన్నికలని భావించాలి. గెలిస్తే పదోసారి సిఎంగా ప్రమాణం చేస్తారా లేదా అన్నది చూడాలి. 2020 అసెంబ్లీ ఎన్నికలలో జనతాదళ్ ఓట్ల వాటా 15 శాతంగా ఉన్నది. నితీశ్ మళ్లీ అధికారానికి రావడానికి ఇది విశేషంగా తోడ్పడింది. 2005 నుంచి ప్రతి ఎన్నికల్లోను రెండు వర్గాలు నితీశ్‌కు పూర్తి మద్దతునిస్తున్నాయి. మహిళలు, బాగా వెనుకబడిన కులాలవారు నితీశ్‌కు మద్దతునిస్తున్నారు. మహిళా ఓటర్ల శక్తిని జాతీయ రాజకీయ పక్షాలు కనుగొనక ముందే నితీశ్‌కుమార్ మహిళా ఓటర్ల ఆదరాభిమానాలను బాగా చూరగొన్నారు. మృదుభాషిగా పేరున్న నితీశ్ తన ప్రత్యర్థిగా మారిన స్నేహితుడు, పల్లెటూరి మనిషిలా వ్యవహరించే లాలూప్రసాద్‌కు పూర్తిగా భిన్నమైన వ్యక్తి. ఈ కారణంగానే మహిళా ఓటర్లను నితీశ్ ఆకట్టుకున్నారు. అచంచలమైన కుల సంబంధిత విధేయతలతో పాటు మహిళా ఓటర్ల మద్దతు నితీశ్ విజయాలకు ప్రధాన కారణాలుగా ఉన్నాయి. 2005లో నితీశ్ మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు చదువుకుంటున్న బాలికలు అందరికీ ఉచిత సైకిళ్లు పంపిణీ చేశారు. ఆనాడు లబ్ది పొందిన బాలికలు ఇప్పుడు వయోజన ఓటర్లుగా ఉన్నారు. ఆ మహిళా ఓటర్లే నితీశ్ నాయకత్వానికి, అధికార ప్రాభవానికి వెన్నుదన్నుగా ఉన్నారని చెప్పకతప్పదు. ఈ కారణంగానే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నితీశ్‌ను ఎన్‌డిఎ పక్షాన ఉంచుకునేందుకు అధిక ప్రాధాన్యమిస్తున్నారు. తనను వ్యతిరేకించిన వారిని క్షమించే అలవాటు లేని మోదీ, ఒకప్పుడు నితీశ్ తనను తీవ్రంగా వ్యతిరేకించారన్న వాస్తవాన్ని పూర్తిగా విస్మరించడం వెనక బీహార్ ప్రయోజనాలే ముఖ్యమని గుర్తించారని చెప్పకతప్పదు. బిహార్‌లో బీజేపీ ఎదుగుదలకు నితీశ్‌తో పొత్తు తప్పనిసరని ప్రధానమంత్రి గ్రహించారు. మరోమారు బీహార్‌లో ఎన్‌డిఎ విజయం సాధిస్తే.. సమీప భవిష్యత్తులో బిహార్‌లో కూడా ఏక్‌నాథ్ షిండే లాంటి తిరుగుబాటు సంభవించే అవకాశం లేకపోలేదు. అయినా ప్రస్తుతానికి మాత్రం బీజేపీ ఎన్నికల విజయాలకు నితీశ్‌కుమార్ ఆవశ్యకత అమితంగా ఉన్నది. లాలూప్రసాద్ యాదవ్‌తో ఉన్న రాజకీయ అనుబంధాన్ని తెగతెంపులు చేసుకుని నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారతీయ జనత పార్టీతో నితీశ్ జతకట్టంలో ఆయన స్వార్థం కూడా ఉంది. నిరంతరాయంగా బీహార్ సిఎంగా నిలిచిపోవాలన్న ఆయన కాంక్షను కాదనలేం. రాజకీయ సౌలభ్యం కోసమే ఆయన మళ్లీ మోదీతో చేయి కలిపారు. అలాగని బీజేపీకి నితీశ్ కుమార్ పట్ల ప్రత్యేక ప్రేమ ఏమీ లేదు. 2013లో ప్రధానమంత్రి పదవికి అవసరమైన అర్హతలు నరేంద్ర మోదీకి లేనేలేవని తొట్టతొలుత నిరసన తెలిపిన నేత నితీశ్‌కుమార్. ఈ విషయాన్ని బీజేపీ మరచిపోయి ఉండదు. అయితే బిహార్‌లో ఎన్డీఏకు సమర్థంగా నేతృత్వం వహించగల నాయకుడు మరొకరు లేరన్న వాస్తవమూ బీజేపీకి బాగా తెలుసు. నితీశ్‌కు ప్రత్యామ్నాయంగా మరెవ్వరూ లేనందునే బీజేపీ ఆయనను ముఖ్యమంత్రిగా కొనసాగనిస్తోంది. వయసు మీదపడడంతో నితీశ్ కుమార్ కూడా తప్పని పరిస్థితుల్లో మోదీయే సర్వం అయిన ఢిల్లీ దర్బార్‌కు విధేయుడుగా ఉంటూ వస్తున్నారు. అయితే మారుతున్న కాలానుగుణంగా బిహార్ ఓటర్లలో అత్యధికులు సైతం మౌలిక మార్పులు కోరుకుంటున్నారు. మరి ప్రశాంత్ కిశోర్ నాయకత్వంలోని జన్ సురాజ్ పార్టీకి వారు ఓటు వేస్తారా అన్న చర్చ కూడా సాగుతోంది. తేజస్వి యాదవ్ కూడా గట్టి పోటీ ఇస్తున్నారు. ఇకపోతే బీహార్ ఓటర్ల సవర్ణ రచ్చ కూడా చర్చకు దారితీస్తోంది. ఎంఐఎం కూడా ముస్లిం డామినేట్ ఉన్న ప్రాంతాల్లో బరిలోకి దిగింది. ఈ క్రమంలో బీహార్ ఎన్నికలు ఎవరికి మొగ్గు చూపుతాయి, ప్రజలు ఆలోచన ఏ విధంగా ఉందన్నది కూడా అంతుచిక్కడం లేదు. ఇప్పటికే బిహార్ ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేయడంలో నితీశ్ రికార్డు సృష్టించారు. ఇప్పటికి మొత్తం తొమ్మిది సార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. అనేక పరిమితులు ఉన్నప్పటికీ బిహార్‌కు ఆయన నాయకత్వం తప్పనిసరి అని పలువురు, ముఖ్యంగా బీజేపీ భావిస్తోంది. ఐదు సంవత్సరాల క్రితం కొత్త తరం బిహారీ రాజకీయ నాయకుడు చిరాగ్ పాశ్వాన్‌ను ప్రోత్సహించడం ద్వారా నితీశ్ స్థాయిని తగ్గించేం దుకు బీజేపీ ప్రయత్నించింది. నితీశ్ ప్రాధాన్యాన్ని తగ్గించడం ద్వారా జనతాదళ్ (యునైటెడ్) పార్టీ ఓటర్లను తనవైపు తిప్పుకోవాలన్నది బీజేపీ ఎత్తుగడ. గత శాసనసభ ఎన్నికల్లో జనతాదళ్(యు) కేవలం 43 సీట్లు మాత్రమే కైవసం చేసుకోగా బీజేపీ 74 నియోజక వర్గాలలో జయపతాక నెగురవేసింది. అయినప్పటికీ నితీశ్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించేందుకు బీజేపీ సంకోచించింది. తమ సొంత అభ్యర్థిని ముఖ్యమంత్రిని చేసేందుకు సుముఖత చూపలేదు. నితీశ్ కుమార్ అపరచాణక్యుడు. బీజేపీ ఎత్తుగడలను అర్థం చేసుకు న్నారు. ఆ పార్టీతో పొత్తును కొనసాగించడం ప్రమాదకరమని భావించారు. మహారాష్ట్రలో శివసేనను నిలువు నా చీల్చివేసిన రీతిలో బిహార్‌లో తన పార్టీని బీజేపీ చీల్చకుండా ఉంటుందా అని నితీశ్ ఆలోచించారు. అందుకే బిజెపిని తన దగ్గరే పెట్టుకుని జాగ్రత్తగా ఉంటున్నారు. అయితే ఈసారి ఆయన పదోసారి సిఎంగా బాధ్యతలు స్వీకరిస్తారా లేదా అన్నది చూడాలి. ఈక్రమంలో తేజస్వీ యాదవ్ సిఎం కావడానికి నానా ప్రయత్నాలు చేస్తున్నారు. అందుకు కాంగ్రెస్ ఘట్‌బంధన్ కలిసివస్తుందా లేదా అన్నది చూడాలి. అలాగే రాహుల్ ఓట్‌చోరీ ఆరోపణలు ఏమేరకు ఫలితం ఇస్తుందో చూడాలి.



# జయ.. జయహే అందెశ్రీ

మొదటిపేజీ తరువాయి..

మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అశు కవిత్వం చెప్పడంలో దిట్ట అయిన అందెశ్రీ.. ప్రజాకవి, ప్రకృతి కవిగా ప్రసిద్ధి చెందారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. తన పాటలతో ప్రజలను ఉత్తేజితులను చేశారు. తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ'తోపాటు ఎన్నో పాటలు రాశారు. కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. 2006లో గంగ సినిమాకు నంది పురస్కారం అందుకున్నారు. 2014లో అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్, 2015లో దాశరథి సాహితీ పురస్కారం, రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం, 2022లో జానకమ్మ జాతీయ పురస్కారం, 2024లో దాశరథి కృష్ణమాచార్య సాహితీ పురస్కరం, లోక్‌నాయక్ పురస్కారం అందుకున్నారు. అందెశ్రీ ఆకస్మిక మృతిపట్ల తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జయ జయహే తెలంగాణ గేయం కోట్లాది ప్రజల గొంతుకై నిలిచిందన్నారు. అందెశ్రీతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేసుకున్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర గీతం కొత్త స్వరాలతో రూపకల్పన చేసుకున్నామన్నారు. తెలంగాణ సాహితీ శిఖరం నేలకూలిందంటూ సీఎం సంతాపం వ్యక్తం చేశారు. కవి,రచయిత అందెశ్రీ మృతి పట్ల ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణ వార్త దిగ్భ్రాంతిని కలిగించిందని అన్నారు. తెలుగు సాహితీ లోకానికి ఇది తీరని లోటు అని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అందెశ్రీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అందెశ్రీ మృతి పట్ల స్పీకర్ ప్రసాద్ కుమార్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబు సంతాపం వ్యక్తం చేశారు. అందెశ్రీ మృతి పట్ల భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. రాష్ట్ర సాధన సాంస్కృతిక ఉద్యమంలో అందెశ్రీ పాల్గొన్నారని గుర్తుచేశారు. తన పాటలతో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటు అని పేర్కొన్నారు. అందెశ్రీ మృతిపట్ల భారత రాష్ట్ర సమితి నేతలు కేటీఆర్, హరీశ్‌రావు సంతాపం వ్యక్తం చేశారు. అందెశ్రీకి పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు జరపాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈమేరకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అందెశ్రీ మృతి పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సంతాపం తెలిపారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రధాని స్పందిస్తూ.. అందెశ్రీ మృతి మేధో ప్రపంచంలో పూడ్చలేని లోటన్నారు. ప్రజల పోరాటాలకు, ఆకాంక్షలకు అందెశ్రీ గొంతుకగా నిలిచారని అన్నారు. అందెశ్రీ కుటుంబసభ్యులకు, అభిమానులకు ప్రధాని మోడీ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. 'అందె శ్రీ మరణం మన సాంస్కృతిక, మేధో ప్రపంచంలో పూడ్చలేని లోటు. ఆయన ఆలోచనలు తెలంగాణ ఆత్మను ప్రతిబింబిస్తాయి. ఒక గొప్ప కవి, మేధావి అయిన ఆయన, ప్రజల పోరాటాలకు , ఆకాంక్షలకు , అకుంఠిత స్ఫూర్తికి గొంతుకగా నిలిచారు. ఆయన పదాలకు హృదయాలను కదిలించే శక్తి, అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను ఏకం చేసే శక్తి, ప్రజల సాంఘిక హృదయస్పందనకు రూపం ఇచ్చే శక్తి ఉన్నాయి. ఆయన సామాజిక స్పృహను, సాహితీ సౌందర్యంతో మిళితం చేసిన విధానం అద్వితీయం. వారి కుటుంబసభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. ఓం శాంతి' అంటూ ప్రధాన మోడీ తెలుగులో ట్వీట్ చేశారు.

## తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు

### అందెశ్రీ మృతికి మంత్రుల సంతాపం
### అందెశ్రీ మరణం తీరనిలోటు
### భౌతిక కాయం వద్ద కిషన్ రెడ్డి నివాళి

హైదరాబాద్,నవంబర్10(ప్రజాజ్యోతి): ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ ఆకస్మిక మృతిపై తెలంగాణ మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో అందెశ్రీ కీలక పాత్ర పోషించారని వారు కొనియాడారు. ఈ మేరకు మంత్రులు ఓ ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, ప్రముఖ ప్రజాగాయకుడు అందెశ్రీ అకాల మరణంపై తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అందెశ్రీ హఠాన్మరణంపై మంత్రి సంతాపం వ్యక్తం చేశారు. తెలంగాణ సమాజానికి, సాహితీ లోకానికి ఇది ఎప్పటికీ పూడ్చలేని లోటని పేర్కొన్నారు. మలిదశ ఉద్యమ కెరటమై, రాష్ట్ర సాధన ఆకాంక్షను కోట్లాది ప్రజల గుండెల్లో బలంగా నిలిపిన చారిత్రక గీతాన్ని అందించిన మహనీయుడు అందెశ్రీ అని కొనియాడారు. ఆయన కలం నుంచి జాలువారిన ప్రతి పదం, తెలంగాణ చరిత్రకు నిలువెత్తు సాక్ష్యమని తెలిపారు. ఆయన సాహితీ సంపద, ముఖ్యంగా జయ జయహే తెలంగాణ గీతం ఉన్నంత వరకు అందెశ్రీ మన గుండెల్లో చిరస్మరణీయులుగా నిలిచిపోతారని కొనియాడారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, ప్రముఖ ప్రజాగాయకుడు అందెశ్రీ అకాల మరణంపై తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. తెలంగాణ ఆవిర్భావంలో ఆయన రచనలు, గానం కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణను రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు అని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.ప్రముఖ కవి రచయిత, తెలంగాణ రాష్ట్ర గీతం సృష్టికర్త అందెశ్రీ మరణంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మృతిపై తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు మల్లు భట్టి విక్రమార్క ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మృతిపై తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. తనకు అత్యంత ఆప్తుడని.. ఆయన అకాల మరణం వ్యక్తిగతంగా తనను తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. 'జయ జయహే తెలంగాణ' అని ముక్కోటి గొంతుకైన అందెశ్రీ స్వరాష్ట్ర సాధనలో, జాతిని జాగృతం చేయడంలో వారి కృషి చిరస్థాయిగా నిలిచి ఉంటుందని ప్రశంసించారు. ఆయన మరణం యావత్ తెలంగాణ సమాజానికి తీరని లోటని అన్నారు. తీవ్ర విషాదంలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ ఆకస్మిక మృతిపై మంత్రి వాకిటి శ్రీహరి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అందెశ్రీ మరణం తెలంగాణ సాహిత్య లోకానికి తీరని లోటని తెలిపారు. అందెశ్రీ పాటతో తెలంగాణ చరిత్ర, ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని నొక్కి చెబుతూ ఉద్యమాన్ని తీవ్రతరం చేశారని గుర్తుచేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించడంలో ఆయన పాత్ర కీలకమైనదని ఉద్ఘాటించారు. అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి మంత్రి వాకిటి శ్రీహరి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రముఖ కవి, గాయకుడు అందెశ్రీ మరణంపై ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. జయ జయహే తెలంగాణ ఉద్యమ గీతా రచయిత అందెశ్రీ మరణం తెలంగాణకు తీరని లోటు అని జితేందర్ రెడ్డి పేర్కొన్నారు. అందెశ్రీ మరణం తెలంగాణ సమాజానికి, సాహితీ లోకానికి తీరని లోటని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అందెశ్రీతో పాల్గొనే అవకాశం తనకు వచ్చిందని గుర్తుచేశారు. తనతో పాటు పోరుయాత్రలో చాలా సభల్లో ఆయన పాల్గొనేవారని చెప్పుకొచ్చారు. చాలాసార్లు తమ ఇంటికి వచ్చి సమకాలీన అంశాలు, రాజకీయాల పై చర్చించామని గుర్తుచేశారు. అలాగే అందెశ్రీ తనకు సలహాలు కూడా ఇచ్చేవారని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. అందెశ్రీ నివాసానికి కిషన్‌రెడ్డి వెళ్లి ఆయన పార్థీవదేహానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. అందెశ్రీతో తనకు ఉన్న అనుభవాలను గుర్తు చేసుకున్నారు. 'మాయమైపోతున్నడమ్మ మనిషన్న వాడు, జయ జయహే తెలంగాణ' వంటి అద్భుతమైన పాటలను తెలంగాణ ఉద్యమ సమయంలో రాశారని పేర్కొన్నారు. ఆయన పాటలతో లక్షలాది మందిలో స్ఫూర్తి రగిలించారని తెలిపారు. అందెశ్రీ మృతిని తెలంగాణ సమాజం, కవులు, కళాకారులు జీర్ణించుకోలేకపోతున్నారని చెప్పుకొచ్చారు.

అనేక విషయాలను ముక్కుసూటిగా చెప్పే గొప్ప వ్యక్తిత్వం అందెశ్రీదని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నదులపై పరిశోధన చేసి పుస్తకం రాయాలనే సంకల్పంతో ఆయన అనేక పరిశోధనలు చేశారని వివరించారు.

## తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు

మొదటిపేజీ తరువాయి..

లోటని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్ర సాధనలో జయ జయహే తెలంగాణ గేయం కోట్లాది ప్రజల గొంతుకై నిలిచిందని గుర్తు చేశారు. అందెశ్రీతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర గీతం కొత్త స్వరాలతో రూపకల్పన చేసుకున్నామని, అందెశ్రీతో కలిసి పంచుకున్న ఆలోచనలు, ఆయనతో తనకున్న అనుబంధాన్ని సీఎం ఈ సందర్భంగా స్మరించుకున్నారు. తెలంగాణ సాహితీ శిఖరం నేలకూలిందంటూ... ఆయన మరణం పట్ల ముఖ్యమంత్రి తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. స్వరాష్ట్ర సాధనలో, జాతిని జాగృతం చేయడంలో ఆయన చేసిన కృషి చిరస్థాయిగా నిలిచి ఉంటుందన్నారు. అందెశ్రీ కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ప్రముఖ కవి, తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందెశ్రీకి అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరపాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని చీఫ్ సెక్రెటరీకి ఆదేశాలు జారీ చేశారు.

## ఔషధ తయారీలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలు


మొదటిపేజీ తరువాయి..

ఆదేశించింది.ఔషధ తయారీసంస్థలు.. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలకు అనుగుణంగా కఠినమైన నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నట్లు నిర్ధరించుకోవాలి. 'కోల్డ్‌రిఫ్' దగ్గు మందు వల్ల మధ్యప్రదేశ్‌లో 20 మందికి పైగా చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. 'కోల్డ్‌రిఫ్' దగ్గు మందు వల్ల ఆయా రాష్ట్రల్లో పలువురు చిన్నారులు మృతి చెందిన ఘటన కలకలం సృష్టించిన నేపథ్యంలో సోమవారం ఔషధ తయారీదారులకు కేంద్ర ప్రభుత్వం అల్టిమేటం ఇచ్చింది. లేకపోతే కంపెనీలు మూసుకోవాల్సిందేనని హెచ్చరించింది. ఈ మేరకు సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ ఆదేశాలు జారీచేసింది. జనవరి ఒకటి నాటికి ఔషధ తయారీసంస్థలు గ్లోబల్ గుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాక్టీసెస్ కు అనుగుణంగా ఉండాలని స్పష్టం చేసింది. ఈ తేదీలో ఎలాంటి పొడిగింపులు ఉండవని తేల్చిచెప్పింది. భారత్‌లో తయారైన కొన్ని దగ్గుమందుల వల్ల స్వదేశంతో పాటు విదేశాల్లో పిల్లల మరణాలు సంభవించిన సంగతి తెలిసిందే. భారత్ నుంచి ఎగుమతి అయిన ఈ మందుల వల్ల గాంబియా, ఉజ్బెకిస్థాన్, కామెరూన్ వంటి దేశాల్లో చిన్నారులు మృతి చెందిన ఘటనలు వెలుగుచూశాయి. ప్రభుత్వ నిబంధనల అమలులో నిర్లక్ష్యం, పాత తయారీ విధానాలు అనుసరిస్తోందంటూ భారత్‌పై అంతర్జాతీయంగా ఒత్తిడి వస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్రం తీవ్రంగా స్పందించింది. ఈ దగ్గు మందును తమిళనాడు లోని కాంచీపురానికి చెందిన శ్రేసన్ ఫార్మా యూనిట్ తయారుచేసింది. మరణాల నేపథ్యంలో ఈ కంపెనీలో తనిఖీ చేయగా.. సిరప్‌లో 48.6 శాతం అత్యంత విషపూరితమైన డైఇథైలిన్ ÷-లగైకాల్ ఉందని తేలినట్లు విచారణాధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. దగ్గుమందు తయారీ విషయంలో సరైన పర్యవేక్షణ లేదని, సకాలంలో చర్యలు తీసుకోకపోవడంతో విషపూరితమైన సిరప్ మార్కెట్లోకి ప్రవేశించిందని, ఆ నిర్లక్ష్యం పిల్లల మరణాలకు దారితీసిందని దర్యాప్తులో భాగంగా గుర్తించారు. సరైన తయారీ పద్ధతులు అవలంబించడం లేదని, 300కు పైగా ఉల్లంఘనలను రికార్డు చేసినట్లు చెప్పారు. శ్రేసన్ ఫార్మా అనుమతులను తమిళనాడు ప్రభుత్వం రద్దు చేసిన సంగతి తెలిసిందే.

## ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారం

మొదటిపేజీ తరువాయి..

ఎమ్మెల్యే అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన గడువు ముగిసినా, ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఈ పిటిషన్ దాఖలు చే సింది. ఈ పిటిషన్‌ను త్వరగా విచారణకు స్వీకరించాలని అభ్యర్థించింది. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై జూలై 31న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని బీఆర్ఎస్ తన పిటిషన్‌లో గుర్తుచేసింది.



అక్టోబర్ 31వ తేదీ లోపు ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌ను ఆదేశించిందని తెలిపింది. అత్యున్నత స్థానం ఇచ్చిన గడువు ముగిసినప్పటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొంది. దీంతో ఇంకా ఫిరాయింపు నేతలు ఎమ్మెల్యేలుగానే కొనసాగుతున్నారని చెప్పింది. అందుకే మరోసారి అత్యున్నత స్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందని చెప్పింది. ఈ విషయంలో ప్రొసీడింగ్స్ ఆలస్యం చేస్తే.. వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవచ్చని సుప్రీంకోర్టు గతంలోనే చెప్పిందని బీఆర్ఎస్ తెలిపింది. ఇంకా ప్రొసీడింగ్స్ ఎవిడెన్స్ స్టేజిలోనే ఉన్నాయని బీఆర్ఎస్ పార్టీ తరపు న్యాయవాదులు తెలిపారు. చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయి రిటైర్ అయ్యేంతవరకు ఈ ప్రక్రియను సాగదీయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ వాదనలు విన్న సీజేఐ.. నవంబర్ 24తో సుప్రీంకోర్టు ముగిసినట్లు కాదని స్పష్టం చేశారు. వచ్చే సోమవారం ఈ కేసు విచారణ జరుపుతామని తెలిపారు.

## నేడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక


మొదటిపేజీ తరువాయి..

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల విధుల్లో ఉన్నారు. మొత్తం 407 పోలింగ్ కేంద్రాల్లో 226 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించారు. ఈసారి డ్రోన్ల ద్వారా పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణ జరుగనుంది. 103 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలయ్యాయి.లయ్యాయి. సమస్యత్మక ప్రాంతాల్లో కేంద్ర బలగాలతో భద్రత కట్టుదిట్టం చేయనున్నారు. 45 ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలను ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు 230 మంది రౌడీ షీటర్లను బైండోవర్ చేశారు. ఎంసీసీ నిబంధనలు అతిక్రమించిన 27 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. కాగా.. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఉపఎన్నిక అనివార్యమైంది. బీఆర్ఎస్ నుంచి మాగంటి గోపినాథ్ భార్య మాగంటి సునీత బరిలో ఉండగా.. కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్, బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి పోటీలో ఉన్నారు. మూడు ప్రధాన పార్టీల నేతలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఎలాగైన ఉప ఎన్నికలో గెలవాలని బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తీవ్రంగా కృషి చేశాయి. మరి జూబ్లీహిల్స్ ప్రజలు ఎవరికి పట్టం కట్టనున్నారో చూడాలి.

## భారీ ఉగ్రకుట్ర

మొదటిపేజీ తరువాయి..

పోలీస్ ఫోర్స్ కూడా ఘటనా స్థలికి చేరుకుంది. పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. దిల్లీ పోలీసు విభాగానికి చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం సంఘటనా స్థలానికి చేరుకుంది. పేలుడు ఘటనపై ప్రధాని మోదీ ఆరా తీశారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. మరోవైపు, ఈ పేలుడు ఘటనకు సంబంధించిన వివరాలను దిల్లీ పోలీస్ కమిషనర్ వెల్లడించారు. సాయంత్రం 6.52 గంటలకు ఓ వాహనం ఎర్రకోట సమీపంలోని రెడ్ సిగ్నల్ వద్ద వచ్చి ఆగిందని, ఆ వెంటనే పేలుడు సంభవించిందని తెలిపారు. పేలుడు ధాటికి పలు వాహనాలకు మంటలు అంటుకున్నట్లు పేర్కొన్నారు. ఈ ఘటనలో పలువురు మృతి చెందగా.. మరికొంత మంది గాయపడినట్లు చెప్పారు. దేశ రాజధాని నగరం దిల్లీలో ఎర్రకోట సమీపంలోని ఓ కారులో జరిగిన పేలుడు ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన దిల్లీ పోలీస్ కమిషనర్‌తో మాట్లాడారు. పేలుడు ఘటన వివరాలను అమిత్ షాకు కమిషనర్ వివరించారు.



మరోవైపు, ఈ ఘటనకు సంబంధించి ఎప్పటికప్పుడు ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్‌ను హోంమంత్రి ఆరా తీస్తున్నారు. మరోవైపు, ఈ ఘటన తీవ్ర బాధాకరమని కాంగ్రెస్ పేర్కొంది. దీనిపై సమగ్రమైన, వేగవంతమైన దర్యాప్తు చేయాలని డిమాండ్ చేసింది. మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ ఖేడా సంతాపం తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. మరోవైపు, ఈ దుర్ఘటనపై దిల్లీ మాజీ సీఎం, ఆప్ అధినేత అర్వింద్ కేజ్రీవాల్ స్పందించారు. పేలుడు జరిగి కొందరు మృతిచెందినట్లు వస్తున్న వార్తలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఇది చాలా బాధాకరమంటూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. ఈ పేలుడు ఎలా జరిగిందో, దీని వెనుక ఏదైనా కుట్ర ఉందా అనేదానిపై పోలీసులు, ప్రభుత్వం వెంటనే దర్యాప్తు చేయాలని కోరారు.

# కంపెనీ మనుగడ కోసం పని సంస్కృతి మెరుగుపరచడంలో సహకరించండి



- 39వ నిర్మాణాత్మక సమావేశంలో సీఎండీ ఎన్.బలరామ్
- సింగరేణి సుస్థిర భవిష్యత్ కోసం సంపూర్ణ సహకారం అందిస్తాం
- సింగరేణిని విశ్వవ్యాప్తం చేస్తున్న సీఎండీకి ప్రత్యేక ధన్యవాదాలు
- గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షులు, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**మంచిర్యాల, 10, నవంబర్ (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వ దిశా నిర్దేశంలో అంతర్జాతీయ సంస్థగా ఎదుగుతున్న సింగరేణికి సుస్థిర భవిష్యత్ అందించడానికి ప్రతీ ఉద్యోగి భాగస్వామి కావాలని, ముఖ్యంగా పని సంస్కృతిని మెరుగు పరుస్తూ ప్రతీ ఒక్క ఉద్యోగి తనకు కేటాయించిన షిఫ్ట్ లో 8 గంటల పూర్తి సమయాన్ని కంపెనీ కోసం పనిచేసేందుకు యాజమాన్యం తీసుకుంటున్న చర్యలకు గుర్తింపు కార్మిక సంఘం సహకారం అందించాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ కోరారు. సోమవారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్‌తో జరిగిన 39వ నిర్మాణాత్మక సమావేశంలో ఆయన మాట్లాడారు.బొగ్గు రంగంలో పోటీని తట్టుకునేందుకు బొగ్గు ధరలను తగ్గించామని, ఈ నేపథ్యంలో ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం అనివార్యమని, అప్పుడే సంక్షేమ కార్యక్రమాలను కూడా కొనసాగించడానికి, ఉపాధి కల్పనకు అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఉత్పత్తి ఖర్చు తగ్గించాలంటే ఉద్యోగులు పూర్తి పని గంటలు సద్వినియోగం చేస్తూ యంత్రాలను పూర్తిగా వినియోగించాలన్నారు. విధులకు గైరాజరు అవుతున్న కార్మికులు విధులకు హాజరయ్యేలా అవగాహన కల్పించాలని, తద్వారా క్రమశిక్షణను పెంచడం సాధ్యమవుతుందన్నారు. రక్షణ, నాణ్యత పెంపుదలకు మరింత కృషి జరగాలన్నారు. సింగరేణి సంస్థ రానున్న రోజుల్లో దేశంలోని 10 రాష్ట్రాల్లో కార్యకలాపాలు నిర్వహించేలా విస్తరణ ప్రణాళికలు రూపొందించుకుని ముందుకు సాగుతున్నట్లు సీఎండీ తెలిపారు. బొగ్గు రంగానికే పరిమితమైన సంస్థను 5 వేల మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి చేసేలా తీర్చిదిద్దేందుకు వీలుగా సింగరేణి గ్రీన్ ఎనర్జీ , అలాగే విశ్వవ్యాప్తంగా కీలక ఖనిజ అన్వేషణ, మైనింగ్కు సింగరేణి గ్లోబల్ లిమిటెడ్ కంపెనీలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. సింగరేణిలో ఉన్న 40 వేల మంది ఉద్యోగులు, సంస్థపై ఆధారపడిన 30 వేల మంది కాంట్రాక్టు కార్మికుల భవిష్యత్ దృష్ట్యా కొత్త బొగ్గు గనులను వేలంలో దక్కించుకోవడానికి కృషి చేస్తున్నామని, తద్వారా సింగరేణికి మరో వందేళ్ల భవిష్యత్ ఉంటుందన్నారు.

**300 కోట్ల వ్యయంతో వెయ్యి క్వార్టర్ల నిర్మాణం ...** సింగరేణి ఉద్యోగులకు దేశంలోనే ఏ కంపెనీలో లేని విధంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, వీటిని మరింత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. ఉద్యోగులకు విశాలమైన డబుల్ బెడ్రూమ్ ఇండ్ల నిర్మాణం కోసం 300 కోట్లకు పైగా వెచ్చించి గోదావరిఖని, శ్రీరాంపూర్, మణుగూరు, కొత్తగూడెం, భూపాలపల్లి తదితర ప్రాంతాల్లో వెయ్యి క్వార్టర్ల నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అలాగే అత్యాధునిక వైద్య సేవలు అందించడానికి గోదావరిఖనిలో వచ్చే రెండు నెలల్లో క్యాథ్ ల్యాబ్ను ఏర్పాటు చేస్తున్నామని, హైదరాబాద్ లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు కోసం చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఉద్యోగుల పిల్లలకు జాతీయ స్థాయి విద్యా బోధనను అందించేందుకు ఇప్పటికే రామగుండం-2 ఏరియాలో సీబీఎస్ఈ స్కూల్ను ప్రారంభించామని, ఇతర ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం తమ బాధ్యత అని, కానీ కంపెనీ మనుగడ విషయంలో పని సంస్కృతిని మెరుగుపరిచే బాధ్యతను పంచుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ, సింగరేణిని అంతర్జాతీయ కంపెనీగా తీర్చిదిద్దడానికి సీఎండీ ఎన్.బలరామ్ తీసుకుంటున్న చొరవను ప్రత్యేకంగా అభినందించారు. సింగరేణిని కాపాడటానికి తమ యూనియన్ తరఫున ఎన్నో త్యాగాలు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. కార్మికులకు సొంత ఇంటి పథకాన్ని రూపొందించాలని, కొత్తగూడెంలో క్యాథ్ ల్యాబ్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. విశ్రాంత కార్మికులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేలా చూడాలన్నారు. కొత్తగూడెం భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకుని అక్కడ సింగరేణి ఆధ్వర్యంలో థర్మల్ పవర్ ప్లాంట్ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణి పుట్టినిల్లు అయిన ఇల్లందు భవిష్యత్ కోసం కొత్త ప్రాజెక్టును త్వరగా ప్రారంభించాల్సిందిగా కోరారు. సింగరేణిలో పనిచేస్తున్న ఒప్పంద కార్మికుల కోసం ఈఎస్ఐ సేవలు అందించేందుకు యాజమాన్యం తీసుకున్న చొరవను అభినందించారు. అలాగే కొత్తగూడెం బస్టాండ్ ఆధునికీకరణ కోసం సామాజిక బాధ్యత నిధులను కేటాయించిన యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పలు సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు. సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ గుర్తింపు కార్మిక సంఘం ద్వారా వివరించిన సమస్యలపై నిబంధనల మేరకు పరిశీలించి చర్యలు తీసుకుంటామని, ఆర్థిక పరమైన సమస్యలపై కమిటీలు వేసి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్(పర్సనల్) గౌతమ్ పొట్రు స్వాగత ఉపన్యాసం చేశారు. డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు (పి అండ్ పి), ఎం.తిరుమల రావు (ఈ అండ్ ఎం) , జీఎం(కో ఆర్డినేషన్) శ్రీ టి.శ్రీనివాస్, జీఎం(పర్సనల్) ఐఆర్, పీఎం శ్రీమతి కవితా నాయుడు, ఇతర జీఎంలు పాల్గొన్నారు. గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్ తో పాటు వివిధ ఏరియాల నుండి హాజరైన గుర్తింపు కార్మిక సంఘం ప్రతినిధులు అనేక సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు.ఈ సమావేశంలో పాల్గొన్న కార్మిక నాయకులు కొందరు మాట్లాడుతూ.. సంస్థ ఛైర్మన్ ఎన్. బలరామ్ ఎంతో సాదాసీదాగా కార్మికులతో కలిసిపోయి వారి సమస్యలు తెలుసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. ఆయన ఒక ఛైర్మన్ గా కంటే ప్రజల మనిషిగా కార్మికుల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 10 ప్రజాజ్యోతి :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మందమర్రి మండలం సారంగపల్లి గ్రామానికి చెందిన బచ్చలి ప్రవీణ్ కుమార్ మండలంలోని తుర్కపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో మినీ అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణంలోని రడగంబాల బస్తీకి చెందిన ఇల్లందుల రాజమణి తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు మహేష్ వర్మ తన దరఖాస్తులో అడ్డా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. చెన్నూర్ మండలం ఆస్నాద్ గ్రామానికి చెందిన రామిళ్ళ ప్రమీల తనకు 2013లో ప్రభుత్వం భూమిని పట్టా ఇచ్చిందని, ఇట్టి పట్టాను డిజిటలైజ్ చేసి నూతన పట్టా పాస్ పుస్తకం మంజూరు చేసి తనకు భూమిని చూపించి ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లక్సెట్టిపేట మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గవ్వల శంకరయ్య మండలంలోని రెబ్బెనపల్లి గ్రామ శివారులో తన తల్లి నుండి వారసత్వంగా వస్తున్న భూమికి పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని అశోక్ రోడ్ ప్రాంతానికి చెందిన బెజ్జంకి రమ తన భర్త కంచరీ పని చేస్తూ కుటుంబాన్ని పోషించే వారిని, తనకు పక్షవాతం రావడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని, భర్తకు పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. హాజీపూర్ మండలం గుడిపేట గ్రామానికి చెందిన ఆసరి రాజలక్ష్మి నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తలసేమియా వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు కాసర్ల శ్రీనివాస్, మంచు శంకర్ లు తమ దరఖాస్తులో తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు దివ్యాంగ పింఛన్ ఇప్పించాలని, ప్రతి నెల సదరం శిబిరాలు నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషిచేసి త్వరిత గతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శాశ్వత డాగ్ కెన్నెల్‌కు శ్రీకారం

- నేరాల అన్వేషణలో భద్రతా వ్యవస్థలో జాగిలాల సేవలు అమూల్యం
- జాగిలాల కోసం ప్రత్యేక డాగ్ కెన్నెల్ నిర్మాణం - జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల చొరవతో భూమిపూజ





**నిర్మల్, నవంబర్ 10, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు శాశ్వత డాగ్ కెన్నెల్ లేకపోవడంతో పోలీస్ విభాగంలో శ్వానదళం (జగిలాల దళం) ఏర్పాటుకు అవసరమైన సదుపాయాలు లేవు. జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ప్రత్యేక శ్రద్ధతో ఉన్నతాదికారుతో మాట్లాడి జిల్లాకు శాశ్వత డాగ్ కెనల్ ఏర్పాటు చేయించే దిశగా చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో నేడు జిల్లా కొత్తగా నిర్మిస్తున్న పోలీసు ప్రధాన కార్యాలయం సమీపంలో డాగ్ కెన్నెల్ నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం జరిగింది. జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల స్వయంగా భూమి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఏర్పడిన నాటి నుండి నిర్మల్‌లో శాశ్వత డాగ్ కెన్నెల్ లేదు. నేరాల అన్వేషణలో, పేలుడు పదార్థాల గుర్తింపులో మరియు పోలీసు శిక్షణా కార్యక్రమాలలో జాగిలాలు కీలక పాత్ర పోషిస్తాయి. శాశ్వత డాగ్ కెన్నెల్ ఏర్పాటుతో నిర్మల్ పోలీస్ శాఖకు సాంకేతికంగా, ఆపరేషనల్‌గా బలాన్ని చేకూర్చుతుంది అని జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల తెలిపారు. ఇది నిర్మల్ పోలీస్ శాఖ అభివృద్ధిలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది అని పేర్కొన్నారు. వీలయినంత తొందరగా కెన్నెల్ పూర్తి చేయాలని కాంట్రాక్టర్ మరియు ఏ.ఈ అనిల్‌కి సూచించారు. నూతనంగా నిర్మిస్తున్న ప్రధాన కార్యాలయం మరియు నివాస గృహాల పనుల మీద సమీక్ష నిర్వహించారు. ఈ నెల లో నివాస గృహాలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు ఇన్స్పెక్టర్ లు గోవర్ధన్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, కృష్ణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రామ్ నిరంజన్ రావు, శేఖర్, రమేష్, రామ కృష్ణ, ఎస్ఐ లు ఆర్.ఎస్ఐ లు ఏఈ అనిల్, కాంట్రాక్టర్, జిల్లా డాగ్ స్క్వాడ్ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా వాణిలో పాల్గొన్న ఖానాపూర్ మండల అధికారులు




**ఖానాపూర్ నవంబర్ 10 (ప్రజాజ్యోతి) :** ప్రతి సోమవారం నిర్మల్ జిల్లాలో జరిగే కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణి కార్యక్రమాల్లో భాగంగా ఖానాపూర్ మండల తహసిల్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు తాసిల్దార్ సుజాత రెడ్డి ఎంపీడీవో రమాకాంత్ మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ ఎంపీఓ రత్నాకర్ రావులతోపాటు పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు జిల్లా కేంద్రంలో జరిగే ప్రజావాణి కార్యక్రమంలో ఈ ప్రాంత సమస్యల ఫిర్యాదు వచ్చినట్లయితే అందుబాటులో ఉండేందుకు వీడియో కాన్ఫరెన్స్లో అధికారులంతా అప్రమత్తంగా వేచి ఉన్నారు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగిన కార్యక్రమంలో ఈ ప్రాంతానికి సంబంధించిన ఎలాంటి ఫిర్యాదులు లేకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు అయితే రొటీన్‌లో భాగంగా ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం జిల్లా అధికారుల అందుబాటులో ఉండేందుకే ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తాసిల్దార్ సుజాత రెడ్డి తెలిపారు.

# ఖానాపూర్ మున్సిపల్ పార్కులో పనికిరాని మూత్రశాలలు

- పట్టణ ప్రజలకు పార్కు సందర్శకులకు ఇబ్బందులు - 24 గంటలు తాళాలు - పట్టించుకోని అధికారులు








**ఖానాపూర్ నవంబర్ 10(ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలో కొత్తగా గత ఐదు సంవత్సరాల క్రితం ఏర్పాటైన మున్సిపాలిటీలో ఖానాపూర్ మున్సిపాలిటీ కావడం తో గత నాలుగు సంవత్సరాల క్రితం పట్టణంలో విద్యానగర్లోని వాటర్ ట్యాంక్ సమీపంలో ఏర్పాటు పార్క్ ఏర్పాటు చేశారు చేసిన పార్కులో వసతులు లేక పట్టణ ప్రజలు పార్కు సందర్శకులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నరు పట్టణ పరిశుభ్రత దృశ్య బహిరంగ ప్రదేశాల్లో ముత్ర విసర్జన నిషేధం కావడం వల్ల పట్టణంలో ఎక్కడ మున్సిపాలిటీకి చెందినకానీ మూత్రశాలలు గాని ప్రైవేటు మూత్ర శాలలు గాని ఎక్కడ లేవు ఇటీవల గత రెండు సంవత్సరాల క్రితం మునిసిపల్ పార్కులో కొత్తగా మరుగుదొడ్లు ఏర్పాటు చేయడంతో ప్రజలతో పాటు పార్కు సందర్శకులు ఆనందం వ్యక్తం చేశారు ఇది కాస్త ఆదిలోనే హంసపాదు అన్నట్లు ఎప్పుడు మర్గుదొడ్లకు తాళాలు ఉండడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఈ మరుగుదొడ్లు పార్కు లోపలి సందర్శకులతో పాటు బయట ప్రజలు వినియోగించుకునే విధంగా గేట్లు ఏర్పాటు చేయడం వల్ల పట్టణవాసులు కూడా మరుగుదొడ్లు వినియోగించుకో వచ్చని ఆశపడ్డ అది అది నిరాశగా మిగిలింది మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు వాటర్ సప్లై సిబ్బంది మరుగుదొడ్లను ఎన్నోసార్లు శుభ్రం చేసిన ఈ మరుగుదొడ్లు ఒక ప్రైవేటు కాంట్రాక్టర్కు సంబంధించినవి కావడం వల్ల సదర్ కాంట్రాక్టర్ పట్టించుకోకపోవడంతో తాళాలు వేసి ఉంచారు దీంతో అవి వినియోగం లేక మరుగుదొడ్ల పరిసర ప్రాంతాలన్నీ చెత్తాచెదారాలతో నిండిపోయింది ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ప్రైవేట్ కాంట్రాక్టర్‌తో మరుగుదొడ్లు తెరిపించేలా చూడాలని లేదా మున్సిపల్ ఆధీనంలోకి తీసుకొని ప్రజలకు వినియోగం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**మంచిర్యాల, 10, నవంబర్ (ప్రజాజ్యోతి) :** తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్టు కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు దేవి సత్యం మరియు, మాజీ కౌన్సిలర్ రామగిరి బానేష్ గారూ, జిల్లా అధ్యక్షులు సుదమల్ల అశోక్ తేజ ల ఆధ్వర్యంలో మంచిర్యాల మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మంచిర్యాల కార్పొరేషన్ కమిషనర్ గారికి వినతిపత్రం ఇచ్చారు. గత 25 సంవత్సరాలు మున్సిపల్ లో ని సానిటేషన్ విభాగంలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య బారిన పడి అలాగే వయసు పైబడి విధులు నిర్వహించలేక పోతున్న వారీ స్థానంలో గత పది సంవత్సరాలుగా వారి కుటుంబ సభ్యులు ఒకరు నిధులు నిర్వహిస్తూ వచ్చారని, కానీ గత పది సంవత్సరాలుగా వారికి ఇంతవరకు మున్సిపల్ ఆఫీసులో, ఈపీఎఫ్ లో పేర్లు నమోదు చేయాలని, వారి అకౌంట్లో నే వేతనాలు వేయగలరని అలాగే మరణించిన వారి స్థానంలో వారి కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం కల్పించి ఈపీఎఫ్ లను మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ లో పేరు నమోదు చేయాలని కోరినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల్,చిప్పకుర్తి నర్సింగ్, సుమన్, మల్లేశ్, సంపత్, సవీన్, రాజ్ కుమార్, సంద రాజేష్, నవీన్ ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## అందెశ్రీ మరణం తెలుగు కవితా లోకానికి తీరని లోటు

**మంచిర్యాల, 10, నవంబర్ (ప్రజాజ్యోతి) :** అందెశ్రీ మరణం తెలుగు కవితా లోకానికి తీరని లోటని మంచిర్యాల జిల్లా సాహితీ సంరక్షణ సమితి అధ్యక్షులు దండనాయకుల వామన్ రావు, ప్రధాన కార్యదర్శి అల్లాడి శ్రీనివాస్ లు ఒక ప్రకటనలో తెలిపారు.

పశువుల కాపరిగా, కూలిగా, ఊహించని బీదరికాన్ని అనుబవించి నిరక్షరాస్యు ని నుండి డాక్టరేట్ స్థాయి వరకు ఎదిగడం ఊహించని పరిణామని, ఎన్నెన్నో గీతాలు రాసి పాడి తెలంగాణ ఉద్యమంలో పోరాడి, జగత్విఖ్యాతి గడించిన కవి అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతం రచించి తెలుగు వారికి పల్లె నుండి పట్నం వరకు తెలంగాణ ఆశుకవిగా పేరు ప్రఖ్యాతులు గడించిన అందెశ్రీ గారి మరణం తీరని లోటని, వీరి మరణం పట్ల జిల్లా సాహితీ సంరక్షణ సమితి నివాళులు అర్పిస్తున్నామన్నారు.

## గంజాయి వద్దు.... అక్షరం ముద్దు.,....




**వాంకిడి నవంబర్ 10 (ప్రజాజ్యోతి) :** వాంకిడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షీ టీం, మానవ అక్రమ రవాణా విభాగం, కళాబృందం పాల్గొన్నారు. డ్రగ్స్, బాల్యవివాహాలు, మానవ అక్రమ రవాణా, డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి సామాజిక సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోలీసు అధికారులు మాట్లాడుతూ... విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. మత్తు పదార్థాలకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. అమ్మాయిలు బాల్యంలోనే చదువు ఆపకుండా ఉన్నత విద్య కొనసాగించాలని సూచించారు. బాల్యవివాహాలు సామాజిక నేరమని గుర్తు చేశారు. చిన్న వయసులో ద్విచక్రవాహనాలు నడపరాదని, ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని, సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా జాగ్రత్తపడాలని విద్యార్థులను హెచ్చరించారు. ఓటిపీ, వ్యక్తిగత వివరాలు ఎవరితోనూ పంచుకోకూడదని సూచించారు. విద్యార్థులు బాధ్యతాయుత పౌరులుగా ఎదిగి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏ ఎస్సై పోషన్న, రామచందర్, శ్రీనివాస్, చంద్రశేఖర్, సంఘవి, రజిత తదితర పోలీసులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. నటరాజ్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సంతోష్ మరియు విద్యార్థులు హాజరయ్యారు.

## శ్రీరాంపూర్ ప్రతి స్టేడియం పిలుస్తుంది రా...

- బ్రోచర్‌లను ఆవిష్కరించిన జి.ఎం




**మంచిర్యాల, 10, నవంబర్ (ప్రజాజ్యోతి) :** సింగరేణి అధికారులు అలాగే క్రీడాకారుల ఆత్మీయ సమ్మేళనం కోసం “ శ్రీరాంపూర్ ప్రతి స్టేడియం పిలుస్తుంది రా “అనే పోస్టర్‌ను సోమవారం ఏరియా జి.ఎం.కార్యాలయంలో మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ ఎం.శ్రీనివాస్, డిజిఎం పర్సనల్ అనిల్ కుమార్ సిఎంఓఏఐ ప్రెసిడెంట్ వెంకటేశ్వర రెడ్డి ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ బాజీ సైద లు, క్రీదాకారులు ఈ అధికారులు, క్రీడాకారుల ఆత్మీయ సమ్మేళనం బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఇంకా జి.యాదిరెడ్డి రెడ్డి ఈ ,రామచందర్ ఎస్.శ్యాంసుందర్, భాను ప్రకాష్, శ్రీ కృష్ణారెడ్డి, రవి, కృష్ణ, ఈ సదయ్య, పుల్లయ్య, బి రాజేష్ం, రాళ్ల బండి రాజన్న, కే సతీష్ తదితర ఆత్మీయ సమ్మేళనం సభ్యులందరూ కూడా పాల్గొన్నారు.

## పత్తి సోయా కొనుగోలు పరిమితిని పెంచాలి

- వ్యవసాయ శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



**ముదోల్, నవంబర్ 10(ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో పత్తి సోయా కొనుగోళ్ల పరిమితిని పెంచి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావ్ కు హైదరాబాద్ లో కలిసి వినతి పత్రాన్ని అందించారు. సోయా పంట ఎకరాకు ఆరు క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని, ఎకరాకు 7.60 క్వింటాళ్లు కొనుగోలు చేయాలని కోరారు. అదేవిధంగా సిసిఐ ద్వారా పత్తిని ఎకరాకు ఏడు క్వింటాళ్ల నుంచి 12 క్వింటాళ్ల వరకు పరిమితిని పెంచాలన్నారు. ముధోల్ నియోజకవర్గం లో భారీ వర్షాలతో సోయా పంట దెబ్బతిందని, 20 శాతం డ్యామేజ్ ఉన్నా సోయా కొనుగోళ్ల ను చేపట్టాల్సిందిగా కోరారు. అదేవిధంగా అసైన్డ్, ఎండో మెంట్, ఇనాం, వక్ భూముల్లో పంట పండించిన రైతుల పంటను కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. కౌలు రైతులను గుర్తించి వారి పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో తీసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు.ఈ విషయం లో మంత్రి సానుకూలంగా స్పందించారు.

# ప్రజావాణి అర్జీలను వేగంగా పరిష్కరించాలి

## – జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 10 (ప్రజా జ్యోతి):** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 50 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### నిబంధనలకు విరుద్ధంగా

# పనిచేస్తున్న డీఎస్సీడీవోను తొలగించాలి

## – ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన హిందు వాహిని పాలమూరు విభాగ్ కన్వీనర్ అభిలాష్ హౌదేకార్



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 10 (ప్రజా జ్యోతి):** వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న జిల్లా షెడ్యూల్ క్యాస్ట్ డిపార్ట్మెంట్ ఆఫీసర్ అధికారి ఫారెన్ సర్వీస్ డిప్టేషన్ మీద పనిచేస్తూ నిబంధన విరుద్ధంగా ఐదు సంవత్సరాలు పూర్తయిన కూడ డీఎస్సీడీవో గా విధులు నిర్వహిస్తున్నారని హిందు వాహిని పాలమూరు విభాగ్ కన్వీనర్ అభిలాష్ హౌదేకార్ ఆరోపించారు. విధుల్లో నుంచి తొలగించకుండా వారిని కొనసాగించడం నిబంధన విరుద్ధంగా ఉందనీ సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఫారిన్ సర్వీస్ నిబంధనలకు విరుద్ధంగా విధులు నిర్వహిస్తున్నారని కావున వెంటనే వారిని తొలగించాలని హిందు వాహిని పాలమూరు విభాగ్ కన్వీనర్ అభిలాష్ హౌదేకార్ డిమాండ్ చేశారు. డీఎస్సీడీవో ఉద్యోగిని తొలగించాలని లేదంటే హిందు వాహిని నుంచి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేస్తామని తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరం పరిష్కరించాలి

## – జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి – ప్రజావాణిలో 95 దరఖాస్తులు స్వీకరణ



**మహబూబ్ నగర్ నవంబర్ 10 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన దరఖాస్తులను సంబంధిత అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్‌తో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజలు తమ వినతులు, ఫిర్యాదులు సమర్పించారు. కలెక్టర్ ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. 'ప్రజలు సమర్పించిన దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించి, పరిధిలో పరిష్కరించగలిగిన వాటిని వెంటనే పరిష్కరించాలి. పరిధికి సంబంధించినవి కాని అంశాలపై దరఖాస్తుదారులకు సరైన సూచనలు ఇవ్వాలి," అని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా మొత్తం 95 దరఖాస్తులు స్వీకరించబడ్డాయని, వాటిని సంబంధిత శాఖలకు పంపించినట్లు కలెక్టర్ వివరించారు.

# 9నెలలు పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్నం భోజనం బిల్లులను చెల్లించాలి







**గద్వాల (ప్రజా జ్యోతి) నవంబర్ 10:** 200మందితో పీజేపీ క్యాంపు నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు దాదాపు ర్యాలీ.తెలంగాణ ప్రగతిశీల మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ టి యు సి ఐ అనుబంధ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ..గద్వాల జిల్లాలో దాదాపు 9 నెలలుగా మెనూ బిల్లులు గుడ్డు బిల్లులు గౌరవ వేతనాలు పెండింగ్లో ఉన్నాయని వీటి పరిష్కారం కోసం గతంలో అధికారులకు విన్నవించినప్పటికీ పరిష్కరించడంలో జాప్యం జరుగుతుందని బిల్లుల చెల్లింపు జాప్యం వల్ల ఈ స్కీమును కొనసాగించలేకపోతున్నారు అన్నారు.9 నెలలు బిల్లులు చెల్లించాలని మెనూ బిల్లులు పెంచాలని గౌరవ వేతనాలు 10000 రూపాయలు ఇవ్వాలని వంటగదిల నిర్మాణం చేయాలి కార్మికులకు ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా కార్యదర్శి కృష్ణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కృష్ణ అధ్యక్షులు పాషా,ధనమ్మ,సరోజ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్‌ను సందర్శించిన కలెక్టర్





**నాగర్ కర్నూల్ అక్టోబర్ 10( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా కేంద్రంలోని నాగర్‌కర్నూల్ పట్టణంలో ఉన్న ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్) గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సోమవారం సమగ్రంగా పరిశీలించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా ఆయన క్షేత్రస్థాయి సందర్శన నిర్వహించారు. ఈవీఎం గోడౌన్ వద్ద వేసిన సీల్స్‌ను, భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన కలెక్టర్, అక్కడ ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు తీరును గమనించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ప్రతి నెలా ఈవీఎం గోడౌన్‌ను తప్పనిసరిగా తనిఖీ చేయాలి. ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈ తనిఖీలను కచ్చితంగా అమలు చేస్తున్నాం అని తెలిపారు. తనిఖీ సమయంలో కలెక్టర్ ఈవీఎంల నిల్వ పరిస్థితులు, గోడౌన్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, సీల్స్ వివరాలు, భద్రతా ఏర్పాట్లలో ఎటువంటి లోపం లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

# రేటినో స్కోపి పరీక్షలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

## – జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 10 (ప్రజా జ్యోతి):** జిల్లాలో వైద్య శాఖ ద్వారా గుర్తించిన మధుమేహం వ్యాధిగ్రస్తులు ప్రతి ఒక్కరికి రేటినో స్కోపి పరీక్షలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మధుమేహం వ్యాధిగ్రస్తులకు రేటినో స్కోపి అత్యాధునిక సాంకేతిక పరికరం (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సహాయంతో ముందుగానే రెటినోపతి వ్యాధిని గుర్తించి నివారణ చర్యలకు వంద రోజులు ప్రణాళికలు సిద్ధం చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ వైద్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ తన ఛాంబర్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, ప్రోగ్రాం ఆఫీసర్లతో రెటినోపతి వైద్య పరీక్షల కార్యాచరణ పై సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. వైద్య పరీక్షలు నవంబర్ 14 నుండి ప్రారంభించి వంద రోజుల్లో జిల్లాలోని ప్రతి మధుమేహం వ్యక్తికి రెటినోపతి వైద్య పరీక్ష నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రెటినోపతి వ్యాధి మధుమేహం వ్యాధిగ్రస్తులకు సోకి క్రమంగా అందత్వం వచ్చే ప్రమాదం ఉంటుందని అందువల్ల ఈ వ్యాధిని ముందుగానే గుర్తించి తగిన వైద్యం చేయించేచడమే వైద్య పరీక్షల ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ వ్యాధిని ముందస్తుగా గుర్తించేందుకు ఉపయోగించే రెటినోస్కోపీ అనే అత్యాధునిక సాంకేతిక పరికరాన్ని సమకూర్చుకోవడం జరిగిందని, అవసరమైన మేరకు ఆప్తాల మాలజీలను నియమించుకుని తగిన శిక్షణ ఇచ్చిన గ్రామస్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహించేందుకు సమాయత్తం చేయాలని సూచించారు. గత సంవత్సరంలో జిల్లాలోని ఇంటింటికి వెళ్లి 30 సంవత్సరాల వయస్సు పైబడిన వారందరికీ మధుమేహం వైద్య పరీక్షలు నిర్వహించి దాదాపు 20,000 మంది మధుమేహం వ్యాధిగ్రస్తులను గుర్తించడం జరిగిందని, వారందరికీ ఒక షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని ఇందులో పాజిటివ్ వచ్చినవారికి గుర్తించి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించాలని అవసరమైన వారికి సరోజినీ హాస్పిటల్ లేదా ఎల్వీ ప్రసాద్, పుష్పగిరి కంటి ఆసుపత్రి సికింద్రాబాద్ కు సిఫారసు చేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, ఎన్సీడీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రామచంద్రరావు, ఉప వైద్య ఆరోగ్య అధికారి డా. శ్రీనివాసులు, ఆప్తాలమాలజీ హెచ్.ఓ. డి డాక్టర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వండి

## – ఇప్పటికీ కలెక్టర్‌కి నాలుగు సార్లు కంప్లైంట్ చేసినప్పటికీ ప్రయోగం లేదు

## – కార్మికులకు వేతనాలు చెల్లించమంటే అధికారులు ఒకరి మీద ఒకరు చెప్పుతున్నారు – సీఐటీయూ డిమాండ్






**గద్వాల (ప్రజా జ్యోతి) నవంబర్ 10:** గద్వాల జిల్లా ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న స్వీపర్ లకు పెండింగ్ లో ఉన్న మూడు నెలల వేతనాలు వెంటనే కార్మికులకు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ కి సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. నరసింహ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న స్వీపర్ లకు ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరంలో మూడు నెలల వేతనాలు విడుదల చేసిందని తెలిపారు. ప్రభుత్వం వేతనాలు విడుదల చేసి సుమారు మూడు నెలలు గడుస్తున్న జిల్లా అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వల్ల ఇంకా కార్మికులకు వేతనాలు అందలేదన్నారు. సమయానికి హాజరు శాతం తీసుకోకుండా డీఈవో కార్యాలయం నుండి నిర్లక్ష్యం జరిగిందని కొత్త అధికారి బాధ్యతలు తీసుకోవాలని మరికొన్ని రోజులు సిపిఓ కార్యాలయంలో పెండింగ్ లో ఉంచారని, ఇప్పుడేమో కలెక్టర్ దగ్గర పెండింగ్ అని చెబుతున్నారని అన్నారు.కార్మికుల వేతనాల చెల్లింపులో జిల్లా అధికార యంత్రాంగం మధ్య సమన్వయం కొరవడిందని స్పష్టంగా అర్థం అవుతుందని తెలిపారు.ప్రభుత్వం నుండి వేతనాలు విడుదల చేసిన కార్మికులకు అందజేయడంలో జిల్లా అధికార యంత్రాంగం బాధ్యతరాహిత్యం స్పష్టంగా కనిపిస్తుందని విమర్శించారు. ప్రజావాణిలో ఇప్పటికే నాలుగు సార్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన కార్మికులకు వేతనాలు ఇవ్వలేదని గుర్తు చేశారు. ఇప్పటికే పాఠశాలల్లో అదనపు పని భారాలను మోస్తూ అనారోగ్యాల పాలవుతున్న స్వీపర్ కార్మికులకు కనీసం వేతనం కూడా సక్రమంగా చెల్లించకపోతే ఎలా మారుముల గ్రామం వరకు ప్రభుత్వ పాలన అందాలనే ఉద్దేశంతో జిల్లా కేంద్రంలోనే కలెక్టరేట్ ఏర్పాటు చేసినప్పటికీ కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలను పరిష్కారించకపోతే జిల్లా అధికార యంత్రాంగం స్థానికంగా ఉండి ఏం ప్రయోజనం అని మండిపడ్డారు.ఇప్పటికైనా కలెక్టర్ స్వీపర్ కార్మికుల బాధలను అర్థం చేసుకొని పెండింగ్లో ఉన్న మూడు నెలలు వేతనాలు కార్మికుల ఖాతాలో జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని,మిగతా రెండు నెలల వేతనాలు కూడా వెంటనే స్వీపర్ కార్మికులకు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రఘు, దరూర్ మండల కన్వీనర్ లక్ష్మన్న,కో కన్వీనర్ ఏసన్న, కార్మికులు లింగన్న,ఆంజనేయులు, ఫాతిమా,బాబన్న, బాబునాయుడు,నరసింహ తదితరు పాల్గొన్నారు.

### చిన్న నీటి పారుదల వనరుల

# గణనకు జిల్లా స్థాయి స్టీరింగ్ కమిటీ ఏర్పాటు

## – కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, నవంబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రాష్ట్ర ఆర్థిక, గణాంక శాఖ డైరెక్టరేట్ ఆదేశాల మేరకు 7వ చిన్న నీటి పారుదల గణన మరియు రెండవ నీటి వనరుల గణన 2023%-%24 సంవత్సరానికి జిల్లా స్థాయి స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి అనంతరం స్టీరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించిన కలెక్టర్ మాట్లాడుతూ, "జిల్లా స్థాయిలో గణన కార్యక్రమం సమర్థవంతంగా సాగేందుకు ఈ కమిటీని ఏర్పాటు చేశాం" అని చెప్పారు. కలెక్టర్ కమిటీ చైర్మన్, జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా సాగునీటి పారుదల అధికారి (ఎస్.ఈ), విద్యుత్ శాఖ ఎస్.ఈ, పంచాయతీ రాజ్ ఎస్.ఈ, డి.డి. భూగర్భ జలాలు, డిఆర్డిఓ, జిల్లా వ్యవసాయ అధికారి, ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఈ.ఈ సభ్యులుగా, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి మెంబర్-కన్వీనర్ గా వ్యవహరిస్తారని వివరించారు. అలాగే జిల్లా ఇరిగేషన్ గణన అధికారిగా కలెక్టర్, అదనపు ఇరిగేషన్ గణన అధికారిగా జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి, మున్సిపల్ గణన అధికారిగా మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్లు మండల ఛార్జి అధికారులుగా వ్యవహరిస్తారని తెలిపారు. గ్రామ ఎన్యూమరేటర్లుగా వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ పాలన అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పనిచేయనున్నారు. ఇరిగేషన్ ఏఈఈలు, మండల ప్రణాళిక గణాంకాధికారులు సూపర్వైజర్లుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. కలెక్టర్ తహసీల్దార్లను వారం రోజుల్లో చార్జ్ రిజిస్టర్ సిద్ధం చేసి శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయాలని ఆదేశించారు. శిక్షణ అనంతరం చిన్న నీటి వనరుల గణన ప్రారంభం కానుందని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

## – నేటి ప్రజావాణికి 51 ఫిర్యాదులు – నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




**నాగర్ కర్నూల్ నవంబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను పెండింగ్లో పెట్టొద్దని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్లు పి అమరేందర్, దేవ సహాయం తో కలిసి దరఖాస్తుదారుల నుంచి అర్జీలు స్వీకరించారు, వివిధ సమస్యలపై సమస్యలపై 51 అర్జీలు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో సమస్యలు పరిష్కారమవుతాయని నమ్మకంతో ఎంతో దూరం నుంచి వ్యయప్రయాసాలకోర్చి వస్తుంటారని ఈ విషయంలో అధికారులు సంబంధిత సమస్యలను వెంటనే పరిష్కరించేలా సిద్దంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. జిల్లా అధికారులు జాప్యం లేకుండా దరఖాస్తులను పరిష్కరించి దరఖాస్తుదారునికి సమాచారం తెలియపరచాలని జిల్లా అధికారులను కలెక్టరు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం డిప్యూటీ కలెక్టర్లు హర్షవర్ధన్, అశోక్ కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మద్దూర్‌లో దశబ్దాల సమస్య నేడు పరిష్కారం

### ఇండ్ల పై నుండి తొలగించిన 11 కేవీ విద్యుత్ లైన్

### తెలంగాణ ప్రజా ప్రభుత్వనికి ధన్యవాదలు తెలిపిన ఎస్సి కాలనీ వాసులు



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి నవంబర్10:** నారాయణపేట జిల్లా మద్దూర్ మున్సిపాలిటీలో భూనిడ్ రోడ్ నుండి పోలీస్ స్టేషన్ వరకు ఉన్న మద్దూర్ ఎస్సి కాలనీ లో నివాసం ఉండే



ఇండ్ల మీదుగా11 కెవి కరెంట్ ఉ ండటం వలన అక్కడ ఉన్నటువంటి ప్రజలకు చాలా ఇబ్బందులు ఎదురయ్యాయి నాడు లైన్ తీయాలని ఎన్నో ఏళ్లుగా దాదాపు 30 సం.. పైన ఎన్నో సార్లు గత ప్రభుత్వ ఎమ్మెల్యే లు లకు ఎన్నో సార్లు వినతిపత్రాలు ఇచ్చిన ఏమాత్రం పట్టించుకోవడంలేదని కృష్ణ అన్నారు.ప్రస్తుతం తెలంగాణ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత మా కాలనీ వాసుల చిరకాల కోరిక నెరవేరింది 11 కెవి కరెంట్ లైన్ ఇండ్లపై నుంచి తొలగించి వేరే రూట్ లో వేయడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి, కొడంగల్ నియోజకవర్గం ఇంచార్జి ఏనుముల తిరుపతి రెడ్డికి,మద్దూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు పిఎసిఎస్ చైర్మన్ గుళ్ళ నర్సిములుకి మద్దూర్ ఎస్సి కాలనీ ప్రజలు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.



# ఆరె కుల కార్తీక వనభోజనోత్సవం

**పరకాల, నవంబర్ 10(ప్రజా జ్యోతి) :** పరకాల నడికూడ మండల ఆరె బంధువుల ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజనోత్సవం మల్లక్కపేట గ్రామంలోని ఆరె సంఘం స్థలంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు ఎడ్లే రమేష్ అధ్యక్షత వహించారు. ప్రకృతి ఒడిలో పచ్చని వాతావరణంలో నిర్వహించిన ఈ వనభోజనోత్సవంలో వందలాది మంది ఆరె కుల బంధువులు మహిళలు, యువత పిల్లలు పాల్గొని భక్తి, ఆనందం ఐక్యతతో ఉత్సవాన్ని స్మరణీయంగా మార్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకన్న, రాష్ట్ర అధ్యక్షులు చెట్టుపెల్లి శివాజీ రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్ జిల్లా నాయకులు మండల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర గౌరవాధ్యక్షులు నాగూర్ల వెంకన్న మాట్లాడుతూ ఆరె సమాజం ఐక్యంగా ఉంటే అభివృద్ధి సులభం. విద్య, ఉపాధి, సేవా కార్యక్రమాల్లో మన సంఘం ముందుండాలి అని సూచించారు. యువత సంఘ సేవలో భాగస్వాములు కావాలి. విద్య, సాంస్కృతికాభివృద్ధి మన భవిష్యత్తును నిర్మిస్తుంది అన్నారు. కార్తీక మాసం ఆధ్యాత్మికతతో కూడిన పవిత్ర కాలం వనభోజనాలు స్నేహం, ఐక్యతను పెంపొందిస్తాయి అన్నారు. కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు హింగే శివాజీ, హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొల్లూరు కండెరావు, ముఖ్య సలహాదారులు శ్రీ పేర్వాల లింగమూర్తి, నాగూర్ల సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు నాగూర్ల రాజేశ్వర్ రావు, వరికెల కిషన్ రావు,



మండల అధ్యక్షులు లోకటి నాగేష్, ప్రధాన కార్యదర్శి అడగాని జనార్ధన్ పట్టణ అధ్యక్షులు నాగూర్ల శ్రీనివాస్, మహిళా నాయకురాలు హిరాబాయి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వాహకులు ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా ఆహ్వానించి, భక్తి, స్నేహభావంతో వనభోజనాలు నిర్వహించారు. చివరగా సామూహిక భోజనంతో కార్యక్రమం ముగిసింది.

# లాడెల్ల జెడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా చిల్డ్రన్స్ డే ఉత్సవాలు







**దామెర, నవంబర్ 10 (ప్రజాజ్యోతి) :** దామెర మండలం లాడెల్ల గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో చిల్డ్రన్స్ డే ఉత్సవాలను సహజ సాహితీ సమరం ఆధ్వర్యంలో, సంస్థ అధ్యక్షుడు దామెర అశోక్ నాయకత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి హాజరై విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం అందించారు. డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి మాట్లాడుతూ, బాల్యం అనేది జీవితంలో అత్యంత పవిత్రమైన దశ అని, పిల్లలలో ఉన్న సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, సేవా మనసు పెంపొందితేనే దేశ భవిష్యత్తు బలపడుతుందని అన్నారు. విద్యతో పాటు సంస్కారం, వినయ విధేయతలను అలవర్చుకోవాలని, సమాజంపై బాధ్యతగా మెలగాలని, ప్రకృతిని కాపాడాలని, తల్లిదండ్రులు పెద్దలను గౌరవించాలని సూచించారు. అలాగే ఆటలలో రాణించి భారతదేశ కీర్తి పతాకాలను ఎగురవేయాలని ఆకాంక్షించారు. నేటి పిల్లలు రేపటి బాధ్యతగల పౌరులుగా తయారవ్వాలని వక్తలందరూ ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి తనకు ఒక లక్ష్యం నిర్దేశించుకొని, సమాజంలో పేరు పొందిన వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకొని కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యతో పాటు మానవతా విలువలను నేర్పించడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత ముఖ్యమని డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ వేడుకలో స్కూల్ హెడ్‌మాస్టర్ రాజేశ్వరరావు, రిటైర్డ్ ప్రిన్సిపల్ వై. నాగయ్య, సీఐ విజయలక్ష్మి, అసిస్టెంట్ ప్రొఫెసర్ పి. బాబు రావు, రచయిత నాగేష్, గాయకుడు మరియు ఆర్టీసీ ఉద్యోగి శ్రీనివాస్, దామెర మాజీ సర్పంచ్ గురజాల శ్రీరామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

## జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్ స్నేహ శబరీష్

**హనుమకొండ 10 నవంబర్ (ప్రజాజ్యోతి) :** డీడీజీ (స్టేట్స్), జోనల్ రిక్రూటింగ్ ఆఫీస్, చెన్నై మరియు డైరెక్టర్ రిక్రూటింగ్, ఏఆర్ఓ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో నిర్వ హించబడుతున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ సోమవారం ఉదయం హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో (జేఎన్ఎస్) ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సుమారు ఉదయం 2:30 గంటలకు సైన్యాధికారుల సమక్షంలో ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమం అనంతరం ఆదిలాబాద్ మరియు వనపర్తి జిల్లాల అభ్యర్థులకు రన్నింగ్ పోటీలు నిర్వహించారు. ఈ రెండు జిల్లాల నుండి 794 మంది వ్రాత పరీక్షలో అరత సాధించగా, 624 మంది హాజరై హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో ఫిజికల్ ఫిట్నెస్ మరియు ఇతర పరీక్షల్లో పాల్గొన్నారు. సైన్యాధికారుల ప్రకారం, తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాల అభ్యర్థులు ఇప్పటికే వ్రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, నవంబర్ 10 నుండి 22 వరకు ఫిజికల్, ఫిట్నెస్, మెడికల్ పరీక్షలను హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో ఎదుర్కోనున్నారు. ఈ కార్యక్రమానికి సైన్యాధికారులు, జిల్లా యువజన మరియు క్రీడా అధికారి అశోక్ కుమార్ గుగులోతు, ఇతర గణ్యులు హాజరయ్యారు.

**సమగ్ర ఏర్పాట్లు :** జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు ర్యాలీ సాఫీగా సాగేందుకు జేఎన్ఎస్ స్టేడియంలో విస్తృత ఏర్పాట్లు చేయబడ్డాయి. ఒక ఫైర్ ఇంజిన్ సిద్ధంగా ఉంచగా, మరొకటి రిజర్వ్‌లో ఉంచారు. అత్యవసర వైద్య సేవల కోసం రెండు 108 అంబులెన్సులు సిద్ధంగా ఉంచి, ఆరోగ్య శాఖ తరఫున 28 మంది వైద్యులు మరియు 104 మంది పారా మెడికల్ సిబ్బంది షిఫ్ట్‌ల వారీగా విధుల్లో ఉన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (%స్త్రఇఖ్బు%) నిరంతర శుభ్రతను నిర్ధారించింది. మార్షలింగ్ ఏరియా, హ్యాండ్‌బాల్ కోర్ట్, బాస్కెట్‌బాల్ కోర్ట్, ట్రాక్, కబడ్డీ హాల్, రెజ్లింగ్ హాల్ వద్ద తగినంత మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేశారు. వేదిక మొత్తం లైటింగ్ మరియు జనరేటర్ బ్యాకప్ సదుపాయం కల్పించబడింది. సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి ఆర్మీ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారు. సైన్య సిబ్బందికి ఇండోర్





స్టేడియం మరియు యూత్ హాస్టల్ వద్ద వసతి ఏర్పాట్లు చేయబడ్డాయి. అభ్యర్థుల కోసం తాగునీరు మరియు టెంట్ సదుపాయాలు కల్పించారు. వేదిక ప్రధాన ద్వారం మరియు పరిసర ప్రాంతాల్లో కఠిన పోలీసు భద్రత అమలు చేశారు. ఆర్మీ జారీ చేసిన ఐడీ కార్డులు కలిగిన వారికే ప్రవేశం అనుమతిస్తున్నారు. మార్షలింగ్ ఏరియాలో నుంచి ప్రారంభమయ్యే ప్రక్రియ అభ్యర్థుల రిక్రూట్‌మెంట్ ప్రక్రియ ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన మార్షలింగ్ ఏరియాలో ప్రారంభ మవుతుంది. అభ్యర్థులను రాత్రి 10 గంటల సమయంలో ఈ ప్రాంతంలోకి అనుమతించి, సర్టిఫికెట్లు ప్రవేశ పత్రాలు పరిశీలిస్తారు. వెరిఫికేషన్ అనంతరం – బార్కోడ్ మరియు రన్ బ్యాచ్ ఏరియాప్రమాణపత్రాల పరిశీలన అనంతరం అభ్యర్థులను అర్ధరాత్రి (12 గంటలకు) హ్యాండ్‌బాల్ కోర్టో ఏర్పాటు చేసిన బార్కోడ్ ఏరియాకు తరలిస్తారు. అక్కడినుంచి రన్ బ్యాచ్ వెయిటింగ్ ఏరియాకు పంపించి, ఆ తర్వాత సింథటిక్ ట్రాక్లో రన్నింగ్ టెస్ట్ నిర్వహిస్తారు. ప్రతి బ్యాచ్‌లో 100 మంది అభ్యర్థులు పాల్గొని 1600 మీటర్ల (నాలుగు రౌండ్లు) దూరం పరిగెడతారు.

**ప్రదర్శన ఆధారంగా వర్గీకరణ:**

- బ్యాచ్ 1: 5 నిమిషాలు 30 సెకన్లలోపు–60 మార్కులు
- బ్యాచ్ 2: 5:31–5:45 నిమిషాలు–48 మార్కులు
- బ్యాచ్ 3: 5:46–6:00 నిమిషాలు–36 మార్కులు
- బ్యాచ్ 4: 6:01–6:15 నిమిషాలు–24 మార్కులు

అరత సాధించిన అభ్యర్థులు యూరిన్ డోపింగ్ టెస్ట్ తర్వాత ఫిజికల్ ఫిట్నెస్ టెస్టులు – జిగ్‌జాగ్ రన్, చిన్–అప్స్, 9 అడుగుల డిచ్ జంప్–అండర్ గో అవుతారు. హైట్, వెయిట్, ఛెస్ట్ కొలతలు స్క్రీనింగ్ టీమ్ ఎ (రెజ్లింగ్ హాల్), స్క్రీనింగ్ టీమ్ బి వద్ద తీసుకుంటారు. ఇవన్నీ పూర్తైన తర్వాత అభ్యర్థులు ఉదయం 6 గంటల నుంచి బాస్కెట్‌బాల్ కోర్ట్ వద్ద మెడికల్ పరీక్షలు ఎదుర్కొంటారు. అన్ని దశలు పూర్తయిన తర్వాత ఫైనల్ మెరిట్ లిస్ట్ సిద్ధం చేసి, విజేతలకు ఈమెయిల్ ద్వారా సమాచారం అందజేస్తారు. జిల్లా వారీ షెడ్యూల్ తేదీ జిల్లాలు అభ్యర్థులు నవంబర్ 10 ఆదిలాబాద్, వనపర్తి 794 (624 హాజరయ్యారు) నవంబర్ 11 నిజామాబాద్, మెదక్, సంగారెడ్డి, రంగారెడ్డి 800 నవంబర్ 12 కుమురం భీమ్ ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్‌నగర్ 794, నవంబర్ 13 జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, సూర్యాపేట 786, నవంబర్ 14 జోగులాంబ గద్వాల్, యాదాద్రి భువనగిరి, ములుగు, నారాయణపేట, ఖమ్మం 791, నవంబర్ 16 వికారాబాద్, మెద్చల్–మల్కాజిగిరి, నాగర్ కర్నూల్ 793 నవంబర్ 17 నిర్మల్, రాజన్న సిరిసిల్ల 800 నవంబర్ 18 మంచిర్యాల, పెద్దపల్లి, హైదరాబాద్ 781 నవంబర్ 19 సిద్దిపేట, కరీంనగర్, జనగాం, మహబూబాబాద్ 817 నవంబర్ 20 జగిత్యాల, నల్గొండ, వరంగల్, హనుమకొండ 800ప్రతి రోజూ రన్నింగ్, ఫిజికల్ ఫిట్నెస్, మెడికల్ టెస్టులు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం నిర్వహించబడతాయని ఆర్మీ అధికారులు తెలిపారు.

# యుడైస్ ప్లస్ ఆధారంగా పాఠశాలలో విద్యా నాణ్యతపై శిక్షణా కార్యక్రమం

– మండల విద్యాశాఖ అధికారి ఏ.శ్రీనివాస్



**హసన్‌పర్తి, నవంబర్–10 (ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యా సమాచారం నమోదు కోసం యుడైస్ ప్లస్ వివరాల నింపుదలపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం స్థానిక ఎస్పీఆర్ పాఠశాలలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి ఏ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"యుడైస్ ప్లస్ ఆధారంగా పాఠశాలలో విద్యా నాణ్యత, మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలను ప్రభుత్వం రూపొందిస్తోంది. అందువల్ల ప్రతి పాఠశాల వివరాలను స్పష్టంగా, తప్పులేకుండా నమోదు చేయడం ఎంతో అవసరం. అందరూడీ ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి" అని సూచించారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు రమాదేవి, సంపత్, రవీందర్, రవికుమార్, ఆర్‌పీలు, రిసోర్స్ ఉపాధ్యాయులు మధుకర్, శ్రీనివాస్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి క్విజ్ పోటీల్లో వరంగల్ విద్యార్థుల ప్రతిభ



**వరంగల్ సిటీ, నవంబర్ 10(ప్రజాజ్యోతి) :** భారత్ వికాస్ పరిషత్ (బివిపి) ఓరుగల్లు శాఖ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ లో నిర్వహించిన క్విజ్ పోటీల్లో వరంగల్ కు చెందిన శారద హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని బివిపి వరంగల్ ప్రధాన కార్యదర్శి కే సత్యనారాయణ, స్కూల్ కరెస్పాండెండెంట్ సురేష్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఇటీవల 'భారత్ కో జానో' అనే అంశంపై నిర్వహించిన క్విజ్ పోటీల్లో శారద హై స్కూల్ విద్యార్థులు ప్రథమ బహుమతి పొందారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో జరిగిన పోటీల్లో పాల్గొని తృతీయ బహుమతి గెలుచుకున్నారు. రాష్ట్ర స్థాయిలో మొత్తం 68 మంది విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. జూనియర్స్ విభాగంలో పాల్గొన్న వరంగల్ శారద స్కూల్ ఆర్ మహీంద్ర, ఎండి ఆయాన్ అలీ ప్రతిభ కనబరిచి రాష్ట్ర సాయి అవార్డును అందుకున్నారు. వీరికి మెమెంటో, ప్రశంసా పత్రాలను బివిపి తెలంగాణ ప్రాంత్ ప్యాట్రన్స్ ముఖ్యులు హనుమంత రావు, అశ్విని సుబ్బారావు, బివిపి రీజనల్ ప్రాంత్ బాధ్యులు ఈడీ నాగరాజు, నాగశేఖర్ గుప్త, శివరామక్రిష్ణ, సదాశివ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కాగా రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను, గైడ్ టీచర్ ఆర్ సంతోష్ ను బివిపి అద్యక్షుడు డా. సుధీర్ కుమార్, ఫైనాన్స్ కార్యదర్శి బి వెంకట్ రెడ్డి, కన్వీనర్ వివేకానంద ప్రసాద్, వి.సీ.రామారావు, వెంకటరమణ, దామోదర్, సంతోష్ రెడ్డి అభినందించారు.

# 108 వాహనం ఆకస్మిక తనిఖీ



**పర్వతగిరి, నవంబర్ 10 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండల కేంద్రంలోని 108 వాహనాన్ని వరంగల్ ఈ ఎం ఈ భరత్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా అంబులెన్సులోని పరకరాలను రిజిస్టర్లునూ పరిశీలించి సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్న వారికీ తగిన సూచనలు చేయడం జరిగింది. సీజనల్ వ్యాధుల పట్ల సిబ్బంది ఎల్లపుడు అప్రమత్తం గా ఉండాలని సకాలంలో ప్రజలకు సేవలు అందించాలని విధుల పట్ల అలసత్వం ప్రదర్శించవద్దని, రోజువారీ సేవలు నిరంతరాయంగా అందించాలని అన్నారు. ప్రజలు కూడా 108 అంబులెన్సు సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పైలట్ రమేష్ ఇఎంటి శ్యామ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా సాతురి చంద్రమౌళి ఏకగ్రీవంగా ఎన్నిక



**ఎల్కతుర్తి నవంబర్ 10 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని కాకతీయ వనవిహార్‌లో సోమవారం ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులు, కార్యవర్గ సభ్యుల ఎన్నికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులుగా కందుకూరి రాజన్న, అధ్యక్షులుగా సాతూరి చంద్రమౌళి, ఉపాధ్యక్షులుగా 1 చిర్ర ఉదయ చందర్ 2 శ్రీ రామోజు సతీష్ చారి, ప్రధాన కార్యదర్శిగా సదా నిరంజన్ సిద్ధాంతి కొలిపాక శ్రీనివాస్, కార్యదర్శిగా జూపాక శ్రీనివాస్, కోశాధికారిగా కందుకూరి మహేశ్వర చారిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా కర్రె తిరుపతి, బెజ్జంకి నరేష్ ఎర్రోళ్ల రాజబాబు, నల్లాల రాజిరెడ్డి, నార్ల గిరి మహేందర్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు కందుకూరి రాజన్న అధ్యక్షులు సాతూరి చంద్రమౌళి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తాము. మీడియా సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు రక్షణ కల్పించేందుకు ప్రెస్ క్లబ్ వంతు కృషి చేస్తుంది అని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక జర్నలిస్టులు పాల్గొన్నారు.

# గృహ లక్ష్మి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి

– గృహ లక్ష్మి లబ్ధి దారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి



**ఆత్మకూర్, నవంబర్ 10 (ప్రజాజ్యోతి) :** గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో 2023 సంవత్సరంలో గృహాల కేటాయింపు జరిగిన లబ్ది దారులకు న్యాయం చేయాలని బిఆర్ఎస్ నాయకుడు నాగేల్లి రాజు డిమాండ్ చేశారు. ఆత్మకూరు మండల గృహాల లబ్ధిదారులు మండల తహసీల్దార్ కార్యాలయానికి వినతిపత్రం సమర్పించారు. ఈ నేపథ్యంలో ఆత్మకూరు మండలంలోని గృహాల లబ్ధిదారుల కుటుంబాలు, తగిన న్యాయం జరగాలని కోరుతూ ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. గృహ లక్ష్మి మంజూరైన వారికి ముందుగా బిల్లులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకంలో గృహ లక్ష్మి లబ్ది దారులను చేర్చాలని వారు డిమాండ్ చేశారు. కొత్త అర్హులైన కుటుంబాలను కూడా గుర్తించి గృహాల కేటాయింపులు చేయాలని వారు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తమ సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించవలసిందిగా వారు మండల అధికారులను కోరారు. గృహాల నిర్మాణంలో జరిగిన అక్రమాలను విచారణ చేసి, నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని బాధిత కుటుంబాలు ప్రభుత్వాన్ని అభ్యర్థించాయి. ఈ కార్యక్రమం లో లబ్దిదారులు నాగేల్లి రాజు, తనుగుల శ్రీనివాస్, కొమ్ముల కిషోర్, జన్నారపు యాకుబ్, నాగేల్లి పోషయ్య, తనుగుల ఆనందం, తనుగుల శ్రీను, నాగేల్లి సుగుణ, గృహలక్ష్మి ఇల్లు లబ్దిదారులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుడు అందెశ్రీకి ఘన నివాళి



**భీమదేవరపల్లి, నవంబర్ 10 (ప్రజా జ్యోతి) :** గొప్ప మానవత వాది తెలంగాణ ఉద్యమకారుడు తన పాటతో తెలంగాణ సమాజాన్ని జాగృతం చేసిన అందర్ శ్రీ 64 సంవత్సరాల వయసులోనే అకాల మరణం చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ముల్కనూర్ లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద, కొత్తకొండలో గాంధీ చౌక్ వద్ద అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రజా సంఘాలు ఘన నివాళులు అర్పించారు. మాట పాటతో మనిషిలో మానవత్వాన్ని మేలుకొలిపిన పేదల పక్షపాతి సమ సమాజాన్ని కోరుకుంటున్న మనిషి తెలంగాణకు రాష్ట్ర గీతాన్ని అర్పించి, మాయమైపోతున్నడమ్మా మనిషి అన్న వాడు అని తన పాటతో మానవత్వానికి జీవం పోసిన అందెశ్రీ. అవినీతిలో కూరుకుపోయిన సమాజం పట్ల భ్రష్టుపట్టిన రాజకీయాల పట్ల రోజురోజుకు దిగజారి పోతున్న మానవ విలువల పట్ల ఎలుగెత్తవలసిన అందెశ్రీ మధ్యంతరంగా చనిపోవడం తెలంగాణ సమాజానికి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిదురాల స్వరూప, జేఏసీ హుస్నాబాద్ నియోజకవర్గ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి, ద్యగల సారయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్ల వెంకటస్వామి మాదిగ, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు సురేందర్, మంగ రామచంద్రం, రేణిగుంట్ల బిక్షపతి, మాడుగుల అశోక్, ఉప్పుల కుమార్ స్వామి, లక్ష్మణ్ నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించండి

– హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ 10 నవంబర్ (ప్రజా జ్యోతి) :** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డిలకు అర్జీలను అందజేశారు. ప్రజలు వినతి పత్రాలను అందజేస్తూ సమస్యలను కలెక్టర్ కు తెలియజేయగా ఓపిగ్గా విన్నారు. వెంటనే సంబంధిత అధికారులను ప్రజలు అందించిన వినతులపై పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలు పెండింగ్‌లో లేకుండా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, హౌసింగ్, ఇతర శాఖలకు సంబంధించి సమస్యలు పరిష్కరించాలని ప్రజలు 158 అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, డి ఆర్ డి ఓ మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, సిపిఓ సత్యనారాయణరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించండి

– బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
– గ్రీవెన్స్ లో భాగంగా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించిన కమిషనర్
– వివిధ విభాగాలకు చెందిన 90 ఫిర్యాదుల స్వీకరణ



**వరంగల్ సిటీ, నవంబర్ 10(ప్రజాజ్యోతి) :** గ్రీవెన్స్ (ప్రజావాణి) ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదులు విభాగాల వారిగా టౌన్ ప్లానింగ్ 41, ఇంజనీరింగ్ 33, రెవెన్యూ 07, హెల్త్ అండ్ శానిటేషన్ 05, నీటి సరఫరా 02, హార్టికల్చర్ 02 మొత్తం 90 ఫిర్యాదులు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్ ఎస్ ఈ సత్యనారాయణ, సిఎంహెచ్ఓ డా.రాజారెడ్డి, సిహెచ్ఓ రమేష్, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ఎంహెచ్ఓ డా.రాజేష్, పన్నుల అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతీస్తున్న ప్రకృతి వైపరీత్యాలు

**వరి కోత యంత్రాలకు యమగిరాకీ**

**కరువైన కాడెద్దులు... యంత్రాలపైనే ఆధారం**

**పెరిగిన ట్రాక్టర్ బాడుగలు,కూలీల ధరలు**

**మొంథా' తుఫాన్ తో 30% పంట నష్టం**

**ఆర్థిక భారంతో తగ్గుతున్న సాగు విస్తీర్ణం**

**గరిడేపల్లి,నవంబర్ 10(ప్రజా జ్యోతి):** ప్రతి ఏటా ప్రకృతి వైపరీత్యాలు దెబ్బతీస్తుండడంతో కోలుకోలేని స్థితికి రైతులు వెళ్తున్నారు.పంటల బీమా పథకాన్ని అమలు చేయక పోవడంతో రైతులు నష్టాల్లో కూరుకుపోతున్నారు. ప్రతి ఏటా పంటలు దెబ్బతింటున్నా ప్రభుత్వం పరిహారం ఇవ్వడంలో తీవ్ర జాప్యాన్ని ప్రదర్శిస్తున్నది. వ్యవసాయరంగంలో ప్రతీ సంవత్సరం నూతన మార్పులు వస్తున్నాయి.కూలీల కొరత కారణంగా



రైతులు యంత్రాలపై ఎక్కువగా ఆధారపడుతున్నారు.ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ఒకేసారి వరి సాగు కోతకు రావడంతో కోత యంత్రాలకు గిరాకీ పెరిగింది.కూలీలకు బదులు యంత్రాలతో గంటల వ్యవధిలోనే పంట ఉత్పత్తులు చేతికి అందివస్తుండడంతో రైతులు ఈ యంత్రాల వైపే మొగ్గుచూపుతున్నారు.ఈ సంవత్సరం కొంత ఆలస్యమైనప్పటికీ సమృద్ధిగా వర్షాలు కురవడంతో బావులు, చెరువులు, కుంటల కింద ఒకేసారి రైతాంగం వరి సాగుకు చేశారు.సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కేంద్రంలో దాదాపు వరి ఒకేసారి కోతకు రావడంతో యంత్రాలకు భలే గిరాకీ వచ్చింది.రాష్ట్రం నుంచి గాక ఆంధ్రప్రదేశ్,తమిళనాడు నుంచి వరికోత యంత్రాలు భారీగా తరలివచ్చాయి.అన్ని గ్రామాల్లో హార్వెస్టర్ యజమానులు యంత్రాలను ఇప్పటికే దింపారు.ఎకరం వరి కోసేందుకు హార్వెస్టర్ యజమానులు రూ.2200 నుంచి రూ.2600 తీసుకుంటున్నారు.చైన్ మిషన్కు మాత్రం రూ.3200ల నుంచి రూ.3600 వరకు చార్జి చేస్తున్నారు.ఒక ఎకరం వరిని వరికోత యంత్రాలు రెండు గంటల్లోపు కోస్తున్నాయి.వరి కోత యంత్రాల విధానమే బాగుందని పలువురు రైతులు అంటున్నారు.కూలీల సహాయంతో కోతకోసి,కుప్పపెట్టి,కుప్ప నూర్పిడి చేసే సరికి సుమారు ఎకరానికి రూ.8వేల నుంచి 9వేల వరకు ఖర్చు వస్తుందంటున్నారు.యంత్రాల సహాయంతో కోస్తే వరిగడ్డి అక్కెరకు రాకుండా పోతుంది.గడ్డి అవసరమున్న రైతులు తప్ప మిగతా వారంతా వరికోత యంత్రాలను ఎక్కువగా ఆశ్రయిస్తున్నారు.రైతుల అవసరాలను గమనించిన హార్వెస్టర్ యజమానులు గ్రామానికి ఒకటి రెండు చొప్పున యంత్రాలను తీసుకువచ్చి సొమ్ముచేసుకుంటున్నారు.ఏది ఏమైనా పకృతి వైపరీత్యాల వల్ల వచ్చిన నష్టాలను యాంత్రికరణ రూపంలో రైతులు కొంచెం తగ్గించుకోగలుగుతున్నారు.ఇదే సమయంలో ప్రభుత్వం కూడా నష్టపరిహారం విషయంలో వేగం ప్రదర్శిస్తే రైతులు ఆర్థికంగా కుదుటపడతారు.

## నేటి నుంచి గురుకుల పాఠశాలలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు

**నాగార్జునసాగర్ నవంబర్ 10 ప్రజా జ్యోతి**
నాగార్జునసాగర్ ఎంజేపీ గురుకుల పాఠశాల మైదానంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం కానున్నట్లు ప్రిన్సిపల్ రవికుమార్ ఒక




ప్రకటనలో తెలియజేశారు.సోమవారం ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపూలే బిసి గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్ 14 అండర్ 19 క్రీడా పోటీలను ఈనెల 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు సాగర్లోని బీసీ గురుకుల పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు క్రీడా పోటీల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,జిల్లా విద్యాధికారి బిక్షపతి,ఆర్ సి ఓ స్వప్న మరియు డిసిఓ సంధ్య తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు,రెండవ విడత క్రీడా పోటీలలో 14 కళాశాలలో 16 పాఠశాలలకు చెందిన 600 మంది విద్యార్థులు పాల్గొంటారని అన్నారు,క్రీడా పోటీలకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.

## కార్తీక మాస పుణ్యాలు ప్రజలందరికీ కలగాలి

### ఆధ్యాత్మికతకు మారుపేరు కార్తీక మాసం

కోదాడ టౌన్, నవంబర్ 10 (ప్రజా జ్యోతి):
కార్తీక మాస పుణ్యాలు ప్రజలందరికీ కలగాలని గోపయ్య అన్నపూర్ణ నగర్ మహిళలు సోమవారం తమ్మర దేవాలయంలో గల ఉసిరి చెట్లకు




ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీక మాసంలో మహిళలు చేసే పూజలు ఫలించి అందరికీ మంచి జరగాలని పంటలు బాగా పండి సిరిసంపదలతో ప్రజల సుఖంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు అదేవిధంగా ఆధ్యాత్మికతకు మారుపేరు కార్తీక మాసం అన్నారు. కార్తీక మాసంలో పూజలు పుణ్యస్నానాలు ఉపవాసాలు ఆచరిస్తే మానసిక ప్రశాంతతతో పాటు ఆయు ఆరోగ్యాలు కలుగుతాయని పూర్వీకుల నుండి వస్తున్న ఆచారం అన్నారు సమాజ సంక్షేమానికే పూర్వీకుల ఆచారాలు ఉన్నాయని పేర్కొన్నారు అనంతరం అమ్మవారికి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు ఈ కార్యక్రమంలో కళావతి, కళ్యాణి ,పద్మ, పాయల ధనమూర్తి మంగమ్మా, ఝాన్సీ, భార్గవి, రజిత ,శిరీష, మంగ ,తదితర మహిళలు పాల్గొన్నారు.

## టాస్మో జిల్లా అధ్యక్షుడిగా శ్రీనివాస్

**నిడమనూరు, నవంబర్ 10(ప్రజాజ్యోతి):**
తెలంగాణ ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ ఆర్గనైజేషన్ ఇండియా నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా నిడమనూరుకు చెందిన పోతుగంటి శ్రీనివాస్ ఏకగ్రీవంగా




Date : 10-06-2025
To
This is to certify that Shri P. SRINIVAS
has been nominated to the post of PRESIDENT, NALGOND DISTRICT TELANGANA STATE
in The All Styles Martial Arts Organisation India for a period of 2 years from 15-05-2025 to 15-05-2027.
We wish him great success in his work.

ఎన్నికయ్యారు. ఈ నెల 9న దేవరకొండలో జరిగిన సమావేశంలో ఆయనకు టాస్మో ఫౌండర్ చైర్ పర్సన్ జాతీయ అధ్యక్షుడు కంతే సత్య శంకర్ నియామక పత్రం అందజేశారు. శ్రీనివాస్ గత 20 ఏళ్ల పాటు జిల్లాలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు కరాటేలో దాదాపు పదివేల మందికి శిక్షణ అందించారు. అందులో జిల్లా,రాష్ట్ర,జాతీయ స్థాయిలో సైతం అనేకమంది గోల్డ్ మెడల్స్ సాధించి జిల్లాకు పేరు సంపాదించారు. అక్టోబర్ లో చెన్నైలో జరిగిన గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డులో సైతం అవార్డును కైవసం చేసుకొని గిన్నిస్ బుక్ లో చోటు సంపాదించారు.కరాటే అభివృద్ధి కోసం శ్రీనివాస్ చేస్తున్న కృషికి కరాటే మాస్టర్ లతో పాటు ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆయనను ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆత్మ రక్షణగా ఉండేందుకు కరాటే ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆడపిల్లలకు కరాటే శిక్షణను అందించి ప్రతిభవంతులైన యువతకు కరాటే లో అవకాశం కల్పించాలన్నదే తన ధ్యేయమని పేర్కొన్నారు. కష్టపడే వాళ్ళకి కరాటే రంగంలో అనేక అవకాశాలు ఉన్నాయని తెలిపారు. టాస్మో లో సభ్యత్వం కావాల్సిన మాస్టర్ లు తనను సంప్రదించాలని సందర్భంగా కోరారు.

## చెత్త కుప్ప, వీధి కుక్కల పాలైన నవజాత శిశువు

**మిర్యాలగూడ, నవంబర్ 10,( ప్రజాజ్యోతి ):**
ఆడపిల్లను వదిలించుకోవాలన్న అమానవీయమా.. తప్పుడు పనులు బయటపడకుండా గుట్టుగా పరువు కాపాడుకునే కుటిలయత్నమో తెలియదు కానీ.. నెలలు నిండని నవజాత శిశువు చెత్త కుప్ప పాలు కాగా, అది వీధి కుక్కల పాలైన అమానవీయ సంఘటన నల్గొండ జిల్లా మిర్యాలగూడలో సోమవారం కలకలం రేపింది.పట్టణంలోని విద్యానగర్ కు వెళ్లే సబ్ జైల్ రోడ్ లో వీధికుక్క శిశువు మృతదేహాన్ని చుట్టిన కవర్ నోట కరుచుకొని వెళ్తుండడంతో స్థానికులు గుర్తించి, అనుమానంతో కుక్కను తరిమి వేయడంతో కబురులో నెలలు నిండని నవజాత శిశువు మృతదేహం బయటపడింది. వెంటనే వన్ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. ఘటన





స్థలానికి చేరుకున్న పోలీసులు శిశువు మృతదేహాన్ని మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికితరలించారు. విచారణ చేపట్టారు.ఆడ శిశువు కావడంతోనే అబార్షన్ చేసి శిశువు మృతదేహాన్ని చెత్తకుప్పలో పారవేసి ఉంటారని స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటనతో దేశవ్యాప్తంగా అబార్షన్ చేయటాన్ని నిషేధించినప్పటికీ, గుట్టు చప్పుడు కాకుండా కొంతమంది వైద్యులు అబార్షన్ చేస్తున్నార నడానికి ఇది నిదర్శనంగా ప్రజలు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు.

## ప్రధాన రహదారిపై ఉన్న గుంతలను పూడ్చాలి

**కోదాడ టౌన్, నవంబర్ 10 (ప్రజా జ్యోతి):**
ప్రధాన రహదారిపై ఉన్న గుంతలను పూడ్చాలి అని జిల్లా సేవాపక్షం కో కన్వీనర్ జల్లా జనార్దన్ రావు అధికారులను డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ఖమ్మం వెళ్లే ప్రధాన రహదారి పై ఉన్న గుంతలను పరిశీలించి నిరసన తెలిపి మాట్లాడారు. గుంతల వలన వాహనదారులు అనేక



ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రహదారి సమీపంలో సబ్ స్టేషన్, పాఠశాలల స్కూల్ బస్సులు ఖమ్మం వెళ్లే ఆర్టీసీ బస్సులతో రద్దీగా ఉంటుంది. అంతేకాకుండా ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చిన ఖమ్మం వెళ్లడానికి ప్రధాన రహదారి గుంతలు ఏర్పడినా అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం అధికారుల పనితీరుకు నిదర్శనమని తెలిపారు. ప్రధాన రహదారులపై ఏర్పడిన గుంతల వలన రాష్ట్రంలో బస్సు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రధాన రహదారులపై ఏర్పడిన గుంతలను పూడ్చాలి అని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరసనలతో అధికారుల తీరును ఎండగడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోదాడ మహిళా మోర్చ సేవాపక్ష కో కన్వీనర్ దేవునూరి లక్ష్మి, బిజెపి సీనియర్ నాయకులు కొదుమూరి ఈశ్వరరావు, పులి శ్రీనివాసరావు, బొగ్గవరపు దామోదర్ రావు, ఆర్ఎస్ఎస్ రఘు తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని వెంటనే విరమించుకోవాలి

### ఏఐటీయూసీ డిమాండ్

**భువనగిరి, నవంబర్ 10(ప్రజాజ్యోతి):** మధ్యాహ్న భోజన పథకాన్ని సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని కొడంగల్ నియోజకవర్గంలో అక్షయపాత్రకు ఇచ్చే విధానాన్ని, ప్రభుత్వం వెంటనే విరమించుకో వాలని,ఏఐటీ యూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు,ప్రధాన కార్యదర్శి,ఎండీ ఇమ్రాన్ డిమాండ్ చేశారు.సోమవారం రోజున సెంట్రలైజ్ కిచెన్ విధానాన్ని రద్దు చేయాలనిమధ్యాహ్న,భోజన వంట కార్మికులు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ హనుమంత రావు కి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వంట కార్మికులుగా గత 23 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని,వీరికి సరైన జీతాలు గాని ఇతర సౌకర్యాలు ఏమి కల్పించ కుండా ప్రభుత్వము శ్రమ దోపిడీ చేస్తున్నాదని, నేటి ప్రభుత్వము సెంట్రలైజ్డ్ కిచెన్ పేరుతో అక్షయపాత్ర వారికి కొడంగల్ లో,ఈ నెల 14న ప్రారంభించుటకు సన్నాహాలు చేస్తున్నారు అలాంటి కార్యక్రమాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని నేడు రాష్ట్రవ్యాప్తంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతూ కలెక్టర్ల గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని,రాష్ట్రంలో 54, 200 మంది వంట కార్మికులుగా పనిచేస్తున్నారని, వీరి ఉపాధి పోయే ప్రమాదము ఉన్నది కావున ప్రభుత్వము సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎప్పటికప్పుడు పిల్లలకు వేడివేడి భోజనం అందించాలని చెప్పినా, ప్రభుత్వం పట్టించుకోకుండా కార్మికుల పొట్టలు కొట్టే విధంగా ప్రైవేట్ వాళ్లకు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తు%శీ%దని, కావున అలాంటి ప్రయత్నము విరమింప జేయాలని,ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని ఈనెల 24 నవంబర్ న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమని,కార్మికులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే విధంగా తరలిరావాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు.వెంటనే ప్రభుత్వం స్పందించి కార్మికుల యొక్క హక్కులను కాపా డాలని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని మేనిఫె స్టో పెట్టిన,విధంగా పదివేల రూపాయలు ఇవ్వాలని ప్రతి నెల 5వ తేదీ లోపల బిల్లులు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బాగుల వసంత జిల్లా ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం,నాయకులు శ్యామ్,పారిజాత,స్వేత పుష్ప,పూర్ణమా,రమ వరలక్ష్మి వరమ్మ, రూప,లక్ష్మి,కౌశల్య సంతోష, తదితరులు పాల్గొన్నారు.




## విగ్నేశ్వర హొండా విజేతలకు బహుమతులు అందజేత

### మేనేజింగ్ డైరెక్టర్ ఏచూరి ధృవకుమార్

**నల్గొండ నవంబర్ 10(ప్రజా జ్యోతి):**
విగ్నేశ్వర హొండా షోరూం ఆధ్వర్యంలో దసరా దీపావళి సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రాండ్ లక్కీ డ్రా లో గెలుపొందిన విజేతలకు సోమవారం



నల్గొండ హైదరాబాద్ రోడ్ లోని విగ్నేశ్వర షోరూంలో మేనేజింగ్ డైరెక్టర్ ఏచూరి ధృవకుమార్, శ్రీ హర్ష, హొండా కంపెనీ సేల్స్ ఏరియా ఇన్చార్జ్ మనీష్ లు మొదటి బహుమతి జాన్ పాడు కు చెందిన రూపావత్ శంకర్ కు, రెండో బహుమతి మాడుగుల పల్లి మండలానికి చెందిన వేముల సతీష్, మూడవ బహుమతి చిట్యాల మండలానికి చెందిన బొల్లంపల్లి కృష్ణయ్య, నాలుగవ బహుమతి చండూరుకు చెందిన కల్లెట్ల మాధవి లకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్లు ఆంజనేయులు, విజయ, సేల్స్ మేనేజర్ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి:సిఐటియు

**నిడమానూరు,నవంబర్ 10 (ప్రజాజ్యోతి):**
నిడమనూరు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులకు 4 నెలలుగా జీతాలు రావడంలేదని సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను,సిఐటియు మండల కన్వీనర్ కోమాండ్ల గురువయ్యలు



మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు నాలుగు నెలలనుంచి జీతాలు రాకపోవడంతో కుటుంబాలు గడవక అనేక ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే పెండింగ్ వేతనాలు ఇవ్వాలన్నారు . బట్టలు,సబ్బులు,నూనె,బ్లౌజులు, ఇవ్వడం లేదని కార్మికులకు అంటువ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయకుండా వెట్టిచాకిరి చేయించుకుంటుందని కనీస వేతన చట్టం అమలు చేయాలని కోరారు.ఒక పక్క నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే అరకోరా జీతాలతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు, తక్షణమే పెండింగ్ వేతనాలు ఇవ్వకుంటే సిఐటియు ఆధ్వర్యంలో నిర్వాధిక సమ్మె నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో చిత్రం శ్రీను, క్రాంతి, రామలింగయ్య,సాంబయ్య, వెంకటమ్మ, సైదమ్మ ,మేరమ్మ, మల్లమ్మ సైదమ్మ, మైసయ్య, రాములు,తదితరులు ,పాల్గొన్నారు.

## రాష్ట్ర సీనియర్ సాఫ్ట్ బాల్ మహిళల ఛాంపియన్ విజేతలు



**ప్రజా జ్యోతి నవంబర్ 10 నిజామాబాద్ జిల్లా** ఈనెల 7 నుండి 9 వరకు గీతా విద్యాలయం క్రీడా మైదానం జగిత్యాల లో జరిగిన 12వ రాష్ట్ర సీనియర్ సాఫ్ట్ బాల్ మహిళల ఛాంపియన్షిప్ పోటీలలో జిల్లా జట్టు సెమీఫైనల్ లో సిద్దిపేట జిల్లా జట్టుపై తలపడి 12-0 పరుగుల తేడాతో గెలుపొంది ఫైనల్ కు చేరి, ఫైనల్ మ్యాచ్లో మహబూబ్నగర్ జిల్లా జట్టు పై తలపడి 03-0 పరుగుల తేడాతో విజయం సాధించి టోర్నమెంట్ ఛాంపియన్ గా నిలిచి ముగింపు కార్యక్రమం ముఖ్య అతిథి సాఫ్ట్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త కార్యదర్శి కె శోభన్ బాబు చేతుల మీదుగా ట్రోఫీ మరియు పతకాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్, హనుమకొండ సెక్రటరీ రాజేందర్, నల్గొండ కార్యదర్శి నాగిరెడ్డి, మెదక్ సెక్రెటరీ శ్యాంసుందర్ శర్మ, జగిత్యాల కార్యదర్శి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా జట్టుకు కోచ్ మేనేజర్లుగా అనికేత్ నరేష్,వినయ్, సుజాత మౌనికలు వ్యవహరించారు. ఈ సందర్భంగా జిల్లా సాఫ్ట్ వాల్ అసోసియేషన్ అధ్యక్షులు వి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వరుస విజయాలతో జిల్లా జట్టు రాణించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో మరింత మంది క్రీడాకారులను తీర్చిదిద్దుతామన్నారు.

## ప్రభుత్వ సలహాదారుడు సుదర్శన్ రెడ్డిని సన్మానించిన సిరికొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



**నిజామాబాద్ రూరల్: నవంబర్, 10 (ప్రజా జ్యోతి)** ఇటీవల ప్రభుత్వ సలహాదారుడుగా పి సుదర్శన్ రెడ్డి ఎన్నికయ్యారు. సోమవారం సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాకారం రవి, నిజామాబాద్ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి గొల్ల ఎర్రన్న వీరు ప్రభుత్వ సలహాదారుడు పి సుదర్శన్ రెడ్డిని హైదరాబాద్ తన నివాసంలో మర్యాదపూర్వక కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం వారు అన్నివేళ మాకు సహాయ సహకారాలు అందించాలని సుదర్శన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిరికొండ మండల అధ్యక్షుడు బాకారం రవి, నిజామాబాద్ మార్కెటింగ్ చైర్మన్ ముప్పగంగారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి గొల్ల ఎర్రన్న కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## అడికేశ్ లింగమయ్య విగ్రహ ప్రతిష్ఠాపనలో పోచారం







**బాన్సువాడ, నవంబర్ 10 (ప్రజా జ్యోతి)** కోటగిరి మండలం లింగాపూర్ గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ అడికేశ్ లింగమయ్య దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన, ప్రాణ ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బాన్సువాడ శాసన సభ్యులు, రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఆలయ నిర్మాణ దాత, కమిటీ అధ్యక్షుడు ముమ్మలనేని రాజశేఖర్‌ను ఆయన అభినందించారు. భక్తి భావంతో స్వంత ఖర్చుతో ఆలయాన్ని అంగరంగ వైభవంగా అభివృద్ధి చేసిన రాజశేఖర్ సేవలను పోచారం ప్రశంసించారు. ఈ సందర్భంగా కోటగిరి మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పల్లెలు రాష్ట్రానికి, దేశానికి పట్టుకొమ్మలు

- అధికారుల దిశ, నిర్దేశం లేక కుంటుబడ్డ పాలన
- ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ లోపమా? నిర్లక్ష్యమా?
- ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న ప్రజలు



**భిక్కనూరు నవంబర్ 10 (ప్రజాజ్యోతి)** భిక్కనూరు మండలంలోని జంగంపల్లి గ్రామానికి చెందిన ఎంబీసీ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ గోత్రాల శివ శంకర్ మాట్లాడుతూ... రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నిర్వహణ సకాలంలో జరగకపోవడం వల్ల మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు లేక పల్లెల్లో ఊహించిన విధంగా అభివృద్ధి జరగడం లేదు అని, దీనిపై జిల్లా కలెక్టర్ అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పర్యవేక్షించి, అధికారుల పనితీరుపై ఒక కన్ను వేయవలసిన అవసరం ఉందని గ్రామాలలో మండలాలలో గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు, జడ్పీటీసీలు లేకపోవడం వల్ల అధికారులు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తూ ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశాడు. గత ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న పంట నష్టం పరిహారం ఇప్పటికీ రాకపోవడం దీనికి నిదర్శనం అన్నాడు. వర్షాలు తాకిడి తట్టుకొని నిలబడిన మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాలు లేక, సరైన గిట్టుబాటు ధర లేక, దళారులకు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని మండిపడ్డాడు. స్థానిక ఎన్నికలతో అయినా తమరాత మారుతుంది ఏమో అని ఎదురుచూస్తున్న వృద్ధాప్య పెన్షన్ దారులకు,వితంతు పెన్షన్ దారులకు, బీడీ కార్మికులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు.

## విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే



**భిక్కనూరు నవంబర్ 10 (ప్రజాజ్యోతి)** భిక్కనూరు మండలం బాగిర్తిపల్లి గ్రామంలో గత మూడు రోజులుగా శివాలయ ప్రారంభోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. సోమవారం ఆలయ విగ్రహ ప్రతిష్టపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని హోమాలు, శివకళ్యాణం, సత్యనారాయణ వ్రతం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి శివుడి కృపకు పాత్రులయ్యారు.



## జిల్లాలో మొదటి స్థానంలో ఎర్గట్ల మండల సమైక్య



**మోర్తాడ్ నవంబర్ 10(ప్రజా జ్యోతి)** నిజామాబాద్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఐకెపి (సెర్ప్) సంస్థ పరిధిలో జిల్లాలోనే ఎరుగట్ల మండల మహిళా సమాఖ్య మొదటి స్థానంలో అదేవిధంగా మహిళలకు చిరు వ్యాపారాల ద్వారా ఉపాధి కల్పించే కార్యక్రమం ఎంటర్ప్రైజెస్ ల ఏర్పాటులోనూ 100% లక్ష్యాన్ని పూర్తిచేసిందని ఏపీఎం గుంట గంగాధర్ అన్నారు. సోమవారం ఐకెపి ఇబ్బందితో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఏపిఎంకుంట గంగాధర్ మాట్లాడుతూ బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీ ఎంటర్ప్రైజెస్ ఏర్పాట్లు జిల్లాలో మొదటి స్థానం లభించిందని అన్నారు. ఒకవైపు ఐకెపి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న తాను సీసీలు వివోఏ లతో కలిసి లక్షసాధనకు కృషి చేస్తూ తన మండలాన్ని అగ్రస్థానంలో నిల్పడం అనవాయతీగా పెట్టుకోవడం జరిగిందని పనిచేసిన మండలంలో కూడా రాష్ట్రస్థాయిలోనే నంబర్ వనగా నిలిపి మంత్రి సీతక్క ప్రిన్సిపల్ సెక్రటరీ సెర్ప్ సీఈవోల మీదిగా రాష్ట్రస్థాయి అవార్డు తీసుకున్నట్టు అన్నారు. ప్రస్తుతం జిల్లాకలెక్టర్ డిఆర్డిఏ పిడి ఏపీడి జిల్లా డిపిఎంల మార్గదర్శకత్వంలో తమకు నిర్దేశించిన 2025-26 ఆర్థిక సంవత్సరపు బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీ రు.19.75 కోట్ల లక్ష్యానికి గాను రు.19.84కోట్లు ఇదివరకే పంపిణీ చేసి వంద శాతం పూర్తి చేసినట్లు తెలిపారు.అలాగే ఎంటర్ప్రైజెస్ కింద చిరు వ్యాపారాల ఏర్పాటు లక్ష్యాన్ని పూర్తి చేశామని అదేవిధంగా నూతన సంఘాల ఏర్పాటు లక్ష్యాన్ని సైతం పూర్తి చేశామని ఈ మూడు విభాగాల్లో ప్రస్తుతానికి పూర్తి చేసిన ఏకైక మండలముగా ఏర్గట్ల నిలిచిందని వెల్లడించారు. స్త్రీనిధి లక్ష్యాన్ని సైతం వంద శాతం పూర్తి చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో డిపిఎం కిరణ్ కుమార్ సిసి రవికుమార్ అకౌంటేంట్ సుప్రియ వివోఏలు అటెండర్ జాహీదా పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలులో
## కడతా పేరుతో రైతుల్ని నిండా ముంచుతున్న రైస్ మిల్లర్స్

- అఖిలభారత ఐక్యరైతు సంఘం(ఏఐయుకేఎస్) జిల్లా బృందం క్షేత్రస్థాయి పరిశీలనలో వెల్లడి
- లారిలో ఉన్న ధాన్యాన్ని 4,5 రోజులుగా అన్ లోడింగ్ చేయని రైస్ మిల్లర్లు
- కొనుగోలు కేంద్రాల్లో 3కిలోల కడ్తా, రైస్ మిల్లుల్లో 3,4 కిలోల కడ్తా రైతులకు సఠగోపం
- వరి ధాన్యం కొనుగోలులో కడతా పేరుతో రైతుల్ని నిండా ముంచుతున్న రైస్ మిల్లర్స్
- అఖిలభారత ఐక్యరైతు సంఘం(ఏఐయుకేఎస్) జిల్లా బృందం క్షేత్రస్థాయి పరిశీలనలో వెల్లడి
- ధాన్యాన్ని 4,5 రోజులుగా అన్ లోడింగ్ చేయని రైస్ మిల్లర్లు.



**నిజామాబాద్ రూరల్: నవంబర్, 10 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ లోని కాలూరు రోడ్ లో గల పలు రైస్ మిల్లులను అఖిలభారత ఐక్యరైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా బృందం సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. చాలా రైస్ మిల్లుల ముందు ధాన్యం బస్తాలు అన్ లోడ్ చేయకుండా ఉన్నాయి. కొన్నిలారీలు దొడ్డు రకం 4,5 రోజులుగా అన్ లోడింగ్ చేయకుండా ఉంచడం కనిపించింది. సన్నం రకాలను మాత్రమే అన్ లోడింగ్ చేయడం, దొడ్డు రకాలు అన్ లోడింగ్ చేయడం కనిపించింది. ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం(ఏఐయుకెఎస్) రాష్ట్ర అధ్యక్షులు వి. ప్రభాకర్ మాట్లాడుతు ఖరీఫ్ సీజన్ లో వరి ధాన్యం కొనుగోలులో నాలుగు కిలోల వరి ధాన్యాన్ని, అన్లోడింగ్ చేసే సమయంలో మూడు కిలోల ధాన్యాన్ని కడ్తా పేరుతో తీసుకొని రైతులను నిండా ముంచుతున్నారన్నారు. రోజుల తరబడి రైస్ మిల్లర్స్ అన్లోడ్ చేయకుండా లారీలను ఆపడం వల్ల రైతులు చాలా తీవ్రంగా నష్టపోతున్నారు అన్నారు. దొడ్డురకం వరి ధాన్యం కొనుగోలులో తీవ్ర జాప్యం చేయడం వల్ల రైతులకు నష్టం కలుగుతుంది అన్నారు. లారీలు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాలకు రాకపోవడం వల్ల ధాన్యం గ్రామాల్లో ఎక్కడికక్కడ ఉన్నాయి అన్నారు. తక్షణమే అన్నిరకాల వరి ధాన్యం ను రైస్ మిల్లర్లు కొనుగోలు చేసి అన్ లోడింగ్ చేసేలాగా, కడ్తా పేరుతో ధాన్యం తీసుకోకుండా చర్యలు తీసుకోవాలి అని ఆయన డిమాండ్ చేశారు. జేసీ దృష్టికి ధాన్యం కొనుగోలు సమస్యలు కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న సమస్యలను జేసీకి వినతిపత్రం సమర్పించి సమస్యలను దృష్టికి తెచ్చి అఖిలభారత ఐక్యరైతు సంఘం(ఏఐయుకేఎస్) జిల్లా బృందం తీసుకెళ్లి చర్చించారు ఈ సందర్భంగా ఆయన సానుకూలంగా చర్చించి పరిష్కారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్యరైతు సంఘం(ఏఐయుకేఎస్) జిల్లా బృందం లో సంఘం రాష్ట్ర కార్యదర్శి బి. దేవారం, జిల్లా అధ్యక్షులు ఎస్. సురేష్, ప్రధానకార్యదర్శి బి. బాబన్న, కార్యదర్శులు ఆర్. దామోదర్, బి. కిషన్, కోశాధికారి ఎం. లింబాద్రి, నాయకులు ఏ. లింబాద్రి, ఎన్. నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 80 దరఖాస్తులు

- ప్రజావాణిలో వస్తున్న అర్జీలకు అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలి
- జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 10. (ప్రజాజ్యోతి)** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం లో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్లు విక్టర్, మదన్ మోహన్ , డిప్యూటి కలెక్టర్ రవితేజ, ఆర్డీఓ లు కామారెడ్డి వీణ,ఎల్లారెడ్డి పార్థసారథి రెడ్డి లతో కలిసి అర్జీలను స్వీకరించారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజలు తమ వినతులు, ఫిర్యాదులు అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అర్జీదారుల సమస్యలను ఓపిగ్గా వింటూ సంబంధిత ఆయా శాఖ జిల్లా ఆధికారులకు అర్జీలను ఇస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సమర్పించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, పరిధిలో పరిష్కరించగలిగిన వాటిని వెంటనే పరిష్కరించాలని, పరిధికి సంబంధించినవి కాని అంశాల పై దరఖాస్తుదారులకు సరైన సూచనలు అందించాలని తెలిపారు.అలాగే ప్రజావాణి పెండింగ్ లో ఉన్న ఆయా జిల్లా అధికారులు త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజావాణి లో మొత్తం 80 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తెలిపారు.ప్రజావాణి లో ఆయా జిల్లా అధికారులు, రెవెన్యు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ సోలార్‌కి బిక్కనూరు ఎంపిక



**భిక్కనూరు నవంబర్ 10 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లాలో మోడల్ సోలార్ గ్రామంగా భిక్కనూర్ గ్రామపంచాయతీ ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా సోలార్ విద్యుత్ కి అనుకూలంగా ఉన్న ప్రభుత్వ భవనాలని ఎంపిక చేయడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని టిఎస్ ఆర్ఈడిసివో సంస్థ వారు వచ్చి స్థల పరిశీలన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## పశువులకు టీకాలు వేయించాలి



**మోర్తాడ్ నవంబర్ 10(ప్రజా జ్యోతి)** పశువైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని డోన్పాల్ గ్రామంలో సోమవారం ఉచిత గాలికుంటూ నివారణ టీకాలను మండల పశువైద్యాధికారి డాక్టర్ గౌతమ్ రాజ్ వేశారు. ఇందులో భాగంగా 142 పశువులకు (ఆవులు మరియు గేదెలు) ఉచిత గాలికుంటు టీకాలను వేశారు. పాడి రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీనివాస్ గౌడ్ ముత్యాలరమేష్ గోదూర్ శేఖర్ కెదేవన్న గంగుల సతీష్ పశుసంవర్ధక శాఖ సిబ్బంది తెసిమ్ ల్యా ప్రభాకర్ ప్రభాస్ పాల్గొన్నారు.

## వివాహ విందుకు హాజరైన నాయకులు



**భిక్కనూరు నవంబర్ 10 (ప్రజాజ్యోతి)** ప్రముఖ వ్యాపారవేత్త తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి తనయుని వివాహ విందుకు హాజరైన జిల్లా సహకార కోపరేటివ్ డైరెక్టర్ కిష్టా గౌడ్, చైర్మన్ సూరం కిష్టయ్య డైరెక్టర్ కృష్ణ గౌడ్, మాజీ సర్పంచ్ బైండ్ల భూపతి, పెద్ద మల్లారెడ్డి సొసైటీ మాజీ చైర్మన్ రాజా గౌడ్, మాజీ చైర్మన్ సూరం కిష్టయ్య తదితరులు వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## మార్క్ ఫెడ్ డీఎంగా శశిధర్ రెడ్డి



**కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 10. (ప్రజాజ్యోతి)** వ్యవసాయ శాఖలో ఏడిఏగా పనిచేస్తూ డిప్యూటేశన్ పై కామారెడ్డి జిల్లాలో డిఎం మార్క్‌ఫెడ్‌గా శశిధర్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌ను మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్క ను అందించారు.

## అందెశ్రీ మరణం సాహితీ లోకానికి అపార నష్టం

– టీపీటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తిరుపతిరెడ్డి

**సిద్ధిపేట రూరల్ , నవంబర్ 10, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర సాధనలో అపూర్వమైన పేరు సంపాదించిన జయ జయహే తెలంగాణ గేయ రచయిత, ప్రజాకవి అందెశ్రీమరణం తెలంగాణ సాహితీ ప్రపంచానికి తీరని లోటుగా నిలిచిందని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్ ఫెడరేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి. తిరుపతిరెడ్డి తెలిపారు. అందెశ్రీ మరణవార్త ఎంతో వ్యథగావేసిందని పేర్కొంటూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. 1998లో ఏపిటిఎఫ్ ఆధ్వర్యంలో నంగునూరు మండలంలోని పాలమాకుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విద్యా సదస్సులో కొమ్మ చెక్కితే బొమ్మరా, కొలిచి మొక్కితే అమ్మరా అనే గీతాన్ని అందెశ్రీ మొదటిసారిగా గానం చేసిన సందర్భాన్ని ఆయన గుర్తుచేశారు. సిద్దిపేట, దుబ్బాకతో పాటు అనేక మండలాల్లో నిర్వహించిన విద్యా సదస్సుల్లో తెలంగాణ ఉద్యమానికి ఊపిరినిచ్చిన కవిగా అందెశ్రీ నిలిచారని తెలిపారు. ఉద్యమాన్ని జ్వలింపజేసిన ప్రజాకవి మరణం తీవ్ర విషాదకరం అని పేర్కొన్నారు. తన సాహిత్యాన్ని సమాజానికి అంకితం చేసిన గొప్ప వ్యక్తిత్వం కోల్పోవడం తెలంగాణ సమాజానికి కూడా పెద్ద నష్టమేనని వ్యాఖ్యానించారు. అందెశ్రీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి కట్టుబడి ఉంటామని జి. తిరుపతిరెడ్డి తెలిపారు.

## 17 న మల్లుపల్లిలో అమరుల స్మారక స్థూప నిర్మాణ కార్యక్రమం

– అమరవీరుల స్మారక కమిటీ జిల్లా కన్వీనర్ శివరాజు, కో కన్వీనర్ మేకల రాములు



**సిద్దిపేట అర్బన్ నవంబర్ 10(ప్రజాజ్యోతి)** ఉమ్మడి మెదక్ జిల్లా అమరుల స్మారక కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 17న మిరుదొడ్డి మండలం మల్లుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించబడుతున్న అమరుల స్మారక స్థూపం నిర్మాణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అమరవీరుల స్మారక కమిటీ జిల్లా కన్వీనర్ శివరాజు, కో కన్వీనర్ మేకల రాములు అన్నారు . సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ అమరవీరుల స్థూపం నిర్మాణ కార్యక్రమంలో ప్రజలు, ప్రజాస్వామికవాదులు, విద్యార్థి సంఘాలు, ఉద్యమకారులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. నాలుగు దశాబ్దాలుగా ప్రజా సమస్యలపై పోరాడి ప్రాణాలు అర్పించిన కామ్రేడ్ సంజీవ్, జాన్సన్, అప్సర్, కనకయ్య లాంటి అమరుల త్యాగాలను నేటి తరం ఎలిగెత్తి చాటాలని, బీడీ కార్మికులు, రైతులు, విద్యార్థులు, మహిళలు, సారా వ్యతిరేక ఉద్యమాలు, సబ్బండ వర్గాల హక్కుల కోసం వీరు చేసిన పోరాటాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయన్నారు. ఈ అమరుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి సామాజిక బాధ్యత" అని తెలిపారు. ప్రస్తుత కాలంలో ప్రజల కష్టాలు, పేదరికం, దోపిడీ, అణచివేత పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజా ఉద్యమాలకు ప్రేరణగా నిలిచిన వీరి త్యాగాలను స్మరించుకుంటూ స్మారక స్థూప నిర్మాణ ప్రారంభోత్సవంలో పాల్గొని నివాళులు అర్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ తిరుపతి రెడ్డి, షాదుల్లా, శారద, పృథ్వీరాజ్, అజయ్ కుమార్, ఎల్లం, సాయికుమార్, యాదగిరి తదితర ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు



**కోహెడ, నవంబర్ 05 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత, ప్రముఖ కవి, గాయకుడు అందె శ్రీ అకాల మరణం తెలంగాణ సాహిత్య రంగానికి తీరని లోటు అని ప్రముఖ కవి, సిద్ధప్ప వరకవి కుమారుడు అనంతవరం మాణిక్యలింగం సంతాపం వ్యక్తం చేశారు. అనంతవరం మాణిక్యలింగం మాట్లాడుతూ.. అందెశ్రీ పలు సందర్భాల్లో గుండారెడ్డిపల్లి లోని సిద్ధప్ప ఆశ్రమాన్ని సందర్శించి, సిద్ధప్ప గారితో తనకున్న ఆత్మీయ అనుబంధాన్ని వివరించారు. నిరక్షరాస్యుడైన అందెశ్రీ చిన్ననాటి భజన మండళ్లలో నేర్చుకున్న సిద్ధప్ప గారి పద్యాలను కంఠస్థం చేసేవారు. పశువుల కాపరిగా ఉన్నప్పుడు పద్యాలను వల్లె వేస్తూ, అక్షరాలను లెక్కించి అశువుగా పద్యాలను రాసిన వ్యక్తి ఆయన. తన సాహిత్యానికి సిద్ధప్ప గారే ప్రథమ ప్రేరణ అని అనేక పత్రికల్లో, ఛానళ్లలో వెల్లడించారు, అని అన్నారు. అందెశ్రీ లాంటి కవులు అరుదు. ఆయన మరణం వ్యక్తిగతంగా నాకు తీవ్ర బాధ కలిగించింది,అని మాణిక్యలింగం విచారం వ్యక్తం చేశారు.

## బీసీ ఆక్రోశ సభను విజయవంతం చేయండి

– ఆక్రోశ సభ కరపత్ర ఆవిష్కరణ



**సిద్దిపేట అర్బన్ నవంబర్ 10 (ప్రజాజ్యోతి)** నవంబర్ 15వ తేదీన కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే బీసీ ఆక్రోశ సభ ను విజయవంతం చేయాలని 42% బీసీ రిజర్వేషన్ల సాధన సమితి, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీల నాయకులు అన్నారు. సోమవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే బీసీ ఆక్రోశ సభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించి భారత రాజ్యాంగంలో తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చే ప్రక్రియలో నిజాయితీ లేకుండా తప్పుడు జీవో ల ద్వారా బీసీ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా, బీసీ రిజర్వేషన్ల బిల్లును భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో పెట్టం అని నిర్లక్ష్యంగా ప్రకటించిన కేంద్ర బిజెపి ప్రభుత్వ వైఖరికి నిరసనగా, కాంగ్రెస్ బిజెపి పార్టీల మాయా క్రీడలను చూస్తూ మౌనంగా ఉండి బీసీలను నిర్లక్ష్యం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా నవంబర్ 15వ తేదీన కామారెడ్డి జిల్లా కేంద్రంలో రెండున్నర కోట్ల మంది బీసీ ప్రజల ఆక్రోష సభని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ దేశంలో అత్యధిక జనాభా కలిగిన బీసీల సమస్య ఈ దేశ ప్రధాన సమస్య అనే నిజం తెలిసి కూడా అగ్ర కుల పాలక వర్గాలు ఆ విషయాన్ని పట్టించుకోకుండా బీసీలను నిరంతరం మభ్యపెడుతూ, మాయ చేస్తూ తమ ఓట్ల రాజకీయ పబ్బం గడుపుకుంటున్న బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల దుర్మార్గాలకు చరమగీతం కామారెడ్డి వేదికగా ఆరంభం కానుందని అన్నారు. ఈ ఆక్రోశ సభ కి జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ కుల సంఘాల నాయకులు, మేధావులు, విద్యావంతులు అధిక సంఖ్యలో తరలి వచ్చి సభని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బోయిని సదన్ మహారాజ్, భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర నాయకులు చక్రధర్ గౌడ్, బీసీ నాయకులు శివ గౌడ్, %దీజ,ాజ, ఞా-జీూజ% నాయకులు రవిబాబు, డి బి రాజు, ప్రసన్న, చందు, %ఙాఖ% జిల్లా కన్వీనర్ యాదగిరి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

– జిల్లా కలెక్టర్ హైమావతి





**సిద్దిపేట, నవంబర్ 10 (ప్రజాజ్యోతి):** జిల్లాలో ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ హైమావతి, జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ లతో కలిసి ప్రజల వినతులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ప్రజావాణి కార్యక్రమానికి ఆశతో వస్తున్నారు. వారు ఇచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత ఉన్న వారికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. ప్రజల సమస్యలు వాయిదా లేకుండా పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని ఆమె సూచించారు. జిల్లాలో మొత్తం 200 దరఖాస్తులు ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించబడినట్లు కలెక్టర్ తెలిపారు. వీటిలో భూమి వివాదాలు, పెన్షన్లు, హౌసింగ్, విద్యుత్ మరియు ఆదాయ ధృవపత్రాలకు సంబంధించిన వినతులు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా అధికారులతో పాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ప్రముఖ కవి అందెశ్రీ మరణం సాహితీ లోకానికి తీరని లోటు

– శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించిన కవి గాయకులు పిన్నింటి రత్నం



**కొమురవెల్లి నవంబర్ 10 (ప్రజా జ్యోతి):** ప్రజా వాగ్గేయకారులు, లోక కవి, తెలంగాణ రాష్ట్ర గీత రచయిత డాక్టర్ అందెశ్రీ మరణం సాహితీ లోకానికీ, తెలంగాణ ప్రజలకూ తీరని లోటని తెలంగాణ సాంస్కృతిక సారథి, కవి గాయకులు పిన్నింటి రత్నం ఆవేదన వ్యక్తం చేశారు. కొమురవెల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన శ్రద్ధాంజలి కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రత్నం మాట్లాడుతూ అందెశ్రీ మారుమూల రేబర్తి గ్రామంలో మట్టి బిడ్డగా పుట్టి, కూలీ పనులు చేస్తూ, పశువుల కాపరిగా జీవితం ప్రారంభించారు. తన జీవిత అనుభవాలను, ప్రజా బాధలను పద్యంలో మలచి తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచారు. అందెశ్రీ రచించిన మన గీతం జయకేతనం ఎగరాలి, మాయమైపోతున్నడమ్మ మనిషన్నవాడు, పల్లె నీకు వందనాలమ్మ మముగన్నా తల్లి, చూడ చక్కని తల్లి చుక్కల్లో జాబిల్లి వంటి గీతాలు ప్రజల హృదయాలలో నిలిచిపోయాయని ఆయన గుర్తుచేశారు. తన కలం ద్వారా తెలంగాణ మలిదశ ఉద్యమానికి నాంది పలికిన అందెశ్రీ రచించిన జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం పాట రాష్ట్ర గీతంగా మారి తెలంగాణ గర్వకారణమైందని పేర్కొన్నారు. "నేటి కవులు, కళాకారులకు అందెశ్రీ మార్గదర్శకుడు. ఆయన రచనలు సాహితీ ప్రపంచానికి శాశ్వత సంపదగా నిలిచిపోతాయి," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక కార్యకర్త మంకాల సతీష్, బావండ్లపల్లి చంద్రం, చంద్ర శ్రీకాంత్, ముత్యం పర్శరాములు, ఓరుగంటి బాబు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అందెశ్రీ మరణం తీరని లోటు

– అందెశ్రీకి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించిన నాయకులు



**నంగునూర్, నవంబర్ 10(ప్రజా జ్యోతి):-** తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత డాక్టర్ అందెశ్రీ మరణం తీరని లోటని దళిత నాయకులు ఎనగందుల యాదగిరి, అల్లీబిల్లి నర్సింగరావు, ఆరెపల్లి రాజయ్య, శ్రీరాముల వెంకటేశ్, కొంకటి తిరుపతి, దేవులపల్లి నర్సింగరావు, దేవులపల్లి రాజమౌళి, గణపురం ఎల్లం, కోడూరు శ్రీనివాస్, దేవులపల్లి యాదగిరి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన డాక్టర్ అందెశ్రీ ప్రశ్నించే గోతులకు స్ఫూర్తి నింపారని చెప్పారు. మండల కేంద్రమైన నంగునూర్ లో సోమవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సర్కిల్ వద్ద అందెశ్రీ చిత్రపటానికి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.

## జహీరాబాద్ ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుక జాగో తెలంగాణ

– కొద్దికొద్దిగా ప్రజా సమస్యలపై స్పందిస్తున్న జహీరాబాద్ పురపాలక సంఘం ప్రత్యేక పాలన అధికారి కమిషనర్






**జహీరాబాద్, నవంబర్ 10( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణంలో పారిశుధ్యం పై ప్రశ్నించిన జాగో తెలంగాణ స్పందించి జహీరాబాద్ పట్టణంలోని శివాలయం వద్ద ఉన్న ఊరికి కాలువలు కొద్ది కొద్దిగా శుభ్రం చేస్తున్న జహీరాబాద్ పురపాలక సంఘం ప్రత్యేక పాలనాధికారి,కమిషనర్ హర్షంవ్యక్తం చేస్తున్న ప్రజలు వాస్తవానికి పూర్తిగా కూరుకు పోయిన మురికి కాలువలను జెసిబి సహాయంతో మురికి కాలువలో నుండి మురికిని తీసి వేస్తున్నారు. మురికి కాలువలపై పటిష్టమైన పైకప్పులు ఉండడంతో కొద్దిపాటి ఇబ్బంది ఉన్నప్పటికిని వాటిలలో టనులకొద్ది చెత్త పేరుకుపోయింది 10 ఫీట్ల దూరంలో రెండు ట్రాక్టర్లు నిండేలా చెత్త పెరిగిపోయింది ఇలాంటి పరిస్థితులలో జెసిబి లతోని చెత్తను తొలగిస్తున్నారు. కానీ పురపాలక సంఘం అధికారులు సిబ్బంది కొద్దిపాటి నిర్లక్ష్యాన్ని వీడి మురికి కాలువల పైన ఆక్రమంగా పై కప్పులు వేయకుండా ప్రత్యేక శ్రద్ధ వహించి నట్లు అయితే ఈ రకంగా చెత్త పేరుకుపోదు మారుమూలల లో ఉన్న వీధులలో ఈ పరిస్థితి ఉంటే ప్రధాన రహదారిపై ఇంతకంటే ఘోరంగా పరిస్థితి తయారయింది. సాయం కాలం ప్రధాన రహదారిపై వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉంటుంది విపరీతమైన దోమలు దుర్వాసన వస్తూ ఉంటుంది ఏకంగా కొంత మంది దుకాణం యజమానులు మురికి కాలువలలో బోరు వేసుకున్నారు. ఆ బోర్ల నుండి మురికి బోర్లలోకి వెళ్ళినట్లయితే భూగర్భ జలాలు కూడా కాలుష్యానికి గురయ్యే ప్రమాదం ఉంది ఇలాంటి వాటిని గుర్తించి ఆ బోర్లను పూర్తిగా మూసివేయాలి లేకపోతే రానున్న రోజులలో జహీరాబాద్ పట్టణంలోని భూగర్భ జలాలు దేనికి పనికి రాకుండా పోతాయి దీని మూలంగా విపరీత మైన నీటి ఎద్దడి ఏర్పడుతుంది మేము ప్రశ్నించి తమ కార్యాలయం దృష్టిలోకి తీసుకు వచ్చిన విషయాలు వాస్తవాన్ని గమనించి పురపాలక సంఘం అధికారులు సిబ్బందితో చర్చలు జరిపి ప్రజలలో చైతన్యం తీసుకు రావాలి మురికి కాలువల పైన ఉండే పై కప్పులు ఏ ఒక్కరూ పారిశుధ్య సిబ్బంది వెళ్లి తీసిన తీయడానికి వచ్చేలా అనుకూలంగా ఉండాలి అప్పుడే మురికి కాలువలోని చెత్తను పూర్తిగా తొలగించగలం ప్రజలకు చక్కటి పరిశుద్ధాన్ని అందివ్వగలుగుతాము. లేకపోతే ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయి ఉంటుంది జహీరాబాద్ పట్టణంలో ఆనంద్ భవన్ హోటల్ వద్ద స్వయంగా జిల్లా ఆదినపు కలెక్టర్ వెళ్లి పరిస్థితిని చక్కబెట్టిన తిరిగి పూర్వపు స్వభావాన్ని సంతరించుకుంది. ప్రధాన రహదారిపై మురికి కాలువల పైనే టిఫిన్ సెంటర్లు కూరగాయల విక్రయం మొద లగు తినుబండరాల విక్రయాలు రకరకాల రిపేరింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి మిగిలిన చెత్తను మురికి కాలంలోకి తోసివేస్తున్నారు. ఇలాంటి చర్యలపై పురపాలక సంఘం సిబ్బంది దృష్టి పెట్టకపోవడం చాలా బాధా కరం ప్రత్యేకంగా ప్రధాన రహదారుల పైన వ్యాపారాలు నిర్వహిస్తున్న దుకాణములు చిరు వ్యాపారుల యజమానులతో సమావేశాలు నిర్వహించి కఠినంగా వ్యవహరిస్తే తప్ప ఇలాంటి చర్ల నుండి బయటికి రాలేము వాస్తవానికి చాలామంది వారి వద్ద మిగిలి పోయే చేతను దర్జాగా మురికి కాలువలలో తోసి వేయడంతో మురికి కాలువలు నిండు కుండలాగా తయారై తయారైపోయినాయి మా జాగో తెలంగాణ తమరు దృష్టికి తేవడం తో కొద్దిపాటి ఇబ్బందికి గురైన వాసవ పరిస్థితులు తమకు కంటికి అద్దం పట్టినట్టు కనబడుతూనే ఉన్నాయి. ఇకనైనా కఠినంగా వ్యవహరించండి పట్టణాన్ని కాపాడండి పట్టణ ప్రజల ఆయురారోగ్యాలను కూడా కాపాడండి వాగులు మురికి కాలువలు నాలాలపై ఎంతటి వారు కబ్జాలో ఉన్న ఉపేక్షించకండి. ఈ కార్యక్రమంలో జాగో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పి.రాములు నేత రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ ఇమ్రాన్ మాదినం శివప్రసాద్ ప్యార్ల దశరథ్ అరవింద్ బాలు చింకు సచిన్ సుప్పల పండరినాథ్ పాల్గొన్నారు.

## పాఠశాల సమగ్ర సమాచారం ఆన్లైన్లో పొందుపరచాలి

– మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు



**దౌల్తాబాద్, నవంబర్ 10:(ప్రజా జ్యోతి)** పాఠశాల సమగ్ర సమాచారం ఆన్లైన్ లోనే పొందపరచాలని మండల విద్యాధికారి గజ్జల కనకరాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు తగు సూచనలను తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలలో యూ డైస్ ప్లస్ ద్వారా పాఠశాల సమగ్ర సమాచారం ఆన్లైన్లో పొరపాట్లు లేకుండా పొందుపరచాలని సూచించారు. తరగతి గది సమయంలో పాఠశాలల్లో చరవాణి ని ఎవరు కూడా ఉపయోగించొద్దు అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులు తప్పకుండా గుర్తింపు హాజరు అప్డేట్ ఉండాలని సూచించారు. మధ్యాహ్న భోజన నిర్వహణ మెనూ ప్రకారం ఉండాలని ఆన్లైన్లో హాజరు నమోదు తప్పకుండా పొందుపరచాలని సూచించారు. ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ సంబంధించినటువంటి యాప్ ద్వారా విద్యార్థులకు ఐ ఎఫ్ పి ప్యానెల్ ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అఫ్జల్ హుస్సేన్, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు వెంకట్ లక్ష్మి, మండల వనరుల కేంద్రం సిబ్బంది పెంటయ్య, శేఖర్, మల్లేశం, సిఆర్పిలు రాజు, చంద్రమౌళి, కుమార్, నగేష్ పాల్గొన్నారు.



# జీర్ణ ప్రక్రియలో దంతాల పాత్ర కీలకమైనది



## శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సతీష్

**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 10 (ప్రజాజ్యోతి) :** మానవ దేహంలోని జీర్ణ వ్యవస్థలో దంతాలు ముఖ్య భూమిక పోషిస్తాయని,మనం తీసుకునే ఆహారపదార్థాలు నోటిలోకి చేరగానే దంతాల ద్వారా నమిలి జీర్ణాశయంలోకి పంపించడం జరుగుతుందని, దీంతో జీర్ణ వ్యవస్థ సక్రమంగా పనిచేసి మానవ దేహం ఆరోగ్యంగా ఉంటుందని, దంతాల పనితీరు సక్రమంగా లేకుంటే పలు అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సతీష్ అన్నారు.హయత్ నగర్ శ్రీ చైతన్య పాఠశాల సాయి నగర్ బ్రాంచ్‌లో సోమవారం ఫిట్ ఇండియా మూమెంట్‌లో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ క్యాపిటల్ విజయ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు దంత సంరక్షణ వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని,ప్రతి ఏటా విద్యార్థుల దంత సంరక్షణ కోసం దంత శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని సాయి నగర్ బ్రాంచ్ శ్రీ చైతన్య పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి అంజనీ దేవి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏజీఎం సతీష్ విద్యార్థులకు దంత సంరక్షణపై అవగాహన కల్పించారు.అనంతరం ఆర్ ఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నోటిలో ఉండే దంతాలు ఆరోగ్యంగా అందంగా ఉంటేనే మాటల ద్వారా మనం వ్యక్తం చేసే భావాలు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి అన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్



హైదరాబాద్ నిర్వాహకులు విజయ్ మాట్లాడుతూ దంతాల శుభ్రతపై విద్యార్థులు ఎందుకు శ్రద్ధ వహించాలో ఆయన వివరించారు. అనంతరం శ్రీ చైతన్య పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంజనీ దేవి మాట్లాడుతూ ముఖానికి చిరునవ్వు అందాన్ని తీసుకువస్తుందని,ఆ చిరునవ్వు శాశ్వతంగా ఉండాలంటే దంతాల పనితీరు బాగుండాలన్నారు.ప్రతిరోజు దంతాలను శుభ్రం చేసుకోవడం వాటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం ఒక దినచర్యగా పెట్టుకోవాలన్నారు.ఈ సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాల అధ్యాపక బృందానికి రక్త పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రఘువంశీ,డీన్ రఘుపతి,సి బ్యాచ్ సోమయ్య,ప్రైమరీ ఇన్చార్జ్ స్వరూపారాణి,ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ మాధవి,ఎం,ప్రమోద్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అందెశ్రీ భౌతికకాయానికి సీపీ సజ్జనర్ ఘన నివాళి





**సికింద్రాబాద్, నవంబర్ 10 (ప్రజాజ్యోతి) :** ప్రముఖ కవి, తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ భౌతికకాయానికి లాలాపేట జిహెచ్ఎంసి ఆచార్య జయశంకర్ గ్రౌండ్‌లో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హాజరైన హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, ఐపీఎస్ పుష్పాంజలి ఘటించి, అనంతరం అందెశ్రీ కుటుంబ సభ్యులను పరామర్శించారు. తెలంగాణ సాహిత్య, సాంస్కృతిక రంగాలకు అందెశ్రీ చేసిన కృషి మరిచిపోలేనిదని సీపీ సజ్జనర్ పేర్కొన్నారు. ఆయన అకాల మరణం రాష్ట్రానికి తీరని లోటు అని విచారం వ్యక్తం చేశారు.

# తెలంగాణ సాహితీ శిఖరం అందెశ్రీ మరణం తీరని లోటు

## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి



**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 10 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ సాహితీ శిఖరం ప్రజా కవి అందెశ్రీ మృతి తెలంగాణ ప్రజలకు, సాహితీ లోకానికి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు అన్నారు. లాలాపేటలోని అందెశ్రీ నివాసానికి సమీపంలోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఇండోర్ స్టేడియంలో కడసారి ప్రజల సందర్శనార్థం అందెశ్రీ భౌతికకాయాన్ని ఉంచారు. ఈ సందర్భంగా వారు అక్కడకు చేరుకొని అందెశ్రీ భౌతికకాయానికి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తన అక్షరాన్ని ఇంధనం గా మార్చి ప్రజల్లో నిత్య చైతన్యాన్ని జ్వలింపజేసిన గొప్ప యోధుడు అందెశ్రీ అన్నారు.నిత్యం పేదల పక్షాన గొంతుక వినిపించిన నిస్వార్థ తెలంగాణ మట్టి మనిషి అందెశ్రీ భౌతికంగా మన మధ్య లేకపోయినా తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతమైన జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం గేయంగా నిత్యం ప్రజల గుండెల్లో నిలిచి ఉంటారన్నారు.అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అందెశ్రీకి నివాళులు అర్పించిన వారిలో సిపిఐ నాయకులు శేఖర్ రెడ్డి,సిపిఐ పార్టీ అబ్దుల్లాపూర్ మెట్టు మండలం ప్రధాన కార్యదర్శి,మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరి సింగ్ నాయక్ ఉన్నారు.

# అందెశ్రీ అకాల మృతి తెలంగాణకు తీరని లోటు

## - జాగృతి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు బండారి మహేందర్ ముదిరాజు



**సికింద్రాబాద్, నవంబర్ 10 ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత, ప్రముఖ కవి అందెశ్రీ అకాల మరణం పట్ల జాగృతి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు బండారి మహేందర్ ముదిరాజు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. తెలంగాణ సాంస్కృతిక భావజాలాన్ని, ప్రజల యాసను, భాష యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానీయుడు అందెశ్రీ అని ఆయన అన్నారు. తెలంగాణ గళాన్ని పద్యంలో, పాటలో, నడిచే బతుకులో ప్రతిబింబింపజేసిన వ్యక్తి అందెశ్రీ అని మహేందర్ ముదిరాజు పేర్కొన్నారు. ఆయన రచనలు ఒక తరం మాత్రమే కాదు, భవిష్యత్ తరాలకు కూడా ప్రేరణగా నిలుస్తాయని చెప్పారు. అందెశ్రీ మరణం తెలంగాణ ప్రజలందరికీ తీరనిలోటుగా భావిస్తున్నామని, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ప్రజా కవి అందెశ్రీ మృతి పట్ల బిజెపి నేతల సంతాపం



**సికింద్రాబాద్ నవంబర్ 10 ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర గీత రచయిత ప్రజా కవి డా. అందెశ్రీ అకాల మృతి పట్ల బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్, మాజీ కార్పొరేటర్ పి. స్వరూప గౌడ్ గాఢ సంతాపం తెలిపారు. గతంలో ఆయనతో కలిసి దిగిన ఫోటో స్మరించుకుంటూ అందెశ్రీ జ్ఞాపకాల గుర్తు చేసుకున్నారు. "అందెశ్రీ కలం తెలంగాణ భాష, సంస్కృతికి జీవం పోసింది. 'జయ జయహే తెలంగాణ' గీతం ప్రజల గుండె చప్పుడు. ఆయన మరణం తీరనిలోటు" అని వారు పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# అందెశ్రీ మృతి పట్ల డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత గాఢ సంతాపం



**సికింద్రాబాద్, నవంబర్ 10 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయ హె తెలంగాణ' సృష్టికర్త, ప్రముఖ కవి అందెశ్రీ (64) గ మరణం రాష్ట్రాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ సందర్భంగా జీఎచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి , టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చేరవేసిన గొప్ప సాహితీవేత్తను కోల్పోవడం తీరని లోటు అని వారు పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ కాలంలో అందెశ్రీ తో కలిసి తార్నాక ప్రాంతంలో సాగిన పోరాటాల్ని స్మరించుకున్నారు. అందెశ్రీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# హైదరాబాద్ సిటీ పోలీస్ నార్త్ జోన్ సమీక్ష సమావేశం

## అవినీతి, నిర్లక్ష్యం, విధి విస్మరణపై జీరో టాలరెన్స్ విధానం

**సికింద్రాబాద్ నవంబర్ 10 (ప్రజాజ్యోతి) :** నార్త్ జోన్ పోలీస్ పరిధిలోని ఇంపీరియల్ గార్డెన్స్‌లో డీసీపీ నార్త్ జోన్ అధ్యక్షత్వంలో సమీక్ష సమావేశం జరిగింది. ఈ

సమావేశానికి అడిషనల్ డీసీపీ, గోపాలపురం, బేగంపేట్, తిరుమలగిరి డివిజన్ల ఏసీపీలు, మొత్తం జోన్‌కు చెందిన ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, ఏఎస్ఐలు, హెచ్‌సీ, పిసిలు, హోం గార్డులు సహా సుమారు 750 మంది సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ, తెలంగాణ రాష్ట్ర పోలీస్ డీజీపీ శివధర్ రెడ్డి, ఐపీఎస్, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, ఐపీఎస్ అందించిన మార్గదర్శకాలను పునరుద్ఘాటిం చారు. ప్రజలలో పోలీసులపై నమ్మకం పెంపొందించేందుకు కని పించే విధంగా, బాధ్యతాయుతంగా, సమర్థంగా సేవలు అందిం చాలని సూచించారు. అలాగే రాబోయే పండుగలు, సమావేశాలు, ప్రజా కార్యక్రమాల సమయంలో చట్టవ్యవస్థను కట్టుదిట్టంగా నిర్వహించాలి, రాత్రి పహారా, నేర నియంత్రణ చర్యలను మరింతగా బలోపేతం చేయాలని ఆదేశించారు. మహిళల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, డ్రగ్స్‌పై కఠిన చర్యల్లో ఎలాంటి రాజీ



ఉండకూడదని స్పష్టం చేశారు. సమావేశంలో కమిషనర్ ఇచ్చిన ఆదేశాలను మరోసారి గుర్తు చేస్తూ, అవినీతి, నిర్లక్ష్యం, విధి విస్మరణపై జీరో టాలరెన్స్ విధానం అమలులో ఉంటుందని, ఏటువంటి చర్యల్లో పాల్గొన్న ఎవరైనా ఉద్యోగిపై కఠిన చర్యలు తప్పవని డీసీపీ హెచ్చరించారు. ప్రజలతో సన్నిహిత సంబంధాలు నెలకొల్పేలా కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలను విస్తరించాలని, వాడల బస్తీల సంఘాలు, యువత, వ్యాపారవేత్తలతో పరస్పర



సమావేశాలు నిర్వహించాలని సూచించారు. అదే విధంగా సిబ్బంది సంక్షేమం, ఒత్తిడి నియంత్రణ, శారీరక ఫిట్‌నెస్‌పై కూడా చర్చ జరిగింది. ప్రతి పోలీస్ తన విధుల్లో క్రమశిక్షణ, నిజాయితీ, వృత్తి నైతికతను పాటించాలని డీసీపీ తెలిపారు. నగరంలో శాంతి, భద్రత కాపాడడంలో నార్త్ జోన్ పోలీసులు చూపుతున్న కృషిని డీసీపీ అభినందిస్తూ, ఇదే ఉత్సాహం, కట్టుబాటు, ప్రజాభిముఖతతో కొనసాగాలని పిలుపునిచ్చారు.

# రాఘవేంద్ర కాలనీలో భారీగా అక్రమ నిర్మాణాలు

## - చర్యలకు దూరంగా ఉంటున్న టౌన్ ప్లానింగ్ అధికారులు - ముడుపులే ధ్యేయంగా పనిచేస్తున్న అధికారులు

**శేరిలింగంపల్లి, నవంబర్ 10 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ కొండాపూర్ డివిజన్ పరిధిలోనీ రాఘవేంద్ర కాలనీ, రాజరాజేశ్వరి కాలనీలో భారీగా అక్రమ నిర్మాణలు నిర్మిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న తీరుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. శేరిలింగంపల్లి సర్కిల్ 20 లో ఎక్కడ చూసిన అక్రమ నిర్మాణాలే కనిపిస్తాయి. జోనల్ కార్యాలయము మొదలుకొని డిఎల్ఎఫ్, జెవి కాలనీ, గచ్చిబౌలి, రాయదుర్గ, కాజాగూడ,, పత్రికానగర్, తదితర ప్రాంతాల్లో సర్కిల్ 20 మొత్తం ఎటు చూసినా అక్రమ నిర్మాణాలే దర్శనమిస్తాయి.కానీ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారుల కు మాత్రం ఈ అక్రమ నిర్మాణాలు కనపడతలేవా అని స్థానిక ప్రజలు అడుగుతున్నారు. ప్రజావాణిలో కుప్పలకొద్దీ అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వచ్చిన పత్రికలలో వార్తలు వచ్చిన వాట్సాప్ లలో పెట్టిన తుదకు స్వయంగా వచ్చి ఫిర్యాదు చేసినా కూడా జిహెచ్ఎంసి అధికారులకు చీమకుట్టినట్లయినా లేదు. జిహెచ్ఎంసి అధికారులు ఏమైనా ప్రమాదం జరుగుతే హడావుడి చేస్తారు కానీ ముందస్తు చర్యలు మాత్రం తీసుకోరు అని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.ఏసీపి వెంకటరమణ కు అక్రమ నిర్మాణాలు కనబడుట లేవా? ఏసీపి కి పలుమార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదని ఫిర్యాదుదారులు తెలిపారు. బిల్డింగ్ పర్మిషన్ ఒక విధంగా నిర్మాణం ఒక విధంగా ఉంటున్నా కూడా అక్రమ నిర్మాణాన్ని పర్యవేక్షించకుండా తమకు వచ్చేది వస్తే చాలని అధికారులు సరిపెట్టుకుంటున్నారని ప్రజలు అంటున్నారు.ఏదైనా ప్రమాదం జరిగితే అగ్నిమాపక సిబ్బంది వెళ్లే పరిస్థితి లేకుండా



అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్న రెండు మూడు అంతస్తుల పరిమిషను తీసుకొని ఐదు ఆరు అంతస్తులు నిర్మిస్తున్న కూడా అధికారులు ఏమి చేయలేకపోతున్నారని స్థానిక ప్రజలు అంటున్నారు. ఎలాంటి మౌలిక వసతులు కల్పించకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే భావితరాల వారు చాలా ఇబ్బంది పడవలసి వస్తుందని సామాజికవేత్తలు అంటున్నారు. కొంతమంది రాజకీయ నాయకులు, మధ్యవర్తులు ఈ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని అంటున్నారు. అంతా మేమే చూసుకుంటాం మీరు నిర్మించండి అంటున్నారు. ఈ అక్రమ నిర్మాణాల వల్ల ప్రజలకి కాదు జిహెచ్ఎంసి ప్రభుత్వ ఆదాయానికి కూడా భారీగా గండి పడుతుందని జగమెరిగిన సత్యం. ఇప్పటికైనా పై స్థాయి అధికారులు పట్టించుకోని క్రింది స్థాయి అధికారులతో కలిసి అక్రమ నిర్మాణాలను పర్యవేక్షించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 10 (ప్రజాజ్యోతి) :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 65 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్‌లు లింగ్యా నాయక్, సుదీర్, డి ఆర్ ఓ మంగ్లీ లాల్, ఆర్‌డిఓ వాసు చంద్ర లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. పెన్షన్, వ్యవసాయం, గృహనిర్మాణ శాఖ, భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులు వచ్చాయని, అట్టి ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచ కుండా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మూమినిపేట సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

## - ప్రిన్సిపాల్ సిహెచ్. ఉషా కిరణ్





**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 10(ప్రజా జ్యోతి) :** సాంఘిక సంక్షేమ గురుకల పాఠశాల, కళాశాల బాలికలు మోమిన్ పేట్ బూరుగుపల్లి (పాత కలెక్టరేట్ ఆఫీస్) వికారాబాద్ జిల్లాలో తెలుగు, జంతు శాస్త్రం, రసాయన శాస్త్రంతో పాటు పిఈటి, సబ్జెక్టులలో జూనియర్ లెక్చరర్స్ పోస్టులు ఖాళీలు ఉనందువల్ల ఆసక్తి గల మహిళ అభ్యర్థుల నుండి ఆంగ్లంలో భోదించుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ ఉషాకిరణ్ తెలిపారు. జంతు శాస్త్రం, రసాయన శాస్త్రం బోధించుటకు ఎంఎస్సీ బీఈడీ, తెలుగుకు ఏంఎ, బిఇడి, పిఇటి కి బి. పేడ్ అరతలు కలిగి ఉండాలన్నారు. అందుకుగాను 13-11-2025 గురువారము నాడు ఇంటర్వ్యూ, డెమోస్ నిర్వహించబడునని, ఆసక్తి గల మహిళా అభర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మిగాతా సమాచారం కోసం ఫోన్ నెంబర్లను 6301013028, 798 1718918 సంప్రదించాలని ఆమె కోరారు.

# ఈవీఎం గోడౌన్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 10(ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ ప్రతీక్ జైన్ సోమవారము సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి, సీ.సీ టీ.వీలో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి.ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. రిజిస్టర్ల ను పరిశీలించి సంతకాలు చేశారు. కలెక్టర్‌తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్, తహసిల్దార్ లక్ష్మినారాయణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు నేమత్ హాలి, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# పోగొట్టుకున్న బంగారం,సెల్ ఫోన్ బాధితులకు అప్పగించిన హయత్ నగర్ పోలీసులు



**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 10 (ప్రజా జ్యోతి) :** బాధితులు పోగొట్టుకున్న బంగారం, సెల్ ఫోన్‌ను హయత్ నగర్ పోలీసులు తిరిగి వారికి అప్పగించి వారి కర్తవ్యాన్ని నిర్వర్తించారు. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సంతోష్ అందించిన వివరాల మేరకు అబ్దుల్లాపూర్ మెట్టు మండలం ఇనాంగూడాకు చెందిన వనం ప్రకాష్ గౌడ్ తన తల్లితో ఇంటి నుండి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు.హయత్ నగర్ చేరుకున్న తర్వాత తన తల్లి బ్యాగులో తులం బంగారం సెల్ ఫోన్ దాచి పెట్టుకుని తన వెంట తెచ్చుకున్న బ్యాగ్ ఎక్కడో పడిపోయిన విషయాన్ని వాళ్ళు గుర్తించారు.వెంటనే వారు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ కు చేరుకొని ఇన్స్పెక్టర్ నాగరాజుగౌడ్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సంతోష్‌లకు ఫిర్యాదు చేశారు.దీనిపై వెంటనే స్పందించిన వారు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి తమ సిబ్బందిని బ్యాగు ఉన్న చోటకు పంపించి బ్యాగును తీసుకున్నారు. పోగొట్టుకున్న బ్యాగును హయత్ నగర్ పోలీసులు తిరిగి బాధితులకు అప్పగించడంతో హయత్ నగర్ పోలీసుల చొరవకు హర్షం వ్యక్తం చేస్తూ పోలీసులను అభినందించారు.

# అందెశ్రీ మృతి తెలంగాణకు తీరని లోటు

## - పద్మారావు గౌడ్



**సికింద్రాబాద్, నవంబర్ 10, ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర గేయకర్త అందెశ్రీ మృతి పట్ల మాజీ మంత్రి కేటీర్, సికింద్రాబాద్ మాజీ డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సోమవారం లాలాపేట ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియంలో అందెశ్రీ భౌతిక కాయానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, ఎంపీ రవిచంద్ర తదితరులతో కలిసి పద్మారావు గౌడ్ నివాళులర్పించారు. అందెశ్రీతో తన వ్యక్తిగత అనుబంధాన్ని స్మరించుకున్న ఆయన, "అందెశ్రీ తెలంగాణ ప్రజల గొంతుక. ఆయన మరణం తెలంగాణా సంస్కృతికి, ప్రజల భావజాలానికి భారీ నష్టం" అని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# తెలంగాణలో శోకసంద్రం

## - అందెశ్రీ మృతి పట్ల తెలంగాణ రాజ్యాధికార పార్టీ సంతాపం



**సికింద్రాబాద్ నవంబర్ 10 ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర గీతం రచయిత, ప్రజాకవి అందె శ్రీ అకస్మాత్తు మృతి తెలంగాణ రాష్ట్రాన్ని శోకసముద్రంలో ముంచిందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రధాన కార్యదర్శి వేములవాడ మదన్ మోహన్ చారి తెలిపారు. తెలంగాణ ఉద్యమ హృదయస్పందనగా నిలిచిన "జయ జయ హే తెలంగాణ" రాష్ట్ర గీతం ద్వారా కోట్ల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహోన్నత వ్యక్తి అందె శ్రీ ఇక లేరనే వార్త తెలంగాణ ప్రజలను తట్టుకోలేని బాధలోకి నెట్టిందని అన్నారు. తెలంగాణ ప్రజల భావాలు, బతుకుబాట, ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి వినిపించిన గొంతుక అందె శ్రీ ని తెలంగాణ చరిత్ర శాశ్వతంగా స్మరిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అందె శ్రీ కుటుంబ సభ్యులకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అవసరమైనంత సహాయం కోసం పార్టీ ఎల్లప్పుడూ కుటుంబానికి అండగా ఉంటుందన్నారు.

# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

-ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

జగిత్యాల పట్టణం 40వ వార్డు పురాణిపేట లో జనరల్ ఫండ్ 5 లక్షలతో సీసీ రోడ్డు డ్రైనేజీ,స్లాబ్ నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యతతో పనులు చేయాలని అధికారులకు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్



కుమార్.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు శివ కేసరి బాబు, కుసరి అనిల్,ఏఈ శరన్, నాగేష్ లైశెట్టి వెంకన్న, ఫరూక్ మహేష్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి చేయట్లేదని తండ్రిని హతమార్చిన తనయుడు

మెట్‌పల్లి, నవంబర్ 10, ప్రజా జ్యోతి :
పట్టణంలోని దుబ్బవాడలో నివసించే ఎల్ల గంగ నరసయ్య ను తన కుమారుడు అన్వేష్ పెళ్లి చేయలేదని తండ్రిని హతమార్చిన ఘటన మెట్పల్లి లో చోటు చేసుకున్నదని పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి.కిరణ్ కుమార్ తెలిపినారు. ఉన్నత చదువులు చదివిన అన్వేష్ గత ఐదారు సంవత్సరాలుగా ఇంటి వద్ద ఖాళీగా ఉంటూ ఎలాంటి ఉపాధి లేకుండా గడుపుతున్నా నేపథ్యంలో, అన్వేష్ తండ్రి గంగ నరసయ్యను తనకు పెళ్లి చేయాలని, తన గురించి పట్టించుకోవాలని తరచూ వాదనలు చేస్తూ గొడవ పడుతుండేవాడని . తండ్రి చేసిన వివాహ ప్రయత్నాలు విఫలమవడంతో, అన్వేష్ అతనిపై కక్ష పెంచుకొని, ఆదివారం ఉదయం అన్వేష్ తన తండ్రితో మళ్లీ పెళ్లి విషయమై వాదనకు దిగాడు. ఆ సమయంలో, చంపాలనే ఉద్దేశంతో గంగ నరసయ్య తలపై కర్రతో విచక్షణారహితంగా కొట్టి . గాయాల వల్ల గంగ నరసయ్య ఇంట్లోనే రక్త గాయాలతో పడిపోయాడు. ఈ సంఘటన అనంతరం, నిందితుడు అన్వేష్ మెట్‌పల్లిలోనే ఉండే, తన చిన్న బావ ఆరముల్ల నరేష్‌కు ఫోన్ చేసి జరిగిన విషయాన్ని తెలిపాడు. వెంటనే మృతుడి చిన్నల్లుడు ఆరముల్ల నరేష్, అతని భార్య హారిక (మృతుడి చిన్న కుమార్తె) సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన గంగ నరసయ్యను మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుండి పరిస్థితి విషమించడంతో, మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ, మృతుడు ఎల్ల గంగ నరసయ్య సోమవారం ఉదయం మరణించాడు. ఈ సంఘటనపై మృతుడి చిన్న కుమార్తె ఆరముల్ల హారిక ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా మెట్‌పల్లి ఎస్.ఐ పి కిరణ్ కుమార్ కేసు నమోదు చేసి, అనంతరం సి ఐ అనిల్ కుమార్ దర్యాప్తు ప్రారంభించారు.

# అత్యవసర సమయంలో రక్తదానం చేసిన హిందూసేన - పాతబస్తీ యూత్ సభ్యుడు.

మెట్ పల్లి, నవంబర్ 10, ప్రజా జ్యోతి:
పట్టణంలోని ప్రయివేటు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మారు ప్రియాంక అను మహిళకు అత్యవసర చికిత్స (డెలివరీ) నిమిత్తం ఏ పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ రక్తదాతల అనుసంధాన కర్త ఎనుగందుల ఉదయ్ కుమార్ ని సంప్రదించగా హిందూసేన – పాతబస్తీ యూత్ సభ్యుడు, సామాజిక సేవకుడు, శాశ్వత రక్తదాత శ్రీ వెంకటసాయి టెంట్ హౌస్ & డెకరేషన్ నిర్వాహకుడు జిందం సాయికిరణ్ కి సమాచారం తెలుపగ సాయి



కిరణ్ వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది. అత్యవసర సమయంలో ఏ పాజిటివ్ అంటే ముందుగా గుర్తుకువచ్చేది సాయికిరణ్ గారు, ఇతడు ప్రతి 3 నెలలకు ఒకసారి రక్తదానం చేస్తూ తన స్నేహితులతో చెపిస్తు ఉంటాడు.
అత్యవసర సమయంలో రక్తదానం చేసిన జిందం సాయికిరణ్ ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్, యూత్ సభ్యులు, యువజన సంఘాల సభ్యులు, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

# స్వచ్ఛతా హీ సేవ లో ఎంపికైనా పురాతన కోనేరు పరిశుభ్రత లో పురపాలక సంఘం

సిబ్బందికి అభినందనలు తెలిపిన కమిషనర్ టి మోహన్

మెట్ పల్లి, నవంబర్ 10, ప్రజా జ్యోతి:
కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛతా హీ సేవలో భాగంగా సెప్టెంబర్ 17 నుంచి 16 రోజులపాటు దేశవ్యాప్తంగా నిర్వహించడం జరిగింది. స్వచ్ఛతా హీ సేవ లో కార్యక్రమంలో భాగంగా శ్రీ చెన్నకేశవ స్వామినాథ ఆలయం ప్రాంగణంలో ఉన్న అపరిశుభ్రంగా ఉన్న కోనేరును పారిశుద్ధ్య సిబ్బంది శుభ్రం చేసి కోనేరు లోపల చెత్తతో ఉన్న



ఫోటో మరియు శుభ్రం చేసిన తర్వాత ఫోటోను పురపాలక పరిపాలన కమిషనర్ డైరెక్టర్ కార్యాలయ సైట్ కు పంపడం జరిగింది అని మున్సిపల్ కమిషనర్ టి మోహన్ తెలిపినారు. సిడిఎంఏ అతి పురాతనమైన మెట్పల్లి కోనేరు వివరాలు తెలుపుతూ కేంద్ర ప్రభుత్వానికి పంపడం, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ నుండి మెట్పల్లిలోని అతి పురాతనమైన కోనేరు ఫోటోలను స్వచ్ఛతా హీ సేవ సైట్ లో ఉంచడం జరిగిందని తెలంగాణ రాష్ట్రం నుంచి మెట్పల్లి కోనేరు ఎంపికై పురపాలక సంఘం కు చోటు దక్కడం అభినందనీయమని కమిషనర్ తెలిపినారు. ఈ సందర్భంగా కమిషనర్ మోహన్ అతి పురాతనమైన కోనేరును శుభ్రం చేసి మెట్పల్లి బల్దియాకు అరుదైన జాతీయ గౌరవం దక్కినందున పురపాలిక సిబ్బందికి అభినందనలు తెలిపినారు.

# టీ ఎస్ జే యూ జగిత్యాల జిల్లా అధ్యక్షులు గా డా. పేట భాస్కర్ నియామకం

- రాష్ట్ర అధ్యక్షులు నారగోని పురుషోత్తం

జగిత్యాల టౌన్, నవంబర్ 10,ప్రజాజ్యోతి
తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన జగిత్యాల జిల్లా సమావేశంలో పాల్గొన్న టిఎస్జేయూ రాష్ట్ర అధ్యక్షులు నారగోని పురుషోత్తం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ సమక్షంలో జిల్లా ఇండియా కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ జగిత్యాల జిల్లా కమిటీ ఏర్పాటు చేయడం శుభ సూచకంగా భావిస్తూ జిల్లా నూతన అధ్యక్షులుగా డా. పేట భాస్కర్,ప్రధాన కార్యదర్శిగా జోరిగే శ్రీనివాస్ ను కార్యదర్శి తోకల అనిల్ కుమార్ లకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నామని వారి ఆదేశాలతో జిల్లాలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ బలోపేతం దిశగా అహర్నిశలు కష్టపడి సభ్యుల సహకారంతో యూనియన్ అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు. జిల్లా





నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జగిత్యాల పట్టణంలోని రాయల్ ఫంక్షన్ హాల్ లో సోమవారం జరిగిన జగిత్యాల జిల్లా నూతన కమిటీ ఏర్పాటు సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు నారగోని పురుషోత్తం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, రాష్ట్ర నాయకులు వెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కులపై నిరంతరం పనిచేసే నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఏకగ్రీవంగా ఎన్నుకొని నియమిస్తున్నట్లు ప్రకటించారు.
ప్రజలకు సమాచారం చేరవేసే విషయంలో చిన్న, పెద్ద అనే తారతమ్యం లేకుండా సంస్థ ఐడి కార్డు ఉన్న ప్రతి ఒక్కరు కూడా జర్నలిస్ట్ గానే పరిగణించాలన్నారు.
అనంతరం జిల్లా అధ్యక్షులు డా . పేట భాస్కర్, ప్రధాన కార్యదర్శి జోరిగే శ్రీనివాస్ లు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు నారగోని పురుషోత్తం,ప్రధాన కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా బోనగిరి మల్లారెడ్డి, దీకొండ మురళి, తనుగుల అజయ్, సహాయ కార్యదర్శులుగా గంగాధర్, కొయల్కర్ నరేష్, కోశాధికారిగా
దొమ్మటి శశాంక్,ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బొమ్మేన శ్రీహరి, ఈసీ మెంబర్లుగా జెంజూరు గంగాధర్, ఆవుల చంద్రశేఖర్ సభ్యులు ప్రభాకర్, రాజేష్, పవన్ కుమార్, మేడిపల్లి గంగాధర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అని రాష్ట్ర అధ్యక్షులు నారగోని పురుషోత్తం తెలిపారు.

# జగిత్యాలలో భూ వివాదం పై పారదర్శక విచారణ జరపాలి.

-ఆక్రమణ జరిగితే తక్షణమే ప్రభుత్వం స్వాదీనం చేసుకోవాలి.
-మున్సిపల్, రెవెన్యూ విభాగాలా నిర్లక్ష్యం వల్లనే ఈ దుస్థితి.
-జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్

జగిత్యాల టౌన్, నవంబర్ 10,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో వంద కోట్ల భూమి కబ్జా అయ్యిందని వస్తున్నా ఆరోపణలు, పత్రిక కథనలపై అధికార గణం తక్షనమే స్పందించి వివాదం పై పారదర్శక విచారణ జరిపించాలని జగిత్యాల విమర్శించారు. జగిత్యాల లోని 138సర్వే నెంబర్ లో ఉన్న భూమి విషయం చుస్తే తలా పాపం చేరో పిడికెడు అన్నట్టుగా ఉందని విమర్శించారు.ప్రజల ఆస్తి ప్రజలకే చెందాలనే కేసీఆర్ స్పూర్తి తో బీఅర్ఎస్ పక్షాన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. వాస్తవాలను బయటపెట్టాలన్నారు.విచారణలో భూ అక్రమాలు జరిగితే భూమిని స్వాదీనం చేసుకోవడంతో పాటుగా బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని వసంత ప్రభుత్వం కు విజ్ఞప్తి చేశారు. ఈ అంశం ఇక్కడితోనే ఆగదని, హై కమాండ్ ధ్రుష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి వారి





జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కి వెళ్లి అదనపు కలెక్టర్ లత కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వసంత మాట్లాడుతూ గత 70 ఏళ్ల నుండి సమస్య ఉన్న అధికారుల నిర్లక్ష్యం వల్ల వందల కోట్ల ఎకరాల భూమి ప్రభుత్వం నుండి వెళ్లి వ్యక్తుల చేతిలో బంధీ అయ్యిందని ఆనాడు అక్రమ నిర్మాణానికి అనుమతులు ఇచ్చింది ఎవరు? ఈ విషయం పై మున్సిపల్ అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారో సమాధానం చెప్పాలని వసంత డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆస్తిని నిబంధనలకు విరుద్ధంగా ధారాదత్తం చేయడంలో భాగం ఉన్న ప్రతి అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వ్యవహారం అంత కిభాల చుట్టే తిరుగు తుందని,కిభాల ప్రతిని ట్రాన్స్ లేట్ చేయించి సహకారంతో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ని కలిసి విజ్ఞప్తి చేస్తామని వసంత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్ బిఆర్ఎస్ నాయకులు శీలం ప్రవీణ్ నాచుపెల్లి రెడ్డి అనురాధ నక్క గంగాధర్ రిజ్వాన్ నీలి ప్రతాప్ గంగిపెల్లి వేణుమాధవ్ గాజుల శ్రీనివాస్ మధుకర్ ప్రణయ్ భగవాన్ రాజ్ కోటగిరి మోహన్ నవదీప్ జవీద్ పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి

సరైన తేమ శాతం వచ్చిన ధాన్యం కొనుగోలు చేయాలి
ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
రాగట్లపల్లిలో ఐకేపీ కొనుగోలు కేంద్రం, ప్రాథమిక పాఠశాల, సింగారంలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ – 10 (ప్రజాజ్యోతి)
కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఎల్లారెడ్డిపేట మండలంలోని రాగట్లపల్లిలో ఐకేపీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంత వరకు ఎంత ధాన్యం వచ్చింది? ఎంత కొనుగోలు చేశారో ఆరా తీశారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా టెంట్, నీటి, విద్యుత్ సరఫరా వసతి కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడా చెత్తాచెదారం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సరైన తేమ వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.
మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా?
ఎల్లారెడ్డిపేట మండలం రాగట్లపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి బోర్డుపై పేర్లు రాయించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని, విద్యార్థులతో నిత్యం చదివించడం, రాయించాలని సూచించారు.




ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పేర్కొన్నారు.
ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన
ఎల్లారెడ్డిపేట మండలంలోని సింగారంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. ఇంటి నిర్మాణం, ప్రభుత్వ ఆర్థిక సహాయంపై ఆరా తీశారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.
ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్దిదారులు త్వరితగతిన పనులు పూర్తి చేసుకోవాలని, ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.
ఇండ్ల నిర్మాణంపై అధికారులు అవగాహనా కల్పించి, పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. సందర్శనలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, నాయబ్ తహశీల్దార్ మురళి, ఎంపీఓ రాజు తదితరులు పాల్గొన్నారు.a

# ధాన్యం పూర్తిస్థాయిలో కొనుగోలు చేపట్టాలి

- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సురేందర్ రావు

ముస్తాబాద్ : నవంబర్10(ప్రజా జ్యోతి)
రాజన్న సిరిసిల్ల జిల్లా : ముస్తాబాద్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొంపల్లి సురేందర్ రావు పాత్రికేయ ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో ధాన్యం కొనుగోలు త్వరగా చేపట్టాలని రైతులకు అండగా నిలవాలని అన్నారు,మండలంలో కొనుగోలు కేంద్రాలు ధాన్యం కుప్పలు కుప్పలుగా ఆరబోసి ఉన్నాయి అని వాటిని కొనుగోలు చేయడానికి ఐకెపి సెంటర్లు తొందరగా స్పందన లేకపోవడం వలన రైతులు వాతావరణ పరిస్థితులు తేడా వలన నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జూబ్లీహిల్స్ ఎన్నికలపై ఉన్న దృష్టి రైతులపై సమస్యలపై పరిరక్షించడం లేదని ఆరోపించారు, కొనుగోలు కేంద్రాలు రైతులకు కావలసిన అవసరాలను సమకూర్చాలని అన్నారు, ధాన్యం వెంటనే పూర్తి స్థాయిలో కొనుగోలు చేపట్టాలని అన్నారు, ఎన్నికలు ఇచ్చిన హామీ మేరకు సన్నం రకం దాన్యం కు 500 బోనస్ ఇస్తా అని వాగ్దానం చేశారు, ఆ వాగ్దానం ప్రకారం దాన్యంకు 500 బోనస్ రైతులకు ఇవ్వాలని అన్నారు, మళ్లీ కేసర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రైతే రాజుగా జీవిస్తాడని సంతోషంగా జీవనోపాధి పొందుతారని అన్నారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..



# "అందేశ్రీ "మరణం సాహితీ ప్రపంచానికి తీరని లోటు....

తెలంగాణ వివేక రచయితల సంఘం ప్రగాఢ సంతాపం. ..

ఎల్లారెడ్డిపేట నవంబర్ 10 (ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సోమవారం రోజు జయ జయహే తెలంగాణ జనని కేతనం గీతా రచయిత అందెశ్రీ హఠాన్మరణం పట్ల తెలంగాణ వివేక రచయితల సంఘం ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసింది. తెలంగాణ వివేక రచయితల సంఘం అధ్యక్షుడు వాసర వేణి పరుశరాములు మాట్లాడుతూ "అందశ్రీ "తో తనకు చాలా అనుబంధం ఉందని ఒక ఆత్మీయుడినీ కోల్పోయామని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అంద శ్రీ' తన సాహిత్య రచనల్లో ప్రధానంగా బాల్య సాహిత్య రచనలు చేయాలని ప్రోత్సహించారని బాల సాహిత్యం రాయడం అతి కష్టమైన



పనిని చాలా అరుదుగా ఉంటారని బాల సాహిత్యంలో ముందుకు సాగే పోవాలని అనేకసార్లు చెప్పారు. 2024 ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా రాజమండ్రిలో మూడు రోజులు ఒకే గదిలో ఉన్నానని నేను రాసిన 'నారుమడి' పుస్తకావిష్కరణ చేశారని అనేక సభల్లో కలిసి వారి సాహిత్య పరంగా చాలా ప్రోత్సాహము అందించేవారు అని గుర్తు చేసుకున్నారు. వరంగల్ జిల్లా రేపర్తి గ్రామంలో 1961 లో జన్మించాలని బాల్యంలో అనేక కష్టాలు ఎదుర్కొని పశువుల కాపరిగా, కార్మికుడిగా, తాపీ మేస్త్రీగా పని చేశారని, సహజమైన కవిత్వం రచన రచించారని' మాయమైపోతున్నడమ్మా మనిషనేవాడు' అనే పాట తెలంగాణలో అందరినోళ్లో తిరుగుతూ ఉంటుందని సామాజిక పాటలను"నిప్పుల కొలిమి" పుస్తకం రచించారని తెలిపారు. అతనికి దాశరధి పురస్కారం ,నంది పురస్కారంలో, సుద్దాల జానకి హనుమంతు పురస్కారం ,అనేక పురస్కారాలు అందుకున్నారు .కాకతీయ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసిందన్నారు.

# బుగ్గ రాజేశ్వర ఆలయంలో అయ్యప్ప స్వాములు

ముస్తాబాద్ : నవంబర్10(ప్రజా జ్యోతి)
ముస్తాబాద్ మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలోనీ హరిహర



పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం కు చెందిన రాజు గురు స్వామి శిష్య బృందం అయ్యప్ప స్వాములు, కార్తీక మాసం పురస్కరించుకొని సోమవారం రోజున బుగ్గ రాజేశ్వర స్వామి దేవాలయం కు వెళ్లి అయ్యప్ప పూజలు భజన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు అనంతరం స్వాములందరం వనాభోజనాలు ఏర్పాటు చేసుకొని అయ్యప్ప బిక్షలో పాల్గొన్నామని అయ్యప్ప స్వాములు తెలిపారు..

# వికలాంగులకు వయోవృద్ధులకు శిబిరం ఏర్పాటు..

ముస్తాబాద్ : నవంబర్10(ప్రజా జ్యోతి)
ముస్తాబాద్ మండల కేంద్రంలోని సోమవారం నాడు రైతు వేదికలో దివ్యాంగులకు వయోవృద్ధులకు ఉపకరణాలు, సహాయ పరికర




ములు ఉచిత పంపిణీ కొరకు రైతు వేదికలో స్థానిక ఎమ్మార్వో ఎంపీడీవో సంబంధిత అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ
వికలాంగులు వయోవృద్ధులు అర్హులైన వారి ఎంపిక కొరకు క్యాంపులు నిర్వహించామని తెలిపారు, వారు సరైన ధ్రువపత్రాలు ఆన్లైన్లో సమర్పించామని ఎంపికైన వారికి వృద్ధులకు పరికరాలు అందించ బడుతాయని అని తెలిపారు..

# హిందు వాహిని తెలంగాణ రాష్ట్ర ప్రచార కర్తగా నియమకం

ముస్తాబాద్ : నవంబర్10(ప్రజా జ్యోతి)
ముస్తాబాద్ మండలం, బందనకల్ గ్రామానికి చెందిన చల్లా బాల్ రెడ్డి హిందు వాహిని తెలంగాణ రాష్ట్ర ప్రచార కర్తగా నియామకమయ్యారు.ఈ మేరకు హైదరాబాదులో జరిగిన రాష్ట్ర సమావేశాలలో హిందు వాహిని రాష్ట్ర సంయోజక్ ఉప్పల రాజు బాధ్యతలు అప్పచెప్పారు.ఈ



సందర్భంగా బాల్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్ప చెప్పిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.
హిందూ సమాజం జాగృతికి తన వంతు కృషి చేస్తానన్నారు.సంఘటనా మంత్రి ముడుపు యాదిరెడ్డి,సహ సంయోజక్ బత్తుల శివాజీ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు...

# ప్రముఖ కవి,రచయిత అందెశ్రీ ఆకస్మిక మృతి

దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సొసైటీ చైర్మన్ తుపాకుల ఎలగొండ స్వామి




ముదిగొండ నవంబర్ 10(ప్రజా జ్యోతి) అందెశ్రీ ఆకస్మిక మృతి పట్ల ముదిగొండ మండల సొసైటీ చైర్మన్ తుపాకులు ఎలగొండ స్వామి సంతాపం తెలియజేశారు.అందెశ్రీ మరణం తెలంగాణ సాహిత్య లోకానికి తీరని లోటని పేర్కొన్నారు.అందెశ్రీ పాటతో తెలంగాణ తెలంగాణ చరిత్ర,ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని నొక్కి చెప్తూ ఉద్యమాన్ని తీవ్రతరం చేశారని రాష్ట్ర సిద్ధించడంలో ఆయన పాత్ర కీలకమైందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# బైకు బోల్తా వ్యక్తి మృతి


ముదిగొండ నవంబర్ 10( ప్రజా జ్యోతి ) ముదిగొండ మండలం వల్లభి,బాణాపురం ప్రధాన రహదారిలో ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంపై ముదిగొండ వైపు వస్తూ ప్రమాదవశాత్తు బైకు పల్టీ కొట్టి



రోడ్డుపై పడటంతో తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందిన వాహనదారుడు.

ఏపీ రాష్ట్రం గండ్రాయికి చెందిన వ్యక్తిగా గుర్తించిన పోలీసు అధికారులు.

# ప్రముఖ కవి డా. అందెశ్రీ మృతి మాజీ ఎంపీ నామ సంతాపం



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ప్రముఖ కవి, రచయిత డా. అందెశ్రీ అకాల మరణం అత్యంత బాధాకరమని బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అందెశ్రీ లేని లోటు సాహిత్య ప్రపంచానికి తీరని లోటు అని తెలిపారు. తెలంగాణ ఉద్యమ కాలంలో ప్రజలను ఉత్తేజపరిచిన అనేక గేయాలు, కవితలు ఆయన కలం నుంచి వెలువడి చరిత్రలో నిలిచిపోయాయని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.ఆయన రచనలు,భావజాలం,సందేశాలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. డా. అందెశ్రీ కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

# ప్రజలను జాగృతి పరచటంలో అందెశ్రీ కీలక పాత్ర..

ఠాగూర్ విద్యాసంస్థల చైర్మన్ సునీత, కరస్పాండెంట్ రవికుమార్..

తల్లాడ(వైరా), నవంబర్ 10 (ప్రజా జ్యోతి న్యూస్): స్థానిక క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రముఖ కవి అందెశ్రీ కి సంతాపం తెలియజేయడం జరిగింది. ఈ






సందర్భంగా అందెశ్రీ చిత్రపటానికి విద్యాసంస్థలు చైర్మన్ వాసిరెడ్డి సునీత కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కరెస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలను జాగృతి పరచడంలో అందెశ్రీ కీలకపాత్ర వహించారని తెలంగాణ ఉద్యమ సమయంలో అనేక గేయాలను రచించి ప్రజలలో చైతన్యాన్ని నింపి తెలంగాణ సాధన కోసం నిరంతరం ప్రయత్నం చేశారని అన్నారు..ఆయన రచించిన జయ జయహే తెలంగాణ మాయమైపోతున్న డమ్మా మనిషన్నవాడు అనే రచనలు ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ సంయోగిత ఎన్ఎస్ఎస్ పి ఓ లింగారావు, అధ్యాపకులు మజీదు, వేణు, చైతన్య,రామకృష్ణ, నాగలక్ష్మి

# అందేశ్రీ మరణం పట్ల సంతాప సందేశం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ప్రముఖ కవి,రచయిత డాక్టర్ అందెశ్రీ అకాల మరణం అత్యంత బాధాకరం. అక్షర జ్వాలలతో రాసిన కవితల కాంతి ఆరిపోదు.ప్రజల హృదయాల్లో డా. అందెశ్రీ పదాలు ఎప్పుడూ వెలుగుతూనే ఉంటాయి.ఆయన కవిత్వం జనం ఊపిరి.ఆ స్వరం నిశ్శబ్దమైనా, ప్రతిధ్వని శాశ్వతం.తెలుగు సాహితీ ఆకాశంలో ఒక తార మసిలిపోయింది.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని,కుటుంబ సభ్యులకు ధైర్యం ప్రసాదించాలని ప్రార్థిస్తున్నానని అన్నారు..

# ఖమ్మం కలెక్టర్ గ్రీవెన్స్ లో కార్పొరేటర్

తోట గోవిందమ్మ రామారావు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక అయిన కలెక్టర్ గ్రీవెన్స్ లో 48వ డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు డివిజన్ పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఖమ్మం జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్,పరిపాలన అధికారి దురుశెట్టి అనుదీప్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది.తదనంతరం కార్పొరేటర్ తోట గోవిందమ్మ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని బైపాస్ రోడ్డు విస్తరణ, తారకరామా ఆటోనగర్ ఆధునికరణ గోళ్ళ పాడు ఛానల్ ఆధునీకరణలో భాగంగా జిమ్,పార్క్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు,గణేష్ నగర్ రోడ్డు విస్తరణ, డ్రైనేజ్ డివిజన్ పరిధిలోని పలు డ్రైనేజీలపై ఖమ్మం జిల్లా కలెక్టర్ కి గ్రీవెన్స్ లో★ కలిసి అభివృద్ధి సమస్యలపై ఒక వినతి పత్రం ఇస్తూ ప్రజా అవసర నిమిత్తమైన అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేసే విధంగా తగు చర్య తీసుకోవాలని సవినయంగా కోరుతూ కార్పొరేషన్ కమిషనర్ కి కూడా ఒక వినతి పత్రం ఇవ్వడం జరిగిందని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా ఈ వినతి పత్రంపై స్పందించి త్వరితగతిన పనులను పూర్తి చేసే విధంగా



అధికారులతో పర్యవేక్షణ చేయించి తగు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారని తోట గోవిందమ్మ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎక్స్ కార్పొరేటర్ తోట రామారావు, వంగాల వెంకట్,చేతి కృష్ణ, కిషన్ నాయక్,బాబా,నిరంజన్,రవీందర్నత్యం,నవీన్, మహేష్,మధు,వీరేందర్, లింగారెడ్డి, రమణ,ప్రభాకర్,గోపాల్ వీర స్వామి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయుడు షేక్ మహబూబ్ అకాల మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 48వ డివిజన్ పద్మావతి నగర్ నివాసితుడైన ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగి షేక్ మహబూబ్ ఆదివారం సాయంత్రం పెవీలియన్ గ్రౌండ్ లో నడక సాధన అనంతరం తన మెడిసిన్స్ నిమిత్తం బస్టాండ్ సెంటర్లో ఉన్న మెడికల్ షాప్ కు వెళ్ళి తిరుగు ప్రయాణం అవుతున్న తరుణంలో ఆ పరిసర ప్రాంతంలో ఆకస్మికంగా వచ్చిన గుండె నొప్పితో కుప్పకూలారు. వెనువెంటనే అక్కడున్న ప్రజలు సి.పి.ఆర్. చేసినప్పటికీ ప్రయత్నం ఫలించక మృతి చెందారు.వార్త తెలిసిన వెంటనే జిల్లా బిఆర్ఎస్ నాయకులు తోట రామారావు.ఇంటికి హుటా హుటిన వెళ్లి తనకున్న అనుబంధాన్ని గుర్తు చేస్తూ మా కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రతిసారి మా విజయంలో తనకున్న అనుభవాన్ని మాతో పంచుకుంటూ మా వెన్నంటి ఉంటూ మా కుటుంబ సభ్యుడుగా ఉండేవాడని వారిని మేమంతా మహబూబ్ ని గౌరవించి ఆదరించే వారమని అటువంటి ఉత్సాహపరుడు ఈరోజు మా నుంచి దూరం కావడం మాకు తీరనిలోటుని జ్ఞాపకాలను గుర్తు చేస్తూ కన్నీటితో శోకతప్తులైన కుటుంబ సభ్యులను ఓదారుస్తూ, ధైర్యం చెబుతూ మీ కుటుంబానికి మేమంతా అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియపరిచి మృతుని పార్థివ దేహం పై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. తదనంతరం ముస్లింల అంతిమయాత్ర (జనాజ ) కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు వంగాల వెంకట్, చేతి కృష్ణ, కిషన్ నాయక్, బాబా, అబ్దుల్, ఫరీద్, జహీర్,ఖాదర్, యూసుఫ్,అజీజ్, యాకూబ్ పాషా,షమ్మీ,రఫీ, నజీర్,ఆతిర్, ఫాతిర్, బాబు, గౌస్, ఆరిఫ్,హాది,బాజీ,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి - ఇల్లందు డీఎస్పీ ఎన్.చంద్రబాను

మత్తు పదార్థాలకు బానిస కావొద్దని విద్యార్థులు, పోలీసుల ర్యాలీ

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ఆన్లైన్ గేముల జోలికి వెళ్లొద్దు

టేకులపల్లి,నవంబర్10,ప్రజాజ్యోతి: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని డిఎస్పి ఎన్. చంద్రభాను అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు టేకులపల్లి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ నుండి బోడు రోడు వీధుల్లో,టేకులపల్లి క్రాస్ రోడు వైస్సార్ విగ్రహం వరుకు ఇల్లందు డిఎస్పి ఎన్.చంద్ర భాను ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీని నిర్వహించారు.టేకులపల్లి క్రాస్ రోడు వైస్సార్







విగ్రహం వద్దకూడలిలో మానవహారం నిర్వహించి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తుకు అలవాటు పడి విలువైన నిండు జీవితాన్ని పాడు చేసుకోవద్దని అన్నారు.మాదక ద్రవ్యాలు అలవాటు వల్ల అవయవాలు దెబ్బ తిని ఆరోగ్యం దెబ్బతిని కాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడతారని అన్నారు. గంజాయి,మత్తు పదార్థాలు సేవించే వ్యక్తులు మానసికంగా కృంగిపోతానికి,నాడీ వ్యవస్థ మొత్తం దెబ్బతిని ఆరోగ్యం క్షీణించి పోతుందని తెలిపారు. జీవితంలో విద్యార్థి దశ చాలా కీలకమైనదని యువత,విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేయాలన్నారు.ఉపాధ్యాయుల సలహాలు,సూచనలు పాటిస్తూ చక్కగా చదువుకొని దేశానికి గొప్ప పేరు తీసుకురావాలని సూచించారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లల వ్యవహార శైలిని పరిశీలిస్తూ ఉండాలని మత్తు పదార్థాలు అలవాటు పడకుండా చర్యలు చేపట్టాలి అని ఆయన అన్నారు.మత్తు పదార్థాలు సేవించడం వల్ల శారీరకంగా మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటారని యువత, విద్యార్థులు గంజాయి తదితర మత్తు పదార్థాలకు అలవాటు పడటం వల్ల మానసిక స్థితి సరిగా లేక నేరాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు.పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో కొందరు వ్యక్తులు డబ్బు సంపాదనే ధ్యేయంగా యువతకు మత్తు పదార్థాలు చాక్లెట్ తదితర తినుబండారాల రూపంలో అలవాటు చేస్తున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు.పోలీస్ శాఖ తరపున నిత్యంగంజాయి ఇతర మత్తు పదార్థాలు రవాణా చేసే వ్యక్తులు విక్రయించే వ్యక్తులపై నిత్యం ఏదో ఒకచోట కేసులు నమోదు చేస్తున్నామని అన్నారు.క్షేత్ర స్థాయిలోవిద్యార్థులు యువత గంజాయి మత్తు పదార్థాలు సేవిస్తే జరిగే అనర్థాలు పై అవగాహన కలిగి ఉండాలని ఎక్కడైనా గంజాయి, మత్తు పదార్థాలు సేవించే వ్యక్తులు గాని విక్రయించే వ్యక్తులు వివరాలు తెలపాలని డిఎస్పి చంద్రభాను అన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి సీఐ బత్తుల సత్యనారాయణ

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారాయణసూచించారు. ఫోన్ కాల్,సోషల్ మీడియా,ఆన్‌లైన్ ఇంటరాక్షన్‌తోనే సైబర్ కేటుగాళ్లు నేరాలు చేస్తున్నారని తెలిపారు.పాత నేరస్థుల మాదిరిగానే కొత్త నేరస్థులు కూడా డేటాను సులభంగా సేకరిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఎవరు ధనవంతులు ఏ లొకేషన్‌లో ఎవరూ ఉంటారు. వయస్సు, లింగం వంటి వివరాలు అన్నీ తెలుసుకొని వారినే లక్ష్యంగా సైబర్ మోసగాళ్లు ఎంచుకుంటున్నారని పేర్కొన్నారు.ఇది సాధారణ సమస్య కాదని ఒక తీవ్రమైన సామాజిక సమస్యగా మారిందని డిఎస్పి పేర్కొన్నారు.సైబర్‌క్రైమ్ నియంత్రణపై అవగాహన కార్యక్రమం సోమవారం మండల కేంద్ర ప్రజలకు నిర్వహించారు.

ఆన్లైన్ గేముల జోలికి వెళ్లొద్దు అని ఎస్ఐ ఆలకుంట రాజేందర్

ఆన్లైన్ గేముల జోలికి వెళ్లొద్దు అని ఎస్ఐ ఆలకుంట రాజేందర్ అన్నారు. రాష్ట్రంలో బెట్టింగ్ రాయుళ్లు రెచ్చిపోతున్నారు. పట్టణాల్లో కాకుండా పల్లెల్లోకి కూడా ఈ విషసంస్కృతి పాకుతోంది. నిర్వాహకులు దీని ద్వారా కోట్ల రూపాయలు సంపాదిస్తుంటే బెట్టింగ్ పెట్టిన వారు గంటల వ్యవధిలో వేల నుంచి లక్షల రూపాయలను నష్టపోతున్నారు. ఈ ఊబిలో చిక్కుకున్న మరికొందరు ఆత్మహత్యలకు పాల్పడడం ఆందోళన కల్గిస్తోంది. బెట్టింగ్ వలలో ప్రధానంగా యువత చిక్కుకుంటోంది. చదువుకోవాల్సిన వయసులో బెట్టింగ్‌లు కాస్తూ వేల నుంచి లక్షల రూపాయలను పోగొట్టుకుంటున్నారు. ఈ వ్యసనం వదలలేక అప్పులు చేస్తున్నారు. రుణయాప్‌లను ఆశ్రయిస్తున్నారు. అప్పులు తిరిగి చెల్లించలేక ఆ ఒత్తిడిలో చదువులను గాలికి వదులుతున్నారు. అప్పుల ఒత్తిడి ఇంకా ఎక్కువైతే ఆత్మహత్యలకు సైతం పాల్పడుతున్నారు. ఇలా యువత ప్రాణాలు తీసే స్థాయికి బెట్టింగ్ మహమ్మారి విస్తరించడం సర్వత్రా ఆందోళన కల్గిస్తోంది. తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి పెట్టి ఈ యొక్క బెట్టింగ్లకు పాల్పడకుండా చూడాలని, అలాగే ఆన్లైన్ గేమ్లు ద్వారా రమ్మీ, లూడో, పబ్జి ఇలాంటి అనేక ఆన్లైన్ గేమ్లు ఫోన్లలో ఆడి లక్ష నుంచి కోట్ల వరకు పోగొట్టుకుంటున్నారు అని ఎస్సై ఆలకుంట రాజేందర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారాయణ,ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్, గుండాల సీఐ రవీందర్, ఎస్సై ఆలకుంట రాజేందర్, బోడు ఎస్సై పి. శ్రీనివాస్ రెడ్డి, ఆళ్లపల్లి ఎస్ఐ సోమేశ్వర్, ఇల్లందు ఎస్ఐ సూర్య, కొమరారం ఎస్సై నాగులా మీరా, పోలీస్ సిబ్బంది,కాంగ్రెస్ నాయకులు భూక్య దళిసింగ్ నాయక్,టిఎస్ టిటిఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి నోముల బాను చందర్, కస్తూరిబా విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహిత ఆత్మహత్య

ఇల్లందు, నవంబర్ 10, ప్రజాజ్యోతి: మండలంలోని లచ్చగూడెం గ్రామంలో వివాహిత అంజలి (19) ఆత్మహత్యయత్నం చేసుకొని మృతి చెందిన ఘటన ఆదివారం రాత్రి జరిగింది. మృతురాలి తండ్రి కమటం వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం తమ గ్రామమైన లచ్చగూడెంకు చెందిన చిట్టూరి సాయికుమార్ అనే సాఫ్ట్వేర్ ఉద్యోగితో ఆరు నెలల క్రితం తన కుమార్తె వివాహం చేయడం జరిగిందన్నారు. భర్త సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ హైదరాబాదులో ఉంటున్నాడని, అత్తమామల వద్ద ఉంటున్న అంజలి కుటుంబ కలహాలతో పురుగుమందు తాగిందని ఆరోపించారు. విషయాన్ని గమనించిన అత్తింటి వారు అంజలిని ఇల్లందు ప్రభుత్వ వైద్యులకు తరలించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. సోమవారం మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# వాసంశెట్టి నరసింహయ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కందాళ

పాలేరు ఆర్.సి నవంబర్ 10 ప్రజా జ్యోతి పాలేరు నియోజవర్గం కూసుమంచి మండలం పెరికసింగారం గ్రామం మాజీ సర్పంచ్ వాసంశెట్టి నరసింహయ్య పార్థివ దేహానికి సోమవారం పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో



మండల పార్టీ అధ్యక్షుడు వేముల వీరయ్య ,మాజీ డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, నాయకులు మల్లిడి వెంకన్న, మాజీ సర్పంచ్ లు బానోత్ కిషన్ నాయక్,రాయవరపు స్వాతి-రమేష్, కుంభం రాము - కిరణ్ రెడ్డి, సోషల్ మీడియా వడ్త్యా బాలకృష్ణ,ఎస్సీ సెల్ గోపే రాము, గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి బాలకృష్ణ,వడ్త్యా సైదులు,బకతట్ల ఉప్పయ్య బులికొండ వెంకన్న, మక్కపల్లి రామకృష్ణ,యాకుబ్ పాషా,నరసయ్య బారి రమేష్,బులికొండ శ్రీకాంత్, రెడ్డిమల్ల సంమంత్ రావు, జగిత్యా నాయక్, వడ్త్యా రాజేష్, ఉదయ్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వంకాయలపాటి సుగుణమ్మ మృతదేహానికి నివాళులు

చింతకాని ప్రజా జ్యోతి స్థానిక చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో సిపిఐ పార్టీ సినియర్ సభ్యురాలు తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వంకాయలపాటి సుగుణమ్మ (92) మృతి.



పార్థివదేహానికి సిపిఐ పార్టీ జెండా కప్పి పూలువేసి నివాళులర్పించిన సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కొండపర్తి గోవింద్రరావు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నర్సింహారావు,ఏపూరి రవీంద్రబాబు, పావులూరి మల్లికార్జునరావు, సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, సిపిఐ మండల నాయకులు ఆళ్ళ రవీందర్, తాళ్లరి యాదగిరి,గుడిపూడి మాధవరావు,కొత్తపల్లి రమేష్ గ్రామ శాఖ కార్యదర్శి భైరబోయిన హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# 23వ ఉర్సు ఉత్సవాలను జయప్రదం చేయండి

ఇల్లందు, నవంబర్ 10, ప్రజాజ్యోతి: సత్యనారాయణపురంలో గల హజరత్ నాగుల్ మీరా మౌలా చాన్ దర్గా 23వ ఉర్సు ఉత్సవాలను ఈనెల 19 20 తేదీలలో నిర్వహించనున్నందున కుల మతాలకతీతంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని దర్గా కమిటీ సభ్యులు కోరారు. సోమవారం హజరత్ నాగుల్ మీరా మౌలా



చాన్ దర్గా ప్రాంగణంలో ఉర్సు ఉత్సవాల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ సభ్యులు మాట్లాడుతూ నవంబర్ 19 సాయంత్రం ఐదు గంటలకు నెంబర్ 2 బస్తీలో గల హజరత్ ఖాసీం దుల్హా దర్గా షరీఫ్ నుంచి చాదర్ తీసుకురావడం జరుగుతుందన్నారు. నవంబర్ 19 సాయంత్రం 6 గంటలకు సందడి కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. నవంబర్ 20 ఉదయం 8 గంటలకు నెంబర్ 2 బస్తీలో గల హజరత్ ఖాసీం దుల్హా దర్గా షరీఫ్ నుంచి జులూస్ బయలుదేరుతుందని, మధ్యాహ్నం 12 గంటలకు దావతే హజరత్, సాయంత్రం 6 గంటలకు సలామీ, ఏడు గంటలకు ఖవాలీ ప్రోగ్రాం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు కింద పడిన వ్యక్తి

-నుజ్జు నుజ్జైన కాలు

-రన్నింగ్ బస్సు దిగుతుండగా ప్రమాదం

ఇల్లెందు, నవంబర్ 10, ప్రజాజ్యోతి: ఇల్లందు పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద రన్నింగ్ బస్సులో నుంచి దిగుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు బస్సు వెనుక టైర్ కింద పడి నరేందర్



జైన్ అనే వ్యక్తి కాలు నుజ్జునుజ్జు అయ్యింది. వివరాల్లోకి వెళితే ఇల్లెందు నుంచి కొత్తగూడెం వెళ్తున్న ఆర్టీసీ బస్సులో ముందుగా తల్లిని బస్సు ఎక్కించి తర్వాత కుమారుడు జైన్ మహేందర్ సైతం బస్సు ఎక్కాడు. ఈ క్రమంలో తిరిగి రన్నింగ్ లో ఉన్న బస్సులో నుంచి దిగే క్రమంలో డ్రైవర్ బస్సు ను ఆపమని పలుమార్లు చెప్పినప్పటికీ వినిపించుకోని క్రమంలో బస్సు దిగుతుండగా ప్రమాదవశాత్తు నరేందర్ జైన్ క్రింద పడ్డాడు. దింతో నరేందర్ జైన్ కుడికాలు బస్సు వెనుక చక్రాల కింద పడి నుజ్జు నుజ్జు అయింది. వెంటనే స్థానికులు నరేందర్ ను స్థానికంగా ఉన్న ఓ వైద్యశాలకు తరలించి, ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. ఈ మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపడుతున్నారు. నరేందర్ జైన్ కుటుంబ సభ్యులు ఇల్లందు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

## ఆరె కుల కార్తీక వనభోజనోత్సవం

**పరకాల, నవంబర్ 10(ప్రజా జ్యోతి)**

పరకాల నడికూడ మండల ఆరె బంధువుల ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజనోత్సవం మల్లక్కపేట గ్రామంలోని ఆరె సంఘం స్థలంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు ఎడ్డే రమేష్ అధ్యక్షత వహించారు. ప్రకృతి ఒడిలో పచ్చని వాతావరణంలో






నిర్వహించిన ఈ వనభోజనోత్సవంలో వందలాది మంది ఆరె కుల బంధువులు మహిళలు, యువత పిల్లలు పాల్గొని భక్తి, ఆనందం ఐక్యతతో ఉత్సవాన్ని స్మరణీయంగా మార్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకన్న, రాష్ట్ర అధ్యక్షులు చెట్టుపెల్లి శివాజీ రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్ జిల్లా నాయకులు మండల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర గౌరవాధ్యక్షులు నాగూర్ల వెంకన్న మాట్లాడుతూ ఆరె సమాజం ఐక్యంగా ఉంటే అభివృద్ధి సులభం. విద్య, ఉపాధి, సేవా కార్యక్రమాల్లో మన సంఘం ముందుండాలి అని సూచించారు. యువత సంఘ సేవలో భాగస్వాములు కావాలి. విద్య, సాంస్కృతికాభివృద్ధి మన భవిష్యత్తును నిర్మిస్తుంది అన్నారు. కార్తీక మాసం ఆధ్యాత్మికతతో కూడిన పవిత్ర కాలం వనభోజనాలు స్నేహం, ఐక్యతను పెంపొందిస్తాయి అన్నారు .కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు హింగే శివాజీ, హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొల్లూరు కందెరావు, ముఖ్య సలహాదారులు శ్రీ పేర్వాల లింగమూర్తి, నాగూర్ల సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు నాగూర్ల రాజేశ్వర్ రావు, వరికెల కిషన్ రావు, మండల అధ్యక్షులు లోకటి నాగేష్, ప్రధాన కార్యదర్శి అడగాని జనార్ధన్ పట్టణ అధ్యక్షులు నాగూర్ల శ్రీనివాస్, మహిళా నాయకురాలు హిరాబాయి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వాహకులు ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా ఆహ్వానించి, భక్తి, స్నేహభావంతో వనభోజనాలు నిర్వహించారు. చివరగా సామూహిక భోజనంతో కార్యక్రమం ముగిసింది.

## తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందెశ్రీకి భాగ్యనగర్ జర్నలిస్టు అసోసియేషన్ ఘన నివాళులు

**సికింద్రాబాద్ నవంబర్ 10 ప్రజా జ్యోతి :**

తెలంగాణ రాష్ట్ర గీత 'జయ జయహెూ తెలంగాణ' రచయిత, ప్రముఖ కవి, గీత రచయిత అందెశ్రీ అకాల మరణం తెలంగాణ మాతృభూమికి తీరని లోటుగా భావిస్తూ భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో అందెశ్రీ చిత్రపటానికి





పూలమాలలు సమర్పించి, దీపప్రజ్వలనతో స్మరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ప్రభాకర్ వర్ణిస్తూ, "తెలంగాణ ఆత్మ, తెలంగాణ గౌరవం, తెలంగాణ గొంతును ఒకే గీతంలో నిక్షిప్తం చేసిన స్ఫూర్తిదాయక కవి అందెశ్రీ. ఆయన లేని లోటు తెలంగాణ ప్రజల హృదయాలలో ఎన్నటికీ నిండనిది" అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు సత్యం గౌడ్ మాట్లాడుతూ, జగిత్యాల నుండి జయశంకర్ వరకూ … పల్లెలు, ఊర్లు, బస్తీలు, విద్యార్థులు, కార్మికులు %-% తెలంగాణ ఉద్యమం మొత్తం అందెశ్రీ కలంతో స్వరమైంది. ఆయన గీతం తెలంగాణ ప్రజల ప్రాణశ్వాస. ఆయన పేరు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది"లిఅని తెలిపారు. ప్రధాన కార్యదర్శి మున్నూరు చందు మాట్లాడుతూ, "అందెశ్రీ ఆలోచనలు, కలం, కవిత్వం, తెలంగాణ ఆత్మను మేల్కొల్పిన శక్తి. ఆయన రాసిన రాష్ట్ర గీతం పంచభూతాల్లా ఎప్పటికీ నిలిచి తెలంగాణ ప్రజల గొంతుల్లో మార్మోగుతుంది" అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ కిరణ్ బేజాడి జాయింట్ సెక్రటరీ నరేష్ కమిటీ సభ్యుడు శ్రీనివాస్ తో పాటు యూనియన్ నాయకులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## జూబ్లీహిల్స్‌లో విచ్చలవిడిగా మద్యం, డబ్బుల పంపిణీ

మొదటిపేజీ తరువాయి..

హరీశ్‌రావు తెలిపారు. లక్షకు పైగా చీరలు, మిక్సీ గ్రైండర్లను పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు. వీటన్నింటికీ సంబంధించిన ఫొటోలు, వీడియో ఆధారాలను ఎలక్షన్ కమిషన్‌కు సమర్పించామని తెలిపారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌ను కోరామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కోడ్ ఉల్లంఘించి డబ్బులు పంపిణీ చేయడంపై హైదరాబాద్ బీఆర్కే భవన్‌లో సీఈవో సుదర్శన్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. కొంతమంది పోలీసులు, ఇతర అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా మారిపోయారని విమర్శించారు. వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని అన్నారు. అధికార పార్టీ ఎన్ని ప్రయత్నాలు చేసినా జూబ్లీహిల్స్ ఓటర్లు తెలివైన వారు అని.. తగిన రీతిలో కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతారని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న అన్ని విషయాలను ఎలక్షన్ కమిషన్



దృష్టికి తీసుకొచ్చామని తెలిపారు. సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలను ఈసీకి అందజేసి.. ఆయా బూత్‌ల్లో కేంద్ర బలగాలను పెట్టాలని కోరామన్నారు. ముఖ్యంగా మహిళా పోలీసు అధికారులు, ఆశ, అంగన్‌వాడీ వర్కర్లను నియమించి, లోపలికి వెళ్లే ఓటర్ల ఐడెంటిటీని గుర్తించాలని.. ఆ తర్వాతే వారిని పోలింగ్ బూత్‌లోకి అనుమతించాలని కోరామని తెలిపారు. ఓటర్ ఐడీ గుర్తించకుండా ఓటర్లను పోలింగ్ బూత్‌లకు పంపించకూడదని సూచించారు. మహిళా ఓటర్ల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని ఈసీని కోరామని హరీశ్‌రావు తెలిపారు. చాలావరకు ఫేక్ ఓటర్ ఐడీలను తయారుచేశారని.. దానికి సంబంధించిన వీడియోను ఎన్నికల ప్రధాన అధికారికి సమర్పించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగం, ఫేక్ ఐడీ కార్డుల వివరాలను ఎలక్షన్ అబ్జర్వర్లకు కూడా అందజేశామని పేర్కొన్నారు. తొత్తులుగా మారిన అధికారులపై తప్పకుండా చర్యలు చేపడతామని సీఈవో హామీ ఇచ్చారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఈ రెండేండ్లలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై రివ్యూ పెట్టలేదని.. ఇవాళ వాటిపై రివ్యూ పెట్టడం ఎందుకు అని హరీశ్‌రావు ప్రశ్నించారు. మొదటి అసెంబ్లీలోనే ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని ఆయన గుర్తుచేశారు. వాళ్లు అధికారంలోకి వచ్చాక ఎన్నోసార్లు కేబినెట్ సమావేశం జరిగిందని.. అసెంబ్లీ జరిగిందని తెలిపారు. కానీ ఈ ఆరు గ్యారంటీలపై ఏనాడూ రివ్యూ చేయలేదని అన్నారు. ఇప్పుడు ఆరు గ్యారంటీలపై రివ్యూ చేయడం జూబ్లీహిల్స్ ఓటర్లను ప్రభావితం చేయడం కోసమే అని అన్నారు. జూబ్లీహిల్స్‌లో ఓటమి భయంతోనే సీఎం రేవంత్ రెడ్డి మోకాళ్లపై తిరుగుతున్నాడని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి దివాలాకోరు రాజకీయాలు ప్రజలకు అర్థమయ్యాయని అన్నారు. రేవంత్ రెడ్డి ఎన్ని డ్రామాలు ఆడినా కాంగ్రెస్‌ను ఓడించాలని జూబ్లీహిల్స్ ఓటర్లు ముందే నిర్ణయించుకున్నారని వ్యాఖ్యానించారు.

## పెన్షనర్ల లైఫ్ సర్టిఫికెట్ సమర్పణ

మొదటిపేజీ తరువాయి..

నవంబర్ 1 నుంచి 30 వరకు జరుగుతున్న 'డీఎల్‌సీ క్యాంపెయిన్ 4.0'లో భాగంగా లైఫ్ సర్టిఫికెట్ల సమర్పణ కొనసాగుతోంది. ఈ పక్రియలో సైబర్ మోసాలకు గురయ్యే అవకాశం ఉందని ప్రభుత్వం తెలిపింది. ఇటీవల హైదరాబాద్‌లోని బర్కత్‌పురలో నివసించే విశ్రాంత ఉద్యోగి ఇలానే సైబర్ మోసానికి గురయ్యారు. లైఫ్ సర్టిఫికెట్ కోసం 'ఏపీకే' ఫైల్ పంపించి, ఇన్‌స్టాల్ చేయించిన సైబర్ నేరగాడు బాధితుడి ఖాతా నుంచి రూ.12.99 లక్షలు కొట్టేశాడు. ఈ నేపథ్యంలో పింఛన్‌దారులు తప్పనిసరిగా పాటించాల్సిన భద్రతా సూచనలను కేంద్రం విడుదల చేసింది. జీవన్ ప్రమాణ్ పత్రాన్ని అధికారిక వెబ్‌సైట్, పోస్టాఫీస్ యాప్ లేదా ఆధార్ ఫేస్ ఆర్‌డీ యాప్ ద్వారా మాత్రమే సమర్పించాలి. గుర్తు తెలియని ఏజెంట్లు లేదా అనధికారిక యాప్‌ల ద్వారా వ్యక్తిగత వివరాలు ఇవ్వకూడదు. ఆధార్ నంబర్, ఓటీపీ, బ్యాంక్ అకౌంట్ వివరాలు, పీపీఓ నంబర్, మొబైల్ నంబర్‌ను ఎప్పుడూ అపరిచితులతో పంచుకోవద్దని హెచ్చరించింది.ప్రభుత్వ సంస్థలు ఎప్పుడూ ఫోన్ లేదా ఇ-మెయిల్ ద్వారా పాస్‌వర్డ్, ఓటీపీ, బ్యాంక్ పిన్ వంటి వివరాలు అడగవు. ప్రభుత్వం పేరిట వచ్చే ఈమెయిళ్లు, మెసేజ్‌లను తప్పనిసరిగా ధ్రువీకరించుకోవాలి. ఫోన్‌లు, కంప్యూటర్లు తాజా సెక్యూరిటీ ప్యాచ్‌లు, యాంటీవైరస్ సాఫ్ట్‌వేర్‌లతో అప్‌డేట్ చేయాలి. లైఫ్ సర్టిఫికెట్ సమర్పణ సమయంలో సురక్షితమైన వైఫై లేదా మొబైల్ నెట్‌వర్క్ ఉపయోగించండని అన్నారు. విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు వార్షిక జీవిత ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలి. 80 ఏళ్లు పైబడిన సూపర్ సీనియర్ సిటిజన్లయితే అక్టోబర్ 1 నుంచే సమర్పణకు అనుమతి ఉంది. దీనిని సబ్మిట్ చేసిన తర్వాతే పెన్షన్ పంపిణీ చేసే ఏజెన్సీలు పెన్షన్‌ను బ్యాంక్ అకౌంట్‌లో వేస్తాయి. లైఫ్ సర్టిఫికెట్ సమర్పించేందుకు ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, పీపీఓ నంబర్, బ్యాంక్ అకౌంట్ నంబర్, పెన్షన్ ఇష్యూ చేసే అథారిటీ పేరు వంటి వివరాల్ని సిద్ధం చేసుకోవాలి.



## అత్యాధునికంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్

మొదటిపేజీ తరువాయి..

రూపుదిద్దుకోబోఓతోందని అన్నారు. వచ్చే ఏడాది డిసెంబర్‌లోగా ఆధునీకరణ పూర్తవుతుందని అన్నారు. సోమవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించిన అనంతరం.. మీడియాతో ఆయన మాట్లాడారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను మెట్రో మార్గంతో అనుసంధానం చేస్తున్నట్లు చెప్పారు. రూ.715 కోట్లతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు సాగుతున్నాయి. స్టేషన్‌ను 1.65 లక్షల చ.మీ మేర కొత్తగా నిర్మిస్తున్నాం. ఈ స్టేషన్‌కు నిత్యం 1.97లక్షల ప్రయాణికులు వస్తుంటారు. 2.70లక్షల మంది ప్రయాణికుల అవసరాలకు తగినట్లు నిర్మిస్తున్నాం. నడుస్తున్న రైళ్లు, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా పనులు చేయాల్సి వస్తోంది. ఈ స్టేషన్‌లో 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు ఉంటాయి. రైల్వేస్టేషన్ కోసమే ప్రత్యేకంగా 2 సబ్‌స్టేషన్ల నిర్మాణం జరుగుతోందని కిషన్ రెడ్డి తెలిపారు. 5 మెగావాట్ల సౌరవిద్యుత్ ప్లాంటు కూడా ఏర్పాటు చేస్తున్నాం. వచ్చే ఏడాది డిసెంబర్‌లోపు ప్రధాని మోదీ చేతుల మీదుగా ఆధునిక సికింద్రాబాద్ స్టేషన్‌ను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాంఅని కిషన్‌రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పునర్నిర్మిస్తున్నట్లు కిషన్ రెడ్డి ప్రకటించారు. దక్షిణ భారత దేశంలోనే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని ఆయన పేర్కొంటూ.. అమృత్ భారత్ పథకం కింద రూ. 714 కోట్లతో ఈ స్టేషన్‌ను ఆధునీకరిస్తున్నామని, ఇప్పటికే 50 శాతం పనులు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం 1,97,000 మంది ప్రయాణికులు రోజువారీగా ఈ స్టేషన్‌కు వస్తున్నారని, ప్రతి గంటకు సుమారు 23 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ.. పనుల వేగం తగ్గకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. నూతన నిర్మాణాలలో భాగంగా సౌత్ మెయిన్ బిల్డింగ్, మల్టీ లెవెల్ కార్ పార్కింగ్, ట్రావెలర్ తో కూడిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు చకచకా జరుగుతున్నాయని ఆయన వెల్లడించారు. సౌత్ సైడ్ బ్లాక్ నిర్మాణం రాబోయే నాలుగు నెలల్లో పూర్తి అవుతుందని, మొత్తం పునర్నిర్మాణ పనులను 13 నెలల్లో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ స్టేషన్‌ను 3 ఎకరాల విస్తీర్ణంలో 3 వేల మంది కూర్చునే విధంగా నిర్మిస్తున్నామని.. ఇది శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ మాదిరిగా అత్యాధునికంగా ఉండనుందని ఆయన పేర్కొన్నారు. నవీకరించబడిన స్టేషన్‌లో 26 లిఫ్ట్‌లు, 32 ఎస్కలేటర్లు అందుబాటులోకి రానున్నాయి. అంతేకాకుండా, రెండు సబ్ స్టేషన్లు, అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ సిస్టమ్, 5 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఎ÷-లాంట్, 5 లక్షల లీటర్ల సీవేజ్ ట్రీట్‌మెంట్ ఎ÷-లాంట్ వంటి సదుపాయాలు ఉండనున్నాయి. రోజుకు 2,70,000 మంది ప్రయాణికులు వచ్చినా సేవలు అందించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వివరించారు.

### నేడు బీహార్‌లో రెండోదశ

## ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి..

భద్రతా ఏర్పాట్లు చేశారు. మొత్తం 4 లక్షల మంది పోలీసులు, పారా మిలిటరీ బలగాలను ఇందుకు వినియోగించారు. ఇప్పటికే సిబ్బంది పోలింగ్‌కు అవసరమైన సామాగ్రితో సంబంధిత బూత్‌లకు చేరుకున్నారు. తొలి దశలో మాదిరిగా ఈ దిశలో కూడా నితీశ్ సర్కారులోని పలువురు మంత్రులు, ముఖ్య నేతలు తమ అదృష్టాన్ని పరీక్షించుకో నున్నారు. ఈ ఎన్నికల్లో మహాగఠ్‌బంధన్, ఎన్డీయే కూటమిల మధ్యనే ప్రధాన పోటీ నెలకొని ఉంది. వీరితోపాటు కొత్తగా ప్రశాంత్ కిషోర్ నేతృత్వంలోని జన్ సురాజ్ పార్టీ, లాలూ యాదవ్ పెద్దకుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ నేతృత్వంలోని జన్‌శక్తి జనతాదళ్ పార్టీ బరిలో నిలిచాయి. ఎన్నికలలో రెండవ దశ ఓటింగ్ కొన్ని ప్రాంతీయ పార్టీలకు చావోరేవోగా మారాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వాస్తవానికి బీహార్ రెండవ దశ ఎన్నికల్లో అనేక అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇక్కడ పోటీలో ఉన్న చిన్న పార్టీల విజయ అవకాశాలు ఏకంగా ఎన్నికల ఫలితాన్ని మార్చే అవకాశం ఉందని చెబుతున్నారు. పెద్ద పార్టీల వ్యూహాల మధ్య, హిందుస్తానీ అవామ్ మోర్చా, వికాస్‌షీల్ ఇన్సాన్ పార్టీ, రాష్ట్రీయ లోక్ మోర్చా, ఎంఐఎం వంటి పార్టీలు తమ ఉనికిని నిరూపించుకోడానికి విశేషంగా ప్రయత్నిస్తున్నాయి. బీహార్ రెండవ దశ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ మాజీ ముఖ్యమంత్రి జితన్ రామ్ మాంఝీకి చెందిన హిందుస్తానీ అవామ్ మోర్చాకు చాలా కీలకం. ఆ పార్టీ ఇమామ్‌గంజ్, బారాచట్టి, టికారి, అత్రి, సికంద్ర, కుటుంబ నియోజకవర్గాలలో పోటీ చేస్తోంది. ఈ ప్రాంతాలలో ఊంఓ కు బలమైన పట్టు ఉంది. మాంఝీ కోడలు దీపా మాంఝీ ఇమామ్‌గంజ్ నుంచి, ఆయన వదిన జ్యోతి మాంఝీ బారాచట్టి నుంచి పోటీ చేస్తున్నారు. ఎన్నికల్లో పార్టీ విజయం సాధించి ఔఆంలో తన స్థానాన్ని నిలబెట్టుకోవడంపై పార్టీ ప్రత్యేక దృష్టిసారించింది. ఈ ఎన్నికల్లో సాధించే స్థానాలతో భవిష్యత్ రాజకీయాల్లో గొప్ప పాత్ర పోషించవచ్చని పార్టీ ఆశిస్తోంది. రెండవ దశ ఓటింగ్ వికాస్‌షీల్ ఇన్సాన్ పార్టీ అధినేత ముఖేష్ సాహ్నికి రాజకీయంగా కీలకమైనదిగా భావిస్తున్నారు. సాహ్నికి మహా కూటమి ఉపముఖ్యమంత్రి పదవిని హామీ ఇచ్చింది. కాబట్టి ఆయన పార్టీ పనితీరు ఈ స్థానాన్ని దక్కించుకునే అవకాశాల తో నేరుగా ముడిపడి ఉందని రాజకీయ వర్గాలు పేర్కొన్నాయి. వీఐపీ



దాదాపు 15 స్థానాల్లో పోటీ చేస్తోంది. సాహ్ని మొదట్లో 40 నుంచి 50 సీట్లు డిమాండ్ చేశారు. పార్టీకి నిషాద్ కమ్యూనిటీలో గణనీయమైన పట్టు ఉంది, సాహ్ని ఎక్కువగా ఈ ఓటు బ్యాంకుపై ఆధారపడుతున్నారు. బీహార్ జనాభాలో 36 శాతం మంది అత్యంత వెనుకబడిన తరగతులు (ఇఃఅ) కు చెందినవారు. ఈ సమాజంలో సాహ్ని పార్టీ తన పట్టును బలోపేతం చేసుకోవడానికి ప్రయత్నిస్తోంది. రెండవ దశలో ÷ఎఖ బాగా పనిచేస్తే, మహా కూటమిలో దాని స్థానం, భవిష్యత్తులో పోటీ చేసే స్థానాల సంఖ్య మరింత బలపడతాయని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. రెండో దశ ఉపేంద్ర కుష్వాహా రాష్ట్రీయ లోక్ మోర్చాకు కూడా కీలకం. ఖీఒఓ ఆరు సీట్లలో పోటీ చేస్తోంది, వాస్తవానికి ఈసారి పార్టీ ప్రభావం అది గెలిచే సీట్ల సంఖ్య కంటే దాని ఓట్ల విభజన సామర్థ్యాలపై ఎక్కువగా ఆధారపడి ఉంటుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఉపేంద్ర కుష్వాహా కోయరి (కుష్వాహా) కమ్యూనిటీకి చెందిన ప్రముఖ నాయకుడు. ఆయన మద్దతు అనేక నియోజకవర్గాలలో నిర్ణయాత్మక పాత్ర పోషించవచ్చని అంటున్నారు. కుష్వాహా భార్య స్నేహలత ససారాం నుంచి పోటీ చేస్తున్నారు. ఆమె విజయం లేదా ఓటమి పార్టీ నైతికతను ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తుంది. ఔఆంలో కుష్వాహా పాత్ర ఈ దశ ఫలితాలపై ఆధారపడి ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. బీహార్ ఎన్నికలలో రెండవ దశ అసదుద్దీన్ ఓవైసీ పార్టీ ఎంఐఎం కి కూడా చాలా కీలకం. ముఖ్యంగా సీమాంచల్ ప్రాంతంలో ంఎఓఎఓ కిషన్‌గంజ్, అరారియా, పూర్ణియా వంటి ముస్లింలు ఎక్కువగా ఉన్న నియోజకవర్గాలలో పోటీ చేస్తోంది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967